# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

# ఇరవై నాలుగవ కాండము

[ తెలుగు ]

## ترجمة معاني القرآن الكريم - الجزء 24

[اللغة التلغو ]

రబువ జాలియాత్

الجاليات بالربوة


అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: ـ إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري



రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430



islamhouse.com

**24**

قَالَ رَسُوْلُ اللهِ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమాహూ
దైవప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు:
"ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పినవాడే మీలో అందరికన్నా ఉత్తముడు." (బుఖారీ)

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం

# ఇరవై నాల్గవ భాగం - ఫమన్ అజ్‌లము

ఇందులో ఖుర్ఆన్‌తోపాటు దాని అనువాదం, వ్యాఖ్యానం కూడా ఉన్నాయి. దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృత్‌సరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.


సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

అనువాదం: మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ
Ph : 9866752878



ప్రకాశకులు:

## ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీగారు



Contact Address:

MOULANA ABDUL SALAM UMRI
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.
Phone : 94407 24403

24

قَالَ رَسُوْلُ اللهِ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమాహూ

దైవప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు:

"ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పినవాడే మీలో అందరికన్నా ఉత్తముడు." (బుఖారీ)

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం

# ఇరవై నాల్గవ భాగం - ఫమన్ అజ్‌లము

ఇందులో ఖుర్ఆన్‌తోపాటు దాని అనువాదం, వ్యాఖ్యానం కూడా ఉన్నాయి. దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృత్‌సరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : **మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి**

అనువాదం: **మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రి**

Ph : 9866752878

ప్రకాశకులు:

## ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : **ముహమ్మద్ హారూన్ అన్సారీగారు**

Contact Address:

MOULANA ABDUL SALAM UMRI

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.

Phone : 94407 24403

### 32-52 వాక్యాల అనువాదం:

32 ఎవడు అల్లాహ్‌కు అబద్ధాన్ని అంటకడతాడో, సత్యం అతడి ముందుకు వచ్చినప్పుడు అది అబద్ధమని దానిని తిరస్కరిస్తాడో, అతడి కంటే పరమ దుర్మార్గుడు ఇంకెవడు? అటువంటి వారికి స్థానం నరకంలోనే ఉంది కదా! 33 సత్యాన్ని తీసుకువచ్చిన వ్యక్తి, అది సత్యమని అంగీకరించిన ప్రజలు మాత్రమే శిక్ష నుండి తప్పించు కుంటారు. 34 వారికి తమ ప్రభువు వద్ద కోరినంత లభిస్తుంది. ఇది సత్కార్యాలు చేసే వారికి లభించే పుణ్య ఫలం. 35 వారు చేసిన అత్యంత ఘోరమైన కార్యాలను అల్లాహ్ వారి కర్మల నుండి తీసివెయ్యటానికి, వారు చేసిన సత్కార్యాలకుగాను వారికి ప్రతిఫలం ప్రసాదించటానికి. 36 ఓ ప్రవక్తా! అల్లాహ్ తన దాసునికి చాలడా? వారు ఆయనను గురించిగాక, ఇతరులను గురించి నిన్ను భయ పెడు తున్నారు. నిజానికి, అల్లాహ్ మార్గభ్రష్టతకు గురిచేసే వాడికి దారిచూపే వాడెవ్వడూ లేడు. 37 ఆయన మార్గం చూపే వాడిని మార్గం తప్పించేవాడు కూడ ఎవ్వడూ లేడు. అల్లాహ్ మహాశక్తి మంతుడూ, ప్రతీకారం తీర్చుకోగలవాడూ కాడా? 38 ఒకవేళ నీవు వారిని, భూమ్యాకాశాలను ఎవడు సృష్టించాడు అని ప్రశ్నిస్తే, వారు స్వయంగా, "అల్లాహ్‌యే" అని అంటారు. వారిని అడుగు; "యదార్థం ఇలా ఉన్న ప్పుడు, ఒకవేళ అల్లాహ్ నాకేదైనా నష్టాన్ని చేకూర్చ గోరితే మీరు అల్లాహ్‌ను కాదనే మీరు వేడుకునే దేవీలు, అల్లాహ్ కలిగించే నష్టం నుండి నన్ను కాపాడ గలరా? లేదా అల్లాహ్‌నాపై దయ చూపగోరితే, వారు అల్లాహ్ కారుణ్యాన్ని అడ్డుకోగలరా? మీ ఉద్దేశ్యం ఏమిటి? కనుక వారితో ఇలా అను, "అల్లాహ్ ఒక్కడే నాకు చాలు, నమ్ముకునే వారు ఆయననే నమ్ము కుంటారు." 39 వారికి స్పష్టంగా ఇలా చెప్పు, "నా జాతి ప్రజలారా! మీరు మీ ఇష్ట ప్రకారం మీ పనులు చేస్తూ ఉండండి. నా పనేదో నా ఇష్టం వచ్చినట్లు నేను చేస్తుంటాను. త్వరలోనే మీకు తెలిసిపోతుంది, ఎవరి మీదకు అవమానకరమైన శిక్ష వచ్చిపడుతుందో, ఇంకా ఎవరికి ఎన్నడూ తొలగిపోని శిక్ష లభిస్తుందో." 40 ఓ ప్రవక్తా! మేము మానవులందరి కోసం ఈ సత్య గ్రంథాన్ని నీపై అవతరింపజేశాము. ఇక ఎవరు సన్మా ర్గాన్ని అవలం బిస్తాడో, అతడు తన మేలు కొరకే అలా చేస్తాడు. ఎవడు మార్గం తప్పుతాడో, ఆ మార్గం తప్పట మనే పాపానికి అతడే బాధ్యుడు అవుతాడు. వారికి

فَمَنْ أَظْلَمُ مِمَّنْ كَذَبَ عَلَى اللّٰهِ وَكَذَّبَ بِالصِّدْقِ إِذْ
جَآءَهُ ۚ أَلَيْسَ فِي جَهَنَّمَ مَثْوًى لِّلْكٰفِرِينَ ﴿٣٢﴾ وَالَّذِي
جَآءَ بِالصِّدْقِ وَصَدَّقَ بِهِۦٓ أُولٰٓئِكَ هُمُ الْمُتَّقُونَ ﴿٣٣﴾
لَهُمْ مَّا يَشَآءُونَ عِنْدَ رَبِّهِمْ ۚ ذٰلِكَ جَزَآؤُا الْمُحْسِنِينَ ﴿٣٤﴾
لِيُكَفِّرَ اللّٰهُ عَنْهُمْ أَسْوَأَ الَّذِي عَمِلُوا وَيَجْزِيَهُمْ أَجْرَهُمْ
بِأَحْسَنِ الَّذِي كَانُوا يَعْمَلُونَ ﴿٣٥﴾ أَلَيْسَ اللّٰهُ بِكَافٍ عَبْدَهُ ۖ
وَيُخَوِّفُونَكَ بِالَّذِينَ مِنْ دُونِهِ ۚ وَمَنْ يُّضْلِلِ اللّٰهُ فَمَا لَهُ
مِنْ هَادٍ ﴿٣٦﴾ وَمَنْ يَّهْدِ اللّٰهُ فَمَا لَهُ مِنْ مُّضِلٍّ ۗ أَلَيْسَ
اللّٰهُ بِعَزِيزٍ ذِي انْتِقَامٍ ﴿٣٧﴾ وَلَئِنْ سَأَلْتَهُمْ مَّنْ خَلَقَ
السَّمٰوٰتِ وَالْأَرْضَ لَيَقُولُنَّ اللّٰهُ ۚ قُلْ أَفَرَءَيْتُمْ مَّا تَدْعُونَ
مِنْ دُونِ اللّٰهِ إِنْ أَرَادَنِيَ اللّٰهُ بِضُرٍّ هَلْ هُنَّ كٰشِفٰتُ
ضُرِّهِۦٓ أَوْ أَرَادَنِي بِرَحْمَةٍ هَلْ هُنَّ مُمْسِكٰتُ رَحْمَتِهِ ۚ
قُلْ حَسْبِيَ اللّٰهُ ۖ عَلَيْهِ يَتَوَكَّلُ الْمُتَوَكِّلُونَ ﴿٣٨﴾ قُلْ يٰقَوْمِ
اعْمَلُوا عَلٰى مَكَانَتِكُمْ إِنِّي عٰمِلٌ ۖ فَسَوْفَ تَعْلَمُونَ ﴿٣٩﴾ مَنْ
يَّأْتِيهِ عَذَابٌ يُّخْزِيهِ وَيَحِلُّ عَلَيْهِ عَذَابٌ مُّقِيمٌ ﴿٤٠﴾ إِنَّآ
أَنْزَلْنَا عَلَيْكَ الْكِتٰبَ لِلنَّاسِ بِالْحَقِّ ۖ فَمَنِ اهْتَدٰى
فَلِنَفْسِهِ ۖ وَمَنْ ضَلَّ فَإِنَّمَا يَضِلُّ عَلَيْهَا ۖ وَمَآ أَنْتَ
عَلَيْهِمْ بِوَكِيلٍ ﴿٤١﴾ اللّٰهُ يَتَوَفَّى الْأَنْفُسَ حِينَ مَوْتِهَا وَ
الَّتِي لَمْ تَمُتْ فِي مَنَامِهَا ۖ فَيُمْسِكُ الَّتِي قَضٰى عَلَيْهَا
الْمَوْتَ وَيُرْسِلُ الْأُخْرٰٓى إِلٰٓى أَجَلٍ مُّسَمًّى ۚ إِنَّ فِي ذٰلِكَ

నీవు జవాబుదారి కావు. 42 మరణ సమయంలో
ఆత్మలను వశపరచుకునేవాడు అల్లాహ్‌యే: ఇంకా
మరణించని వాడి ఆత్మను అతడు నిద్రావస్థలో
ఉన్నప్పుడు వశపరచుకుంటాడు. ఆయన ఎవడి విష
యంలో, మరణ నిర్ణయం అమలు చేస్తాడో, దానిని
అతని ఆత్మను ఆపి ఉంచుతాడు. మిగతా వారి ఆత్మ
లను ఒక నిర్ణీత సమయం వరకు తిరిగి పంపేస్తాడు.
ఆలోచించే వారికి ఇందులో గొప్ప సూచ నలు
ఉన్నాయి. 43 అటువంటి ఆరాధ్యున్ని వదలిపెట్టి, వారు
ఇతరులను సిఫారస్ చేసేవారుగా ఎన్నుకున్నారా?
వారికి ఇలా చెప్పు, "వారికి కించిత్తు అధికారం ఉన్నా,
లేకపోయినా, వారికి అవగాహన ఉన్నా లేకపోయినా
వారు సిఫారసు చేయ గలరా?" 44 ఇంకా ఇలా అను,
"సిఫారసు అనేది కేవలం అల్లాహ్ ఆధీనంలోనే ఉంది.
భూమ్యాకాశాల సామ్రాజ్యానికి అధిపతి ఆయనే.
తరువాత ఆయన వైపునకే మీరు మరలింపబడతారు."
45 ఒక్క అల్లాహ్‌ను గురించి మాత్రమే ప్రస్తావించటం
జరిగినప్పుడు, పరలోకం పట్ల విశ్వాసం లేని వారి హృద
యాలు బాధకు గురవుతాయి. ఆయనను తప్ప ఇతరు
లను గురించి ప్రస్తావించినప్పుడు, అకస్మాత్తుగా వారి
ముఖాలు సంతోషంతో వెలిగిపోతాయి. 46 ఇలా అను,
"ఓ ప్రభూ! భూమ్యాకాశాలకు సృష్టికర్తవు! గోచర
అగోచరాలను ఎరిగిన జ్ఞానివి! నీవే నీ దాసుల మధ్య
వారు విభేదిస్తూ ఉన్న విషయాల గురించి తీర్పుచేస్తావు.
47 ఒకవేళ ఈ దుర్మార్గుల వద్ద భూమిలో ఉన్న సంపద
ఉంటే, ఇంకా అంతే సంపదకూడ ఉండి ఉంటే, వారు
ప్రళయం నాటి కఠిన శిక్ష నుండి తప్పించుకోవటానికి
ఈ మొత్తం సంపదను పరిహారంగా ఇవ్వటానికి కూడా
సిద్ధపడతారు. అక్కడ అల్లాహ్ తరపునుండి వారి
ముందుకు, వారు ఎన్నడూ ఊహించి కూడ ఉండని
దంతా వస్తుంది. 48 అక్కడ తమ సంపాదన యందలి
దుష్పరిణామాలన్ని వారికి స్పష్టంగా తెలిసిపోతాయి.
వారు ఎగతాళి చేస్తూ వచ్చినదే వారిని చుట్టుముట్టు
తుంది. 49 ఈ మానవుడే తనకు కాస్త కష్టం కలిగి
నప్పుడు, మాకు మొరపెట్టు కుంటాడు. మేము అతనికి
మా తరపునుండి అనుగ్రహాన్ని ప్రసాదించినప్పుడు,
"నాకు ఉన్న జ్ఞానం కారణంగానే ఇది నాకు లభిం
చింది" అని అంటాడు. కాని అది కాదు, ఇది ఒక పరీక్ష.
అయితే వారిలో చాలా మంది ఎరుగరు. 50 ఈ
మాటనే వారికి పూర్వం గతించిన వారు కూడ అన్నారు.
కాని, వారు సంపాదించినదేదీ వారికి ఏ విధంగానూ

لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّتَفَكَّرُوْنَ ۝ اَمِ اتَّخَذُوْا مِنْ دُوْنِ اللّٰهِ
شُفَعَآءَ ۭ قُلْ اَوَلَوْ كَانُوْا لَا يَمْلِكُوْنَ شَيْـًٔا وَّلَا يَعْقِلُوْنَ ۝
قُلْ لِّلّٰهِ الشَّفَاعَةُ جَمِيْعًا ۭ لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۭ
ثُمَّ اِلَيْهِ تُرْجَعُوْنَ ۝ وَاِذَا ذُكِرَ اللّٰهُ وَحْدَهُ اشْمَاَزَّتْ
قُلُوْبُ الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ ۚ وَاِذَا ذُكِرَ الَّذِيْنَ
مِنْ دُوْنِهٖٓ اِذَا هُمْ يَسْتَبْشِرُوْنَ ۝ قُلِ اللّٰهُمَّ فَاطِرَ السَّمٰوٰتِ
وَالْاَرْضِ عٰلِمَ الْغَيْبِ وَالشَّهَادَةِ اَنْتَ تَحْكُمُ بَيْنَ
عِبَادِكَ فِيْ مَا كَانُوْا فِيْهِ يَخْتَلِفُوْنَ ۝ وَلَوْ اَنَّ لِلَّذِيْنَ
ظَلَمُوْا مَا فِي الْاَرْضِ جَمِيْعًا وَّمِثْلَهٗ مَعَهٗ لَافْتَدَوْا
بِهٖ مِنْ سُوْۗءِ الْعَذَابِ يَوْمَ الْقِيٰمَةِ ۭ وَبَدَا لَهُمْ مِّنَ
اللّٰهِ مَا لَمْ يَكُوْنُوْا يَحْتَسِبُوْنَ ۝ وَبَدَا لَهُمْ سَيِّاٰتُ مَا
كَسَبُوْا وَحَاقَ بِهِمْ مَّا كَانُوْا بِهٖ يَسْتَهْزِءُوْنَ ۝ فَاِذَا مَسَّ
الْاِنْسَانَ ضُرٌّ دَعَانَا ۡ ثُمَّ اِذَا خَوَّلْنٰهُ نِعْمَةً مِّنَّا ۙ قَالَ
اِنَّمَآ اُوْتِيْتُهٗ عَلٰي عِلْمٍ ۭ بَلْ هِىَ فِتْنَةٌ وَّلٰكِنَّ اَكْثَرَهُمْ
لَا يَعْلَمُوْنَ ۝ قَدْ قَالَهَا الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ فَمَآ اَغْنٰى
عَنْهُمْ مَّا كَانُوْا يَكْسِبُوْنَ ۝ فَاَصَابَهُمْ سَيِّاٰتُ مَا كَسَبُوْا ۭ

وَالَّذِينَ ظَلَمُوا مِنْ هَٰؤُلَاءِ سَيُصِيبُهُمْ سَيِّئَاتُ مَا كَسَبُوا
وَمَا هُم بِمُعْجِزِينَ ۝ أَوَلَمْ يَعْلَمُوا أَنَّ اللَّهَ يَبْسُطُ الرِّزْقَ
لِمَن يَشَاءُ وَيَقْدِرُ ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ لِّقَوْمٍ يُؤْمِنُونَ ۝

పనికి రాలేదు. 51 తరువాత తమ సంపాదన దుష్ఫలితాలను వారు అనుభవించారు. వారిలోని దుర్మార్గులు త్వరలోనే తమ సంపాదనయందలి దుష్ఫలితాలను అనుభవిస్తారు. వారు మమ్మల్ని నిస్సహాయులుగా చేయలేరు. 52 అల్లాహ్ తాను కోరిన వారికి ఉపాధిని అనంతంగా ఇస్తాడనీ, తాను కోరిన వారికి ఉపాధిని పరిమితంగా ఇస్తాడనీ వారికి తెలియదా? ఇందులో విశ్వసించే వారి కొరకు ఎన్నో సూచనలు ఉన్నాయి.

---

**వాక్యాల సంబంధం:**

గత వాక్యాల్లో ప్రవక్త (స)ను ఉద్దేశించి మీకూ మరణం సంభవిస్తుందని, మీ శత్రువులైన అవిశ్వాసులకూ, విగ్రహారాధకులకూ మరణం సంభవిస్తుందని తెలియపర్చడం జరిగింది. సూరే జుమర్‌లో ఇలా ఉంది: "మీరూ మరణిస్తారు, వారూ మరణిస్తారు. ఆ తరువాత మీరందరూ మీ ప్రభువు సమక్షంలో వ్యాజ్యాన్ని సమర్పిస్తారు. అప్పుడు మీలో ఎవరు సత్యంపై ఉన్నారో, ఎవరు అసత్యంపై ఉన్నారో అల్లాహ్ తీర్పు చెబుతాడు. ఇది ఖుర్‌ఆన్, ఇది అల్లాహ్ గ్రంథం. (జుమర్: 30,31)

ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ (త) ప్రవక్త (స)కు మరణం సంభవిస్తుందని స్పష్టంగా ఆదేశించాడు. కాని చాలా మంది ముస్లిములు ప్రవక్త (స) మరణించలేదని, సజీవంగా ఉన్నారని భావిస్తున్నారు. ఇది చాలా తప్పుడు అభిప్రాయం. ఎందుకంటే ఈ అభిప్రాయం ఖుర్‌ఆన్ ఆదేశాలకు వ్యతిరేకంగా ఉంది. అదే విధంగా అల్లాహ్ ప్రియభక్తులు కూడా మరణించి ఉన్నారు. సమాధుల్లో అల్లాహ్ ప్రియభక్తులు సజీవంగా లేరు. కేవలం అల్లాహ్ మాత్రమే సజీవంగా ఉన్నాడు, సజీవంగా ఉంటాడు. అల్లాహ్‌కు మరణం లేదు. కాని ప్రవక్తలకు, దైవప్రియ భక్తులకు మరణం ఉంది. ఎందుకంటే వారందరూ సృష్టితాలు, దైవాలుకారు. వీరు మానవులు.

ఇప్పుడు ఈ వాక్యాల్లో అవిశ్వాసులు తమ ఆరాధ్యులు మిమ్మల్ని నష్టానికి గురిచేస్తారని, మీకు హాని తలపెడతారని, మిమ్మల్ని చంపివేస్తారని భయపెడుతున్నారు. అయితే అల్లాహ్‌యే భూమ్యాకాశాలకు యజమాని అని, లాభనష్టాలు ఆయన చేతుల్లోనే ఉన్నాయని, అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరూ లాభంగాని, నష్టంగాని చేకూర్చలేరని తెలియపర్చమని ప్రవక్త (స)కు ఆదేశించబడింది.

**32-52 వాక్యాల వ్యాఖ్యానం:**

32-33 అంటే అల్లాహ్‌కు సంతానము ఉందని, ఆయనకు భాగస్వాములు ఉన్నారని, ఆయనకు భార్యలు ఉన్నారని వీరు వాదిస్తున్నారు. అయితే అల్లాహ్ (త) ఇటువంటి కల్పితాలన్నిటికీ అతీతుడు. ఇదే సత్యధర్మం. ఇందులో ఏక దైవారాధన ఉంది. ఆదేశాలు, విధులు ఉన్నాయి. మరణానంతర జీవిత నమ్మకాలు ఉన్నాయి. అధర్మమైనవి, హాని కలిగించేవి నిషేధించబడి ఉన్నాయి. ఇందులో విశ్వాసుల కొరకు శుభవార్తలు ఉన్నాయి. అవిశ్వాసుల కొరకు హెచ్చరికలు ఉన్నాయి. అవిశ్వాసులు దైవప్రవక్త ముహమ్మద్(స) తెచ్చిన జీవన విధానాన్ని అసత్యమైనదిగా పరిగణించారు. కొందరు దీన్ని సత్యమైనదిగా ధృవీకరించారు. దీన్ని విశ్వసించారు అంటే ఇది విశ్వాసులందరికీ వర్తిస్తుంది. (అహ్‌సనుల్ బయాన్)

36 అంటే అల్లాహ్‌నే ఆరాధించే, అల్లాహ్‌నే నమ్ముకునే ఆయన దాసులకు అల్లాహ్‌యే చాలు. ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "ఇస్లాం భాగ్యం పొంది, ఆహారం పొందుతూ ఉండి, తృప్తిగా ఉండే వాడే సాఫల్యం పొందేవాడు." ఆ తరువాత మళ్ళీ ఇలా అన్నారు: "విగ్రహారాధకులు అల్లాహ్ ప్రవక్తను విగ్రహాలు హాని కలుగజేస్తాయని భయపెడతారు. వాస్తవంగా అల్లాహ్ వారిని మార్గభ్రష్టత్వానికి గురిచేశాడు. అల్లాహ్ మార్గభ్రష్టత్వానికి గురిచేసిన వాడికి ఎవరు సన్మార్గం ప్రసాదించగలరు. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

38 ఈ వాక్యంలో ప్రవక్త ముహమ్మద్ (స) ద్వారా ఖురైష్ అవిశ్వాసులను సత్యసందేశ ప్రచారం పట్ల ఆగ్రహం, శత్రుత్వం, ఈర్ష్య కలిగి ఉన్న మీరు వాటిపైనే నిలకడగా ఉండమని, నేను కూడా విశ్వాసం, ఏకదైవారాధన, అల్లాహ్ విధేయతలపై నిలకడగా ఉన్నానని, త్వరలో ఎవరిపై దైవశిక్ష అవతరిస్తుందో, శాశ్వత నరకశిక్ష ఎవరెని చుట్టుముట్టుతుందో తెలుస్తుందని హెచ్చరించటం జరిగింది.

వాస్తవం ఏమిటంటే అలాగే జరిగింది. బద్ర్ మైదానంలో నీచంగా, అవమానకరంగా వారిని హతమార్చటం జరిగింది. చాలా మంది అవిశ్వాసులు చంపబడ్డారు. వారి శవాలను ఒక లోతైన గోతిలో పడవేయడం జరిగింది. ఇంకా పట్టుబడిన వారిని బంధించి మదీనా తీసుకుపోవటం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

41-42 అవిశ్వాసులు, విగ్రహారాధకులు పట్టువదలకుండా అవిశ్వాసాన్ని అంటిపెట్టుకొని ఉండటం వల్ల ప్రవక్త (స)కు చాలా బాధ కలిగేది. అందుకు అల్లాహ్ (త) మేము మీపై అవతరింపజేసిన సందేశాన్ని ప్రచారం చేయడం, మా ఆదేశాలను వారికి తెలియపర్చడమే మీ బాధ్యత అని ఓదార్చడం జరిగింది. వీరి సన్మార్గానికి మీకు ఎటువంటి సంబంధం లేదని, వారు సన్మార్గం అనుసరిస్తే వారికే లాభం చేకూరుతుందని, అలాచేయకపోతే నష్టం కూడా వారిదే అని విశదపర్చబడింది. ఆ తరువాత అల్లాహ్ (త) తన అద్భుతమైన శక్తిసామర్ధ్యాలను గురించి పేర్కొన్నాడు. దీన్ని ప్రతిరోజు మానవులు చూస్తూ ఉంటారు. అదేమిటంటే అతను నిద్రపోతే, అతని ఆత్మ శరీరం నుండి వేరైనట్లు అవుతుంది. అంటే అతని శక్తులన్నీ పనిచేయడం మానివేస్తాయి. మళ్ళీ అతడు మేల్కొంటే ఆ శక్తులన్నీ పనిచేయడం ప్రారంభిస్తాయి. అతని ఆత్మ మళ్ళీ శరీరంలో ప్రవేశించినట్లవుతుంది. అయితే అస్తమించిన ఆత్మ మళ్ళీ శరీరంలో ప్రవేశించదు. అతడు మరణానికి గురవుతాడు. దీన్నే కొందరు వ్యాఖ్యానకర్తలు చిన్నచావు, పెద్ద చావుగా వర్ణించారు. (అహ్సనుల్ బయాన్)

46 అంటే ప్రవక్త (స)కు, అవిశ్వాసులకు విభేదాలు హద్దుమీరితే, భరించరాని బాధకు గురైతే తమ ప్రభువు వైపు మరలమని, వినయవిధేయతలతో ఇలా ప్రార్థించమని ఆదేశించడం జరిగింది. "ఓ భూమ్యాకాశాల సృష్టికర్త! గోచరఅగోచరాలను ఎరిగినవాడా! నీవే విశ్వాసుల, అవిశ్వాసుల మధ్య తీర్పు చెయ్యి. ఇంకా నువ్వే సత్యం వైపు నాకు దారి చూపు." (తైసీరుర్రహ్మాన్)

47-48 అక్కడి శిక్షలు ఎంత తీవ్రంగా ఉంటాయంటే, ఎన్ని విధాలుగా ఉంటాయంటే ఈ అవిశ్వాసులు ఇహలోక జీవితంలో కలలో కూడా ఊహించి ఉండని విధంగా ఉంటాయి. ఇహలోక జీవితంలో వారు చేసిన పాపాలకు, అకృత్యాలకు, ధర్మ వ్యతిరేక ధోరణులకు ఫలితంగా దైవశిక్షలు వారి ముందు అవతరించడం జరుగుతుంది. (అహ్సనుల్ బయాన్)

49 మానవ స్వభావాన్ని గుర్తు చేయటం జరిగింది. మానవుడు కష్టాల్లో, దుఃఖాల్లో అల్లాహ్‌ను మొరపెట్టుకుంటాడు. అల్లాహ్‌నే స్తుతిస్తూ ఉంటాడు. కాని అతనికి తన అనుగ్రహాలను ప్రసాదిస్తే, కష్టాలను దుఃఖాలను తొలగించిన వెంటనే అహంకారిగా, దైవద్రోహిగా మారిపోతాడు. అంతేకాక ఈ అనుగ్రహాలు, ఈ ధన సంపదలు అన్నీ నా శక్తియుక్తుల వల్ల, నా తెలివి తేటల వల్ల నాకు లభించాయి. ఇలా జరుగుతుందని నాకు ముందే తెలుసు. నేను దీనికే తగిన వాడను అని ప్రగల్భాలు పలుకుతాడు. కాని ఇవన్నీ అల్లాహ్ అనుగ్రహాలని, వాటిని మానవులను పరీక్షించే నిమిత్తం ప్రసాదించటం జరిగిందని అల్లాహ్ (త) తెలియ పరుస్తున్నాడు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

52 అంటే మానవుడు ఉపాధి కొరకు, ధన సంపదల కొరకు శక్తియుక్తులను ఉపయోగిస్తాడు. అనేక విధాలుగా తన తెలివి తేటలను, బుద్ధిజ్ఞానాలను ఉపయోగిస్తాడు. మరి ఒకరి ఉపాధి అధికంగా మరొకరి ఉపాధి అల్పంగా ఎందుకు ఉంటుంది? దీనివల్ల తెలిసిన విషయం ఏమిటంటే ఉపాధి యొక్క హెచ్చుతగ్గులు మానవుని శక్తి సామర్ధ్యాలు, తెలివితేటలు, బుద్ధిజ్ఞానాలపై ఆధారపడి లేదు. ఇవన్ని అల్లాహ్ చేతుల్లో ఉన్నాయి. అల్లాహ్ (త) తన వివేకం ద్వారా తాను కోరిన వారికి ఉపాధిని హెచ్చిస్తాడు. తాను కోరిన వారికి ఉపాధిని తగ్గిస్తాడు. ఇందులో కూడా విశ్వాసుల కొరకు గొప్ప సూచనలు ఉన్నాయి. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

## 53-75 వాక్యాల అనువాదం:

53 ఓ ప్రవక్తా! ఇలా అను, "మీ ఆత్మలకు అన్యాయం చేసుకున్న నా దాసులారా! అల్లాహ్ కారుణ్యం పట్ల నిరాశ చెందకండి. నిశ్చయంగా అల్లాహ్ అన్ని పాపాలనూ క్షమిస్తాడు. ఆయన క్షమించేవాడు, కరుణించేవాడూను. 54 మీ మీదకు శిక్ష రాకముందే, మీకు ఎవరి నుండీ సహాయం లభించని పరిస్థితి ఏర్పడక మునుపే, మీరు మీ ప్రభువు వైపునకు మరలి, ఆయనకు విధేయత చూపండి. 55 మీకు తెలియకుండానే మీ మీదకు అకస్మాత్తుగా శిక్ష రాకముందే, మీ ప్రభువు పంపిన గ్రంథంలోని ఉత్తమ విషయాలను అనుసరించండి. 56 తరువాత ఏ వ్యక్తి అయినా ఇలా అనే పరిస్థితి రాకూడదు ; "అల్లాహ్ విషయంలో నేను చూపిన నిర్లక్ష్యతకు నేను ఎంతో చింతిస్తున్నాను. పైగా నేను ఎగతాళి చేసే వారిలో చేరిపోయాను." 57 లేదా "అయ్యో! అల్లాహ్ నాకు సన్మార్గం చూపి ఉంటే, నేను కూడ భయభక్తులు కలవారిలో చేరివుండేవాణ్ణి." 58 లేదా శిక్షను చూసి, "అయ్యో! నాకు మరొక అవకాశం దొరికితే ఎంత బాగుండేది. నేను కూడ సత్కార్యాలు చేసే వారిలో కలిసిపోతాను." 59 "లేదు, నా వాక్యాలు నీ వద్దకు వచ్చాయి. కాని నీవు వాటిని తిరస్కరించావు; విర్రవీగావు. నీవు అవిశ్వాసులలోనివాడవు." 60 ఈనాడు అల్లాహ్‌కు అసత్యాన్ని ఆపాదించిన వారి ముఖాలు, ప్రళయం నాడు నల్లగా మారిపోవటాన్ని నీవు చూస్తావు. నరకంలో గర్విష్ఠులకు సరిపోయే స్థలం లేదా? 61 దీనికి భిన్నంగా ఇక్కడ అల్లాహ్‌కు భయపడిన వారికి, వారి సాఫల్యానికి దోహదం చేసిన కారణాల వల్ల, అల్లాహ్ ముక్తిని ప్రసాదిస్తాడు. వారికి ఏ కష్టమూ కలగదు, వారికి ఎలాంటి విచారమూ ఉండదు. 62 ప్రతి వస్తువునూ సృష్టించిన వాడు అల్లాహ్‌యే. ప్రతి వస్తువునకూ సంరక్షకుడు కూడా ఆయనే. 63 భూమిలో, ఆకాశాలలో ఉన్న నిక్షేపాల తాళపు చెవులు ఆయన వద్దనే ఉన్నాయి. అల్లాహ్ వాక్యాలను తిరస్కరించే వారే నష్టానికి గురి అయ్యే వారు. 64 ఓ ప్రవక్తా! వారిలో ఇలా అను, "అయితే, ఓ మూర్ఖులారా! అల్లాహ్‌ను కాదని మరొకరికి దాస్యం చేయమని మీరు నాకు చెప్తారా?" 65 నీ వద్దకూ, నీకు పూర్వం గతించిన ప్రవక్తల వద్దకూ ఇలా దైవవాణి పంపబడింది: "ఒకవేళ మీరు షిర్కు చేస్తే, మీ కర్మలన్నీ వ్యర్థమైపోతాయి; మీరు నష్టానికి గురి అవుతారు." 66 కనుక ప్రవక్తా, నీవు కేవలం అల్లాహ్‌ను మాత్రమే

قُلْ يٰعِبَادِيَ الَّذِيْنَ اَسْرَفُوْا عَلٰٓى اَنْفُسِهِمْ لَا تَقْنَطُوْا مِنْ
رَّحْمَةِ اللّٰهِ ؕ اِنَّ اللّٰهَ يَغْفِرُ الذُّنُوْبَ جَمِيْعًا ؕ اِنَّهٗ هُوَ
الْغَفُوْرُ الرَّحِيْمُ ۝٥٣ وَاَنِيْبُوْٓا اِلٰى رَبِّكُمْ وَاَسْلِمُوْا لَهٗ مِنْ
قَبْلِ اَنْ يَّاْتِيَكُمُ الْعَذَابُ ثُمَّ لَا تُنْصَرُوْنَ ۝٥٤ وَاتَّبِعُوْٓا
اَحْسَنَ مَآ اُنْزِلَ اِلَيْكُمْ مِّنْ رَّبِّكُمْ مِّنْ قَبْلِ اَنْ يَّاْتِيَكُمُ
الْعَذَابُ بَغْتَةً وَّاَنْتُمْ لَا تَشْعُرُوْنَ ۝٥٥ اَنْ تَقُوْلَ نَفْسٌ
يّٰحَسْرَتٰى عَلٰى مَا فَرَّطْتُّ فِيْ جَنْۢبِ اللّٰهِ وَاِنْ كُنْتُ لَمِنَ
السّٰخِرِيْنَ ۝٥٦ اَوْ تَقُوْلَ لَوْ اَنَّ اللّٰهَ هَدٰىنِيْ لَكُنْتُ مِنَ
الْمُتَّقِيْنَ ۝٥٧ اَوْ تَقُوْلَ حِيْنَ تَرَى الْعَذَابَ لَوْ اَنَّ لِيْ
كَرَّةً فَاَكُوْنَ مِنَ الْمُحْسِنِيْنَ ۝٥٨ بَلٰى قَدْ جَآءَتْكَ اٰيٰتِيْ
فَكَذَّبْتَ بِهَا وَاسْتَكْبَرْتَ وَكُنْتَ مِنَ الْكٰفِرِيْنَ ۝٥٩ وَيَوْمَ
الْقِيٰمَةِ تَرَى الَّذِيْنَ كَذَبُوْا عَلَى اللّٰهِ وُجُوْهُهُمْ مُّسْوَدَّةٌ ؕ
اَلَيْسَ فِيْ جَهَنَّمَ مَثْوًى لِّلْمُتَكَبِّرِيْنَ ۝٦٠ وَيُنَجِّي اللّٰهُ الَّذِيْنَ
اتَّقَوْا بِمَفَازَتِهِمْ ۫ لَا يَمَسُّهُمُ السُّوْٓءُ وَلَا هُمْ يَحْزَنُوْنَ ۝٦١ اَللّٰهُ
خَالِقُ كُلِّ شَيْءٍ ۫ وَّهُوَ عَلٰى كُلِّ شَيْءٍ وَّكِيْلٌ ۝٦٢ لَهٗ مَقَالِيْدُ
السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَالَّذِيْنَ كَفَرُوْا بِاٰيٰتِ اللّٰهِ اُولٰٓئِكَ
هُمُ الْخٰسِرُوْنَ ۝٦٣ قُلْ اَفَغَيْرَ اللّٰهِ تَاْمُرُوْٓنِّيْٓ اَعْبُدُ اَيُّهَا
الْجٰهِلُوْنَ ۝٦٤ وَلَقَدْ اُوْحِيَ اِلَيْكَ وَاِلَى الَّذِيْنَ مِنْ قَبْلِكَ ۚ
لَئِنْ اَشْرَكْتَ لَيَحْبَطَنَّ عَمَلُكَ وَلَتَكُوْنَنَّ مِنَ الْخٰسِرِيْنَ ۝٦٥
بَلِ اللّٰهَ فَاعْبُدْ وَكُنْ مِّنَ الشّٰكِرِيْنَ ۝٦٦ وَمَا قَدَرُوا اللّٰهَ
حَقَّ قَدْرِهٖ ۖ وَالْاَرْضُ جَمِيْعًا قَبْضَتُهٗ يَوْمَ الْقِيٰمَةِ وَ

ఆరాధించు. కృతజ్ఞులై ఉండే దాసులలో చేరిపో. 67
వారు అల్లాహ్‌ను ఏ విధంగా గౌరవించాలో, ఆ
విధంగా గౌరవించనే లేదు. ఆయనశక్తి ఎలాంటివంటే,
ప్రళయం నాడు యావత్తు భూమండలం ఆయన
పిడికిలిలో ఉంటుంది. ఆకాశాలు ఆయన కుడిచేతిలో
చుట్టబడి ఉంటాయి. వారు చేస్తున్న బహుదైవా
రాధనకు ఆయన అతీతుడు, పరిశుద్ధుడు. 68 ఆ
రోజున శంఖం పూరించ బడుతుంది, ఆకాశాలలో,
భూమిలో ఉన్న వారు అందరూ మరణిస్తారు, అల్లాహ్
సజీవంగా ఉంచదలచుకున్నవారు తప్ప. తరువాత
రెండోసారి శంఖం పూరించబడుతుంది. అప్పుడు ఒక్క
సారిగా అందరూ లేచిచూడటం ప్రారంభి స్తారు. 69
భూమి తన ప్రభువు తేజస్సుతో వెలిగిపోతుంది. కర్మల
చిట్టా తీసుకురాబడుతుంది. దైవప్రవక్తలూ, సాక్షులూ
అందరూ హాజరుపరచబడతారు. ప్రజలకు సరిగ్గా,
న్యాయంగా తీర్పు చేయబడుతుంది. వారికి ఎలాంటి
అన్యాయమూ జరగదు. 70 ప్రతి ఆత్మకూ అది చేసు
కున్న కర్మల ప్రకారం ప్రతిఫలం ఇవ్వబడుతుంది.
ప్రజలు చేస్తున్నదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు. 71
ఈ తీర్పు తరువాత సత్యాన్ని తిరస్కరించిన వారు,
నరకం వైపునకు గుంపులు, గుంపులుగా తోలబడ
తారు. చివరకు వారు అక్కడకు చేరినప్పుడు దాని
ద్వారాలు తెరువబడతాయి. కాపలాదారులు వారితో
ఇలా అంటారు: "స్వయంగా మీలో నుండే, మీకు,
మీ ప్రభువు వాక్యాలను వినిపించి, ఎప్పుడో ఒకప్పుడు,
మీరు ఈ దినాన్ని కూడ చూడవలసి వస్తుందని,
మిమ్మల్ని హెచ్చరించిన ప్రవక్తలు మీ వద్దకు రాలేదా?"
వారు, "అవును, వచ్చారు. కాని శిక్షా నిర్ణయం
అవిశ్వాసుల విషయంలో రూఢీ అయిపోయింది" అని
సమాధానం చెబుతారు. 72 ఇలా అనబడుతుంది,
"నరక ద్వారాలలో ప్రవేశించండి. ఇక్కడ మీరు ఇక్కడ
శాశ్వతంగా ఉండ వలసి ఉంది. ఇది గర్విష్ఠుల
నివాసం, బహు చెడ్డ నివాసం." 73 తమ ప్రభువు
పట్ల అవిధేయతకు దూరంగా ఉన్న వారిని, వర్గాలుగా,
సమూహాలుగా స్వర్గం వైపునకు తీసుకుపోవటం
జరుగుతుంది. చివరకు వారు అక్కడకు చేరినప్పుడు,
దాని తలుపులు ముందుగానే తెరువబడి ఉంటాయి.
దాని ద్వారపాలకులు వారితో ఇలా అంటారు, "మీకు
శాంతి కలుగుగాక! మీరు చక్కగా ప్రవర్తించారు.
ఇందులోకి ప్రవేశించండి. ఇక్కడ శాశ్వతంగా ఉండే
టందుకు." 74 వారు ఇలా అంటారు, 'మాకు చేసిన

السَّمٰوٰتُ مَطْوِيّٰتٌۢ بِيَمِيْنِهٖ ۭ سُبْحٰنَهٗ وَتَعٰلٰى عَمَّا يُشْرِكُوْنَ ﴿٦٧﴾
وَنُفِخَ فِي الصُّوْرِ فَصَعِقَ مَنْ فِي السَّمٰوٰتِ وَمَنْ فِي
الْاَرْضِ اِلَّا مَنْ شَاۗءَ اللّٰهُ ۭ ثُمَّ نُفِخَ فِيْهِ اُخْرٰى فَاِذَا هُمْ
قِيَامٌ يَّنْظُرُوْنَ ﴿٦٨﴾ وَاَشْرَقَتِ الْاَرْضُ بِنُوْرِ رَبِّهَا وَوُضِعَ
الْكِتٰبُ وَجِايْۗءَ بِالنَّـبِيّٖنَ وَالشُّهَدَاۗءِ وَقُضِيَ بَيْنَهُمْ
بِالْحَقِّ وَهُمْ لَا يُظْلَمُوْنَ ﴿٦٩﴾ وَوُفِّيَتْ كُلُّ نَفْسٍ مَّا عَمِلَتْ
وَهُوَ اَعْلَمُ بِمَا يَفْعَلُوْنَ ﴿٧٠﴾ وَسِيْقَ الَّذِيْنَ كَفَرُوْٓا اِلٰى
جَهَنَّمَ زُمَرًا ۭ حَتّٰٓى اِذَا جَاۗءُوْهَا فُتِحَتْ اَبْوَابُهَا وَقَالَ
لَهُمْ خَزَنَتُهَآ اَلَمْ يَاْتِكُمْ رُسُلٌ مِّنْكُمْ يَتْلُوْنَ عَلَيْكُمْ
اٰيٰتِ رَبِّكُمْ وَيُنْذِرُوْنَكُمْ لِقَاۗءَ يَوْمِكُمْ هٰذَا ۭ قَالُوْا
بَلٰى وَلٰكِنْ حَقَّتْ كَلِمَةُ الْعَذَابِ عَلَي الْكٰفِرِيْنَ ﴿٧١﴾
قِيْلَ ادْخُلُوْٓا اَبْوَابَ جَهَنَّمَ خٰلِدِيْنَ فِيْهَا ۚ فَبِئْسَ
مَثْوَى الْمُتَكَبِّرِيْنَ ﴿٧٢﴾ وَسِيْقَ الَّذِيْنَ اتَّقَوْا رَبَّهُمْ اِلَى
الْجَنَّةِ زُمَرًا ۭ حَتّٰٓى اِذَا جَاۗءُوْهَا وَفُتِحَتْ اَبْوَابُهَا وَقَالَ
لَهُمْ خَزَنَتُهَا سَلٰمٌ عَلَيْكُمْ طِبْتُمْ فَادْخُلُوْهَا خٰلِدِيْنَ ﴿٧٣﴾
وَقَالُوا الْحَمْدُ لِلّٰهِ الَّذِيْ صَدَقَنَا وَعْدَهٗ وَاَوْرَثَنَا
الْاَرْضَ نَتَبَوَّاُ مِنَ الْجَنَّةِ حَيْثُ نَشَاۗءُ ۚ فَنِعْمَ اَجْرُ
الْعٰمِلِيْنَ ﴿٧٤﴾ وَتَرَى الْمَلٰۗىِٕكَةَ حَاۗفِّيْنَ مِنْ حَوْلِ

వాగ్దానాన్ని నిజం చేసి చూపిన, మమ్మల్ని భూమికి వారసులుగా చేసిన దేవునికి కృతజ్ఞతలు. ఇక మేము, స్వర్గంలో ఎక్కడ కోరుకుంటే అక్కడ నివాసం ఏర్పరుచుకోగలము.'' కనుక సత్కార్యాలను ఆచరించే వారికి ఎంత మంచి ప్రతిఫలం ఉంది. 75 అల్లాహ్ సింహాసనం చుట్టూ దైవదూతలు వలయాకారంగా ఏర్పడి తమ ప్రభువును స్తుతించటాన్నీ, ఆయన పవిత్ర నామాన్ని కొనియాడుతూ ఉండటాన్నీ నీవు చూస్తావు. ప్రజల మధ్య సక్రమంగా, న్యాయంగా తీర్పు చేయటం జరుగుతుంది. ''స్తోత్రం కేవలం సకల లోకాలకు ప్రభువైన అల్లాహ్‌కు మాత్రమే చెందుతుంది'' అని ప్రకటించబడుతుంది.

الْعَرْشِ يُسَبِّحُونَ بِحَمْدِ رَبِّهِمْ ۚ وَقُضِيَ بَيْنَهُم بِالْحَقِّ
وَقِيلَ الْحَمْدُ لِلَّهِ رَبِّ الْعَالَمِينَ ۞

---

**వాక్యాల సంబంధం:**

వెనుకటి వాక్యాల్లో లాభనష్టాలు కేవలం అల్లాహ్ చేతుల్లోనే ఉన్నాయని, దేవీదేవతల, మహాపురుషుల, పుణ్యాత్ముల, ప్రవక్తల చేతుల్లోలేవని, ఎందుకంటే వీరు మానవులని, సృష్టితాలని వీరు దైవాలుకారని విశదపర్చబడింది.

ఇప్పుడు ఈవాక్యాల్లో ప్రజలారా! అల్లాహ్ సమక్షంలో పశ్చాత్తాపం చెంది, క్షమాపణ కోరండని, అల్లాహ్ (త) మీ పాపాలన్నిటినీ క్షమిస్తాడని, అల్లాహ్ (త) అవతరింపజేసిన గ్రంథాన్ని అనుసరించండని, ఆయన ప్రవక్తకు విధేయత చూపండని, ఇందులోనే పరలోక సాఫల్యం ఉందని, దేవీదేవతల సిఫారసును నమ్మి మోసపోకండని, మహాపురుషుల, పుణ్యాత్ముల సిఫారసులను నమ్మి మోసపోకండని, సాఫల్యం కేవలం దైవమార్గంలోనే ఉన్నదని ఆ మార్గమే విశ్వాసం మరియు సత్కార్యాలు అని స్పష్టపరచటం జరిగింది.

**53-75 వాక్యాల వ్యాఖ్యానం:**

53 వాహిదీ ప్రకారం వ్యాఖ్యానకర్తలందరూ ఈ వాక్యాన్ని సాటి కల్పించేవారు, హింసా దౌర్జన్యాలు, హత్యలు చేసేవారు, ప్రవక్త (స)ను హాని తలపెట్టేవారు, ఇస్లాం స్వీకరించాలని, ముస్లిం అవ్వాలని సంకల్పం కలిగి ఉండేవారు. కాని అంతకు ముందు తాము చేసిన పాపాలు క్షమించరానివని, క్షమించబడవని భయపడేవారి గురించి అవతరించబడిందని ఏకాభిప్రాయం కలిగి ఉన్నారు. అప్పుడు వారికీ, ఇతరులకు అల్లాహ్ కారుణ్యం చాలా విశాలమైనదని, క్షమిస్తాడని, అల్లాహ్ కారుణ్యం పట్ల నిరాశ చెందకూడదని, అల్లాహ్ తన దాసులను తప్పకుండా క్షమిస్తాడని, ఎందుకంటే ఆయన అనంతకరుణామయుడని, అపారకృపాశీలుడనే శుభవార్త ఇవ్వమని అల్లాహ్ (త) తన ప్రవక్త (స)ను ఆదేశించాడు.

ఈ వాక్యం అల్లాహ్ పట్ల ధృడమైన నమ్మకం కలిగి ఉండాలని బోధిస్తుందని షౌకానీ అభిప్రాయపడుతున్నారు. ఇందులో అల్లాహ్ (త) ఆయనకు తన దాసులకు మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని పేర్కొన్నాడు. పొరపాటు వల్ల ఎన్ని పాపాలు జరిగినా, అల్లాహ్ కారుణ్యం పట్ల నిరాశ చెందకూడదని వారించాడు. అంతేగాక తాను పాపాలన్నిటినీ క్షమిస్తానని వాగ్దానం చేశాడు. హాఫిజ్ ఇబ్నె కసీర్ అభిప్రాయం ప్రకారం ఈ వాక్యం విశ్వాసి, అవిశ్వాసి అనే తేడా లేకుండా అందరికీ పశ్చాత్తాపం చెందమని ఆహ్వానిస్తుంది. పశ్చాత్తాపం వల్ల క్షమాపణ కోరటం వల్ల అల్లాహ్ పాపాలన్నిటినీ క్షమిస్తాడని, ఆ పాపాలు సముద్రంలోని నురుగులా ఉన్నాసరే అని తెలుపుతుంది. (తైసీరుర్రహ్మాన్)

56,57 అంటే అల్లాహ్, ఆయన ప్రవక్త (స) విధేయతలో కొరత చిన్నా పెద్ద పాపాలు. అంటే అల్లాహ్ సాన్నిహిత్యం, స్వర్గం కోరడంలో అశ్రద్ధ, సోమరితనంగా వ్యవహరించటం. అంటే ఒకవేళ అల్లాహ్ (త)

నన్ను సన్మార్గం ప్రసాదిస్తే నేను బహుదైవారాధనకు, పాపకార్యాలకు దూరంగా ఉండేవాడ్ని. మరోచోట అల్‌అన్‌ఆమ్-48లో కూడా ఇలా ఉంది. అంటే మంచిమాట పలికి చెడు కోరటంలా ఉంది.
(ఫత్‌హుల్ ఖదీర్) (అహ్‌సనుల్ బయాన్)

60 అల్లాహ్‌కు భాగస్వాములు ఉన్నారని, భార్య ఉందని, సంతానం ఉందని అల్లాహ్‌పై అభాండాలు వేసే నేరచరితులు తీర్పుదినం నాడు దైవశిక్షను తమ కళ్ళతో చూచినప్పుడు అల్లాహ్ (త) వారి పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తాడు. అప్పుడు వారు భయభ్రాంతులకు గురై వారి ముఖాలు నల్లగా మారిపోతాయి.
(తైసీరుర్రహ్మాన్)

63,64 మఖాలీద్ అంటే తాళాలు లేదా నిధులు. అంటే కార్యసాధనాలన్నీ అల్లాహ్ చేతుల్లోనే ఉన్నాయి. ఆయనకే అధికారం ఉంది. స్తోత్రాలు, పొగడ్తలు, ప్రశంసలు, గొప్పతనాలు అన్ని అల్లాహ్‌కే చెందుతాయి. అల్లాహ్‌యే సర్వశక్తియుక్తులు కలిగినవాడు. అంటే అల్లాహ్ వాక్యాలను ధిక్కరించేవారు, ఆయన సాక్ష్యాధారాలను స్వీకరించనివారే విపరీతమైన నష్టానికి గురయ్యేవారు. ఇబ్నె అబ్బాస్ అభిప్రాయం ప్రకారం మక్కా అవిశ్వాసులు ప్రవక్త(స)ను తమ విగ్రహాలను ఆరాధించమని ఆహ్వానిస్తూ దీనికి తోడుగా, మేము కూడా మీ ఆరాధ్యుడ్ని ఆరాధిస్తామని వాగ్దానం చేశారు. అప్పుడు ఈ వాక్యం అవతరించింది. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

65 అంటే ఒకవేళ నీవు సాటి కల్పించి పశ్చాత్తాపం చెందకుండా అవిశ్వాస స్థితిలో మరణం, ఇలా ప్రవక్త (స)ను ఉద్దేశించడం జరిగింది. ప్రవక్త (స) దీని పట్ల శత్రుత్వం కలిగి ఉండేవారు. ఎందుకంటే ప్రవక్తలు, అల్లాహ్ రక్షణలో ఉంటారు. వీరు దీనికి పాల్పడతారని మనం కలలో కూడా ఊహించలేము. అయితే ఇదంతా ప్రవక్త (స) అనుచర సంఘాన్ని హెచ్చరించటానికే. (అహ్‌సనుల్ బయాన్)

67 ఎందుకంటే వారు దైవప్రవక్తల ద్వారా అందజేసిన అల్లాహ్ ఆదేశాల్ని పాలించలేదు. అంతేకాక వారు అల్లాహ్‌ను వదలి ఇతరులను ఆరాధించేవారు. ఆయనతోపాటు ఇతరులను కూడా భాగస్వాములుగా భావించారు. ఒక హదీసులో ఇలా ఉంది: "ఒక యూద పండితుడు ప్రవక్త (స) వద్దకు వచ్చి ఇలా అన్నాడు: "మేము అల్లాహ్ గురించి దైవగ్రంథాల్లో ఇలా విన్నాము. 'అల్లాహ్ (త) తీర్పుదినం నాడు ఆకాశాలను ఒక వేలుపై, భూమిని ఒకవేలుపై, వృక్షాలను ఒక వేలుపై, నీటిని ఒకవేలిపై సృష్టితాలన్నిటినీ ఒకవేలిపై ఉంచుతాడు. ఇంకా 'నేను రారాజును" అని అంటాడు. ప్రవక్త (స) చిరునవ్వు నవ్వుతూ దాన్ని ధృవీకరించారు. ఇంకా ఈ వాక్యాన్ని పఠించారు. (బుఖారీ, సూరహ్ జుమర్)

ఖుర్ఆన్, హదీసుల్లో పేర్కొనబడిన అల్లాహ్ గుణాలను ఎలాంటి అనుమానం, సంకోచం లేకుండా వాటి పరమార్థాలు తీయకుండా విశ్వసించడం తప్పనిసరి అని ముస్లిం అనుచర సంఘమంతా ధృఢనమ్మకం కలిగి ఉంది. వాస్తవం కూడా ఇదే. (అహ్‌సనుల్ బయాన్)

69 తీర్పు దినం నాడు అల్లాహ్ (త) తీర్పు ఇవ్వడానికి తీర్పు మైదానంలో ప్రత్యక్షం అయినప్పుడు మైదానం అంతా వెలుగుతో నిండిపోతుంది. ప్రజల కర్మల పత్రాలు తెప్పించబడతాయి. ఆ తరువాత దైవప్రవక్తలందరూ తాము తమ తమ జాతులన్నిటికీ అల్లాహ్ సందేశాన్ని అందజేశామని సాక్ష్యం ఇస్తారు. ఆ తరువాత అంతిమ ప్రవక్త (స) అనుచర సంఘం కూడా వచ్చి వెనుకటి ప్రవక్తలందరూ తమతమ జాతులకు అల్లాహ్ సందేశాన్ని అందజేశారని సాక్ష్యం ఇస్తారు. ఆ వెంటనే అల్లాహ్(త) సృష్టితాల మధ్య న్యాయంగా ధర్మంగా తీర్పు ఇవ్వడం జరుగుతుంది. ఎవరికీ ఎటువంటి అన్యాయమూ జరుగదు. (తైసీరుర్రహ్మాన్)

71 జుమర్ అంటే శబ్దం అని అర్థం. వర్గాల్లో, తెగల్లో అల్లర్లు, శబ్దాలు, కేకలు తప్పకుండా ఉంటాయి. అంటే అవిశ్వాసులను వర్గాలుగా, తెగలుగా, సమూహాలుగా నరకం వైపు తోలుకు పోవటం జరుగుతుంది. అంటే వీరిని మేకలమందలా తోలుకు పోవటం జరుగుతుంది. మరోచోట 'అవిశ్వాసులను నరకం వైపు తోలుకు వెళ్తున్నప్పుడు వారి పట్ల కఠినంగా ప్రవర్తించటం జరుగుతుంది. (అహ్‌సనుల్ బయాన్)

73 ఈ వాక్యంలో అదృష్టవంతుల గురించి పేర్కొనడం జరిగింది. గొప్పగొప్ప వాహనాలపై స్వర్గం వైపు అతిథులుగా సమూహాలుగా, వర్గాలుగా వెళ్తూ ఉంటారు. మొదట అల్లాహ్ ప్రియభక్తులు వెళ్తారు. ఆ తరువాత ఉన్నత తరగతుల వారు, వారి తరువాత వారి క్రింది తరగతుల వారు ఒకరి తరువాత ఒకరు స్వర్గంలో ప్రవేశిస్తారు. వీరందరూ పుల్‌సిరాత్‌ను సురక్షితంగా దాటిన తరువాత మరో వంతెనపై వీరిని ఆపి వేయడం జరుగుతుంది. పరస్పర హింసలకు, అత్యాచారాలకు ప్రతీకారం తీర్చుకోబడుతుంది. పరస్పర హక్కులన్నీ తీరిపోతాయి. వీరందరూ పరిశుద్ధపరచబడతారు. అప్పుడు స్వర్గంలో ప్రవేశించే ధృవపత్రం లభిస్తుంది. ఒక ఉల్లేఖనలో ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "అందరికంటే ముందు నేనే స్వర్గద్వారాలను తడతాను." (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

75 విచారించిన తరువాత సర్గవాసులను స్వర్గంలో, నరకవాసులను నరకంలో పంపివేస్తానని అల్లాహ్ (త) పేర్కొన్నాడు. ప్రతి ఒక్కరికీ వారి కర్మల ప్రతిఫలం న్యాయంగా ధర్మంగా ఇవ్వబడుతుంది. ఇప్పుడు దైవదూతలను గురించి ప్రస్తావించడం జరిగింది. వారు అల్లాహ్ సింహాసనానికి నాలుగు వైపుల తలలు వంచి తనప్రభువు గొప్పతనాన్ని, పరిశుద్ధతను కొనియాడుతూ ఉంటారు. అల్లాహ్ (త) తన సృష్టితాల మధ్య న్యాయంగా ధర్మంగా తీర్పు ఇచ్చిన తరువాత తీర్పు మైదానం కార్యక్రమాలన్నీ పూర్తవుతాయి. దైవదూతలు, స్వర్గవాసులు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటారు. ఆయన్ను స్తుతిస్తారు. (తైసీరుర్రహ్మాన్)

# సూరహ్ అల్ మూమిన్ పరిచయం

ఈ సూరాకు మోమిన్, గాఫిర్, అత్తూల్ మొదలైన పేర్లు ఉన్నాయి. ఇబ్నె అబ్బాస్, హసన్, అతా ఇక్రమ మరియు జాబిర్ మొదలైనవారి ప్రకారం ఈ సూరా మక్కాలో అవతరించబడింది. సూరహ్ మోమిన్‌లో 185 వాక్యాలు, 9 రుకూలు ఉన్నాయి. సందేశ ప్రచారం కారణంగా, ఏకదైవారాధన, బహుదైవారాధనల చర్చల వల్ల ప్రవక్త (స), ఆయన అనుచరులు హింసలకు, దౌర్జన్యాలకు, అల్లర్లకు గురవుతున్న కాలంలో, బ్రతికి బట్టకట్టడమే కష్టమైన కాలంలో ఈ సూరా అవతరించింది. వలసపోయే ఆదేశం గురించి వెనుకటి సూరాల్లో కూడా సూచించడం జరిగింది.

ఇప్పుడు ఈ సూరాలో, ఇక ముందు సూరాల్లో పరిస్థితులు క్రమంగా స్పష్టమవుతూ కనిపిస్తాయి. ప్రవక్త (స) కొరకు, ముస్లిముల కొరకు అల్లాహ్ వాగ్దానం, సహాయం కూడా విశదమవుతూ ఉంటాయి. సత్యధర్మం కారణంగా కష్టాలకు, అల్లర్లకు, హింసలకు గురవుతున్న ముస్లిములను ప్రోత్సహించడం జరిగింది. వారిని ఓదార్చటం జరిగింది. అదే విధంగా ఈ సందేశ ప్రచారం పట్ల సానుభూతి ఉండి కూడా కొన్ని కారణాలవల్ల దీని సహాయం కోసం మైదానంలోకి రాని వారినీ ఉపదేశించడం జరిగింది. "కారణాలను ప్రక్కనబెట్టి సత్య వచన అభ్యున్నతికి సిద్ధంకమ్మని, కృషి చేయమని, అల్లాహ్ (త) వారికి తప్పకుండా సహాయసహకారాలు అందిస్తాడని హితబోధ చేయబడింది.

**1-22 వాక్యాల అనువాదం:**

*అనంత కృపాశీలుడు అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో*

1 హా.మీమ్. ఈ గ్రంథం అల్లాహ్ తరఫునుండి అవతరించబడింది. ఆయన మహాశక్తిమంతుడు, మహాజ్ఞాని, 2 పాపాలను క్షమించేవాడూ, పశ్చాత్తాపాన్ని అంగీకరించేవాడూను; కఠినంగా శిక్షించేవాడూ, ఘనంగా కరుణించే వాడూను. ఆయన తప్ప ఆరాధ్య దైవం మరెవ్వడూ లేడు. 3 అందరూ ఆయన వైపునకే మరల

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

حٰمٓ ۝١ تَنْزِيْلُ الْكِتٰبِ مِنَ اللّٰهِ الْعَزِيْزِ الْعَلِيْمِ ۝٢
غَافِرِ الذَّنْۢبِ وَقَابِلِ التَّوْبِ شَدِيْدِ الْعِقَابِ ذِي
الطَّوْلِ لَآ اِلٰهَ اِلَّا هُوَ اِلَيْهِ الْمَصِيْرُ ۝٣ مَا يُجَادِلُ
فِيْٓ اٰيٰتِ اللّٰهِ اِلَّا الَّذِيْنَ كَفَرُوْا فَلَا يَغْرُرْكَ تَقَلُّبُهُمْ

వలసి ఉన్నది. 4 ఒక్క అవిశ్వాసులు తప్ప మరెవ్వరూ అల్లాహ్ వాక్యాలను గురించి వివాదపడరు. కావున ప్రపంచదేశాలలోని వారు అట్టహాసంగా తిరగటాన్ని చూసి మీరు మోసానికి గురి కాకూడదు. 5 వారికి పూర్వం నూహ్ జాతి కూడ తిరస్క రించింది. దాని తరువాత ఎన్నో ఇతర వర్గాలు కూడ ఇలాగే ప్రవర్తిం చాయి. ప్రతి జాతీ తన ప్రవక్తను హాని తలపెట్టుం దుకు అతనిపై విరుచుకుపడింది. వారందరూ కలిసి అసత్యాన్ని ఆయుధంగా చేసుకొని సత్యాన్ని ఓడించ టానికి ప్రయత్నించారు. కాని చివరకు నేను వారిని పట్టుకున్నాను. చూడండి, నా శిక్ష ఎంత కఠినంగా ఉందో. 6 అదే విధంగా అవిశ్వాసానికి పాల్పడిన వారం దరినీ గురించి, వారు నరకంలో ప్రవేశిస్తారని నీ ప్రభువు చేసిన తీర్పు కూడా నెరవేరింది. 7 అల్లాహ్ సింహాస నాన్ని మోసే దైవదూతలూ, ఆ సింహాసనం చుట్టూ ఉండే దైవదూతలూ, అందర్శూ తమ ప్రభువును స్తుతిస్తూ, ఆయన పవిత్రతను కొనియాడు తున్నారు. వారు ఆయనను విశ్వసిస్తున్నారు, విశ్వసించే వారిని క్షమించు అని ప్రార్థనలు చేస్తున్నారు. వారు ఇలా అంటారు, "ప్రభూ! నీవు నీ కారుణ్యంతో, నీ జ్ఞానంతో ప్రతి వస్తువుపై వ్యాపించి ఉన్నావు. కనుక పశ్చాత్తా పంతో నీ వైపునకు మరలినవారినీ, నీ మార్గాన్ని అనుస రించిన వారిని క్షమించు. వారిని నరక శిక్ష నుండి కాపాడు. 8 ప్రభూ! ఇంకా, వారిని శాశ్వతంగా ఉండే స్వర్గవనాలలో ప్రవేశింపజెయ్యి; వాటిని గురించి వారికి నీవు వాగ్దానం చేసి ఉన్నావు. వారి తల్లిదండ్రులలో, వారి భార్యలలో, వారి సంతానంలో సజ్జనులైన వారిని కూడ వారితోపాటే అక్కడకు చేర్చు. నిస్సందేహంగా నీవు మహాశక్తి సంపన్నుడవు, మహావివేకవంతు డవూను. 9 వారిని చెడుల నుండి కాపాడు. ప్రళయ దినం నాడు నీవు చెడుల నుండి కాపాడే వాడిని నీవు ఎంతో కరుణించావన్నమాట. ఇదే గొప్ప సాఫల్యం. 10 అవిశ్వాసానికి పాల్పడిన వారిని తీర్పుదినం నాడు పిలిచి, "ఈనాడు మీకు మీ పట్ల ఎంత తీవ్రమైన కోపం వచ్చిందో, మిమ్మల్ని విశ్వాసం వైపునకు పిలువగా, మీరు నిరాకరించిననాడు అల్లాహ్‌కు మీ పట్ల అంత కంటే అధికంగానే కోపం వచ్చింది" అని అనటం జరుగు తుంది. 11 వారు ఇలా అంటారు: "ప్రభూ! నిజంగానే నీవు మాకు రెండుసార్లు మరణాన్నీ, రెండుసార్లు జీవి తాన్నీ ప్రసాదించావు. ఇప్పుడు మేము మా తప్పులను ఒప్పుకుంటున్నాము. కనుక ఇక్కడినుండి బయటపడే

فِي الْبِلَادِ ۝ كَذَّبَتْ قَبْلَهُمْ قَوْمُ نُوحٍ وَالْأَحْزَابُ مِنْ
بَعْدِهِمْ ۖ وَهَمَّتْ كُلُّ أُمَّةٍ بِرَسُولِهِمْ لِيَأْخُذُوهُ ۖ وَ
جَادَلُوا بِالْبَاطِلِ لِيُدْحِضُوا بِهِ الْحَقَّ فَأَخَذْتُهُمْ ۖ فَكَيْفَ
كَانَ عِقَابِ ۝ وَكَذَٰلِكَ حَقَّتْ كَلِمَتُ رَبِّكَ عَلَى
الَّذِينَ كَفَرُوا أَنَّهُمْ أَصْحَابُ النَّارِ ۝ الَّذِينَ يَحْمِلُونَ
الْعَرْشَ وَمَنْ حَوْلَهُ يُسَبِّحُونَ بِحَمْدِ رَبِّهِمْ وَيُؤْمِنُونَ
بِهِ وَيَسْتَغْفِرُونَ لِلَّذِينَ آمَنُوا ۖ رَبَّنَا وَسِعْتَ كُلَّ شَيْءٍ
رَحْمَةً وَعِلْمًا فَاغْفِرْ لِلَّذِينَ تَابُوا وَاتَّبَعُوا سَبِيلَكَ
وَقِهِمْ عَذَابَ الْجَحِيمِ ۝ رَبَّنَا وَأَدْخِلْهُمْ جَنَّاتِ عَدْنٍ
الَّتِي وَعَدْتَهُمْ وَمَنْ صَلَحَ مِنْ آبَائِهِمْ وَأَزْوَاجِهِمْ وَ
ذُرِّيَّاتِهِمْ ۚ إِنَّكَ أَنْتَ الْعَزِيزُ الْحَكِيمُ ۝ وَقِهِمُ السَّيِّئَاتِ ۚ
وَمَنْ تَقِ السَّيِّئَاتِ يَوْمَئِذٍ فَقَدْ رَحِمْتَهُ ۚ وَذَٰلِكَ هُوَ
الْفَوْزُ الْعَظِيمُ ۝ إِنَّ الَّذِينَ كَفَرُوا يُنَادَوْنَ لَمَقْتُ اللَّهِ
أَكْبَرُ مِنْ مَقْتِكُمْ أَنْفُسَكُمْ إِذْ تُدْعَوْنَ إِلَى الْإِيمَانِ
فَتَكْفُرُونَ ۝ قَالُوا رَبَّنَا أَمَتَّنَا اثْنَتَيْنِ وَأَحْيَيْتَنَا
اثْنَتَيْنِ فَاعْتَرَفْنَا بِذُنُوبِنَا فَهَلْ إِلَىٰ خُرُوجٍ مِنْ
سَبِيلٍ ۝ ذَٰلِكُمْ بِأَنَّهُ إِذَا دُعِيَ اللَّهُ وَحْدَهُ كَفَرْتُمْ ۖ وَإِنْ

మార్గం కూడా ఏదైనా ఉందా?" వారికి సమాధానం ఇలా ఇవ్వబడుతుంది: 12 "మీరు గురియైన ఈ దుస్థితికి కారణం ఏమిటంటే, ఒకే ఒక దేవుడు అయిన అల్లాహ్ వైపునకు మాత్రమే పిలిచినప్పుడు, మీరు విశ్వసించ కుండా తిరస్కరించేవారు. ఇతరులను ఆయనకు సమానులుగా చేసినప్పుడు, మీరు వెంటనే విశ్వసించే వారు. ఇప్పుడు తీర్పు, మహనీయుడూ, మహోన్నతుడూ అయిన అల్లాహ్ చేతులలోనే ఉంది." 13 ఆయనే మీకు తన సూచలను చూపిస్తాడు, ఆకాశం నుండి మీ కొరకు ఆహారాన్ని అవతరింపజేస్తాడు. కాని కేవలం అల్లాహ్ వైపునకు మరలే మనిషి మాత్రమే గుణపాఠం నేర్చుకుంటాడు. 14 కనుక ప్రజలారా! అల్లాహ్‌ను మాత్రమే వేడుకోండి, మీ ధర్మాన్ని ఆయనకై ప్రత్యేకించు కొని, మీరు చేసే ఈ పని అవిశ్వాసులకు ఎంత అయి ష్టంగా ఉన్నాసరే. 15 ఆయన మహోన్నతమైన స్థానాలు కలవాడు, విశ్వసామ్రాజ్యానికి అధిపతి. తన దాసులలో తనకు ఇష్టమైన వారిపై తన ఆజ్ఞ ప్రకారం ఆత్మను అవతరింప జేస్తాడు; అతను సమావేశ దినం గురించి హెచ్చరించే టందుకు తెరలు తొలగిపోయి అందరూ బయటకు వచ్చిన రోజున, వారికి సంబంధించిన విషయమేదీ అల్లాహ్‌కు రహస్యంగా ఉండదు. 16 ఆ రోజున బహిరంగంగా ఇలా అడగటం జరుగుతుంది: "ఈనాడు విశ్వసామ్రాజ్యాధి పత్యం ఎవరిది?" అని. విశ్వం మొత్తం ఒకేసారి ఇలా అంటుంది: "అది ఒకే దేవుడూ, సర్వాధిక్యం కలవాడూ అయిన అల్లాహ్‌ది" అని. 17 "ఈనాడు ప్రతి ప్రాణికీ అది సంపాదించిన దాని ప్రకారమే ప్రతిఫలం ఇవ్వబడుతుంది. ఈనాడు ఎవరికీ ఎలాంటి అన్యాయమూ జరగదు. అల్లాహ్ మిక్కిలి వేగంగా లెక్క తీసుకుంటాడు. 18 ఓ ప్రవక్తా! దగ్గర పడిన ఆ రోజును గురించి వారికి భయపెట్టు. అప్పుడు గుండెలు గొంతులకు అడ్డంపడుతూ ఉంటాయి. ప్రజలు దుఃఖాన్ని దిగమ్రింగుతూ మౌనంగా నిలబడి ఉంటారు. దుర్మార్గులకు మిత్రుడు గానీ, సిఫారసు చేసేవాడు గానీ ఎవ్వడూ ఉండడు. 19 అల్లాహ్, దొంగ చూపులను సైతం ఎరుగును. హృద యాలు దాచి ఉంచిన రహస్యాలు సైతం ఆయనకు తెలుసు. 20 అల్లాహ్ కచ్చితంగా, న్యాయంగా తీర్పు చేస్తాడు. ఇక అల్లాహ్‌ను వదలిపెట్టి, వేడుకునేవారి విషయం, వారు ఏ విషయం గురించీ తీర్పు చెప్పగలిగే వారు కారు. నిస్సందేహంగా అల్లాహ్ మాత్రమే అన్నీ వినేవాడు, అన్నీ చూచేవాడూను. 21 వారు భూమిలో

يُشْرَكْ بِهٖ تُؤْمِنُوْا ۭ فَالْحُكْمُ لِلّٰهِ الْعَلِيِّ الْكَبِيْرِ ﴿١٢﴾ هُوَ
الَّذِيْ يُرِيْكُمْ اٰيٰتِهٖ وَيُنَزِّلُ لَكُمْ مِّنَ السَّمَاۗءِ رِزْقًا ۭ
وَمَا يَتَذَكَّرُ اِلَّا مَنْ يُّنِيْبُ ﴿١٣﴾ فَادْعُوا اللّٰهَ مُخْلِصِيْنَ
لَهُ الدِّيْنَ وَلَوْ كَرِهَ الْكٰفِرُوْنَ ﴿١٤﴾ رَفِيْعُ الدَّرَجٰتِ
ذُو الْعَرْشِ ۚ يُلْقِي الرُّوْحَ مِنْ اَمْرِهٖ عَلٰي مَنْ يَّشَاۗءُ مِنْ
عِبَادِهٖ لِيُنْذِرَ يَوْمَ التَّلَاقِ ﴿١٥﴾ يَوْمَ هُمْ بٰرِزُوْنَ ۚ
لَا يَخْفٰى عَلَي اللّٰهِ مِنْهُمْ شَيْءٌ ۭ لِمَنِ الْمُلْكُ الْيَوْمَ ۭ
لِلّٰهِ الْوَاحِدِ الْقَهَّارِ ﴿١٦﴾ اَلْيَوْمَ تُجْزٰى كُلُّ نَفْسٍۢ بِمَا
كَسَبَتْ ۭ لَا ظُلْمَ الْيَوْمَ ۭ اِنَّ اللّٰهَ سَرِيْعُ الْحِسَابِ ﴿١٧﴾
وَاَنْذِرْهُمْ يَوْمَ الْاٰزِفَةِ اِذِ الْقُلُوْبُ لَدَى الْحَنَاجِرِ
كٰظِمِيْنَ ۥ مَا لِلظّٰلِمِيْنَ مِنْ حَمِيْمٍ وَّلَا شَفِيْعٍ
يُّطَاعُ ﴿١٨﴾ يَعْلَمُ خَاۗىِٕنَةَ الْاَعْيُنِ وَمَا تُخْفِي الصُّدُوْرُ ﴿١٩﴾
وَاللّٰهُ يَقْضِيْ بِالْحَقِّ ۭ وَالَّذِيْنَ يَدْعُوْنَ مِنْ دُوْنِهٖ
لَا يَقْضُوْنَ بِشَيْءٍ ۭ اِنَّ اللّٰهَ هُوَ السَّمِيْعُ الْبَصِيْرُ ﴿٢٠﴾
اَوَلَمْ يَسِيْرُوْا فِي الْاَرْضِ فَيَنْظُرُوْا كَيْفَ كَانَ عَاقِبَةُ
الَّذِيْنَ كَانُوْا مِنْ قَبْلِهِمْ ۭ كَانُوْا هُمْ اَشَدَّ مِنْهُمْ قُوَّةً وَّ
اٰثَارًا فِي الْاَرْضِ فَاَخَذَهُمُ اللّٰهُ بِذُنُوْبِهِمْ ۭ وَمَا كَانَ
لَهُمْ مِّنَ اللّٰهِ مِنْ وَّاقٍ ﴿٢١﴾ ذٰلِكَ بِاَنَّهُمْ كَانَتْ تَّاْتِيْهِمْ

ఎన్నడూ తిరగలేదా, వారికి పూర్వం గతించిన ప్రజల ముగింపు ఎలా జరిగిందో వారికి కనిపించేందుకు? వారు వీరికంటే ఎక్కువ బలవంతులు, వీరికి మించిన గొప్ప గుర్తులను భూమిపై వదలివెళ్ళారు. కాని అల్లాహ్ వారి పాపాలకుగాను వారిని పట్టుకున్నాడు. అల్లాహ్ పట్టునుండి వారిని రక్షించేవాడెవడూ లేకపోయాడు. 22 వారి ముగింపు ఇలా ఎందుకు జరిగిందంటే, వారి వద్దకు వారి ప్రవక్తలు స్పష్టమైన సూచనలు తీసుకుని వచ్చారు; కాని వారు విశ్వసించకుండా వాటిని తిరస్కరించారు. చివరకు అల్లాహ్ వారిని పట్టుకున్నాడు. నిశ్చయంగా ఆయన అత్యంత శక్తిమంతుడూ, శిక్షించటంలో కఠినుడూను.

رُسُلُهُمْ بِالْبَيِّنٰتِ فَكَفَرُوْا فَاَخَذَهُمُ اللّٰهُ ؕ اِنَّهٗ قَوِيٌّ
شَدِيْدُ الْعِقَابِ ﴿۲۲﴾ وَلَقَدْ اَرْسَلْنَا مُوْسٰى بِاٰيٰتِنَا وَ

### వాక్యాల సంబంధం:

ఈ వాక్యాల్లో ఖుర్‌ఆన్ అల్లాహ్ గ్రంథమని, అల్లాహ్ (త) అన్నిటిపై ఆధిక్యతగల వాడని, సర్వశక్తివంతుడని, అందరికీ ఆయన వద్దకే పోవలసి ఉందని, అందరినీ విచారించేవాడు అల్లాహ్‌యే అని, అదే విధంగా అల్లాహ్ కరుణించేవాడని, శిక్షించేవాడని పేర్కొనడం జరిగింది. ఎవరికీ దేవీదేవతల వద్దకు, అల్లాహ్ ప్రియభక్తుల వద్దకు వెళ్ళడంగానీ, విచారించడంగానీ జరుగదు. వారు ఎవరికీ శిక్షించనూలేరు. స్వర్గం ప్రసాదించనూలేరు.

ఇప్పుడు ఈ వాక్యాల్లో చాలా మంది ప్రజలు దైవదూతలు తమను గురించి సిఫారసు చేస్తారని, అల్లాహ్ తప్ప ఇతరులు సిఫారసు చేస్తారని నిర్భయులై పాపకార్యాలు చేస్తూ, సత్యాన్ని తిరస్కరిస్తున్నారు. పరలోకం పట్ల, తీర్పుదిన విచారణ పట్ల ఏమరుపాటుకు గురై ఉన్నారు. అయితే దైవదూతలు దైవద్రోహుల కొరకు అవిశ్వాసుల కొరకు సిఫారసు చేయరనే సంగతి వీరు తెలుసుకోవాలి. దైవదూతలు కేవలం విశ్వాసుల కొరకే సిఫారసు చేస్తారు. ప్రపంచంలో ఏ జాతి దైవాన్ని, దైవప్రవక్తలను, దైవగ్రంథాలను తిరస్కరించిందో ఆ జాతి దైవశిక్షకు గురి అయ్యిందని చారిత్రక సాక్ష్యాధారాలు ఉన్నాయి. అప్పుడు వారి విగ్రహాలుగాని, ఆరాధ్యులుగానీ వారిని రక్షించలేకపోయాయి. ఇంకా మీరు కూడా వెనుకటి జాతుల్లా ప్రవర్తిస్తే మీకూ అదే గతి పడుతుందని ఖురైష్ ప్రజలను హెచ్చరించటం జరిగింది.

### 1-22 వాక్యాల వ్యాఖ్యానం:

1- హమీమ్ అంటే ఇవి విడి అక్షరాలు. వీటి అర్థాలు, పరమార్థాలు ఒక్క అల్లాహ్‌కే తెలుసు. అయితే అల్లాహ్ (త) వీటిని పేర్కొన్న ప్రతిచోట వీటి తరువాత ఖుర్‌ఆన్ అల్లాహ్ గ్రంథమని అల్లాహ్ తరపు నుండి అవతరించబడిందని గుర్తుచేయబడింది. మరో విధంగా చూస్తే ఇది అరబ్బులకు సవాలు వంటిది. ఎందుకంటే ఈ అక్షరాలను ఉపయోగించే మీరు పరస్పరం మాట్లాడుకుంటారు. అంతేకాక భాషలన్నిటిలో అరబీ భాష చాలా గొప్పదని కూడా వాదిస్తారు. ఒకవేళ ఇది మానవుడు రచించిన గ్రంథమే అయితే మీరూ ఇలాంటి గ్రంథాన్ని ఎందుకు రచించలేరు? తెలిసిన విషయం ఏమిటంటే ఇది అల్లాహ్ గ్రంథం. దీన్ని అల్లాహ్ (త) తన ప్రవక్తపై అవతరింపజేశాడు. (తైసీరుర్రహ్మాన్)

2, 3 సర్వశక్తివంతుడు, సర్వ ఆధిక్యతలు గల వాడిని ఎవరూ ఏమి చేయలేరు. సర్వజ్ఞాని అంటే ఏ విషయమూ అతనికి తెలియకుండా ఉండదు. అది ఎక్కడున్నా, ఎంత అంధకారంలో ఉన్నాసరే. పాపాలన్నిటినీ

క్షమించేవాడు, ఇంకా భవిష్యత్తులో జరిగే పొరపాట్లను పశ్చాత్తాపం ద్వారా మన్నించేవాడు. చివరికి అవిశ్వాసులు, విగ్రహారాధకులైనాసరే పశ్చాత్తాపం చెందితే అల్లాహ్ (త) వారిని కూడా క్షమించే విశాల హృదయం గలవాడు.

4 ఈ తగాదాలు అంటే సత్యాసత్యాల సంగ్రామం. అంటే సత్యాన్ని తిరస్కరించే, అవమానపరిచే ప్రయత్నం. అయితే ప్రజల అనుమానాలను, అపార్థాలను, సందేహాలను పరిష్కరించమని, తీర్చమని పండితులకు నొక్కి చెప్పబడింది. (అహ్సనుల్ బయాన్)

5,6 ఖురైష్ అవిశ్వాసులకు ముందు కూడా నూహ్‌జాతి వారి తరువాత ఆద్, సమూద్, ఇబ్రాహీమ్, లూత్, మద్‌యన్‌వారు, ఫిర్ఔన్ ప్రజలు తమ ప్రవక్తలను తిరస్కరించారు. వీరిలో ప్రతి ఒక్కరు కూడా తమ ప్రవక్తను చంపడానికి ప్రయత్నించారు. అసత్యం ద్వారా సత్యాన్ని నివారించాలని కుట్రలుపన్నారు. అప్పుడు అల్లాహ్ (త) వీరిలో ప్రతి ఒక్కరినీ శిక్షకు గురిచేసి సంహరించాడు. దైవశిక్ష చాలా కఠినంగా విపరీతంగా వ్యధాభరితంగా ఉంటుంది. అదే విధంగా ఖురైష్ అవిశ్వాసులకు కూడా దైవశిక్ష తప్పనిసరి అయింది. వారి నివాస స్థలం నరకంగా నిర్ధారించబడింది. (తైసీరుర్రహ్మాన్)

7 సింహాసనాన్ని ఎత్తుకొని ఉన్న దైవదూతల గురించి, సింహాసనం చుట్టూవున్న దైవదూతల గురించి ప్రస్తావించబడింది. వీరందరూ ఎల్లప్పుడూ అల్లాహ్‌ను ప్రార్థిస్తూ, స్తుతిస్తూ ఉంటారు. అంటే అల్లాహ్ (త) ఎటువంటి లోపాలు చెడుగులు, కొరతలు లేనివాడని, ఇంకా పరిపూర్ణ సద్గుణాలు కలిగి ఉన్నవాడని, ఇంకా అన్ని రకాల గొప్పతనాలు, స్తోత్రాలు, పొగడ్తలు, ప్రశంసలు మొదలైనవన్నీ అల్లాహ్‌కే చెందుతాయని వారు మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నారు. అల్లాహ్ (త) ముందు ఈ సన్నిహిత దైవదూతలకు ఎటువంటి స్థానమూ లేదు. ఈ దైవదూతలే ముస్లిముల కొరకు, విశ్వాసుల కొరకు ప్రార్థిస్తూ ఉంటారు. ఈ విశ్వాసులు అల్లాహ్ గోచరఅగోచరాలను విశ్వసిస్తారు. అల్లాహ్‌ను క్షమాపణ వేడుకుంటూ ఉంటారు. అదే విధంగా ఒక ముస్లిం మరో ముస్లిం కొరకు అల్లాహ్‌ను ప్రార్థిస్తూ దానిపై ఆమీన్ అని అంటూ ఉంటారు. ఇంకా నీకూ ఇటువంటి లాభమే చేకూరుగాక అని అంటూ ఉంటారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

9 అంటే పరలోకంలో నరక శిక్ష నుండి విముక్తి పొంది స్వర్గంలో ప్రవేశించటం. ఇదే అన్నిటికంటే గొప్ప సాఫల్యం. ఈ వాక్యాల్లో విశ్వాసుల కొరకు రెండు గొప్ప శుభవార్తలు ఇవ్వబడ్డాయి. ఒకటి దైవదూతలు వీరి కొరకు ప్రార్థిస్తారు. రెండవది విశ్వాసుల కుటుంబాలన్ని స్వర్గంలో కలుసుకుంటాయి.
(అహ్సనుల్ బయాన్)

11 వ్యాఖ్యానకర్తల ప్రకారం రెండు చావుల్లో మొదటి చావు తండ్రి వెన్నెముక వద్ద ఉన్న వీర్య బిందువు. రెండవ చావు అంటే మానవుడు జీవితానంతరం పరలోకంలోనికి ప్రవేశించేది. అంటే మరణం దీని తరువాత మనిషి సమాధిలో ఖననం చేయబడతాడు. అదే విధంగా రెండు జీవితాల్లోని మొదటి జీవితం ఈ ప్రాపంచిక జీవితం. ఇది జననం నుండి ప్రారంభమై మరణంతో ముగుస్తుంది. రెండవ జీవితం తీర్పుదినం ఆనాడు సమాధుల నుండి తిరిగి లేపబడినప్పుడు ప్రారంభమవుతుంది. ఈ రెండు జీవన్మరణాల గురించి సూరే బఖరలో కూడా ప్రస్తావించటం జరిగింది. (అహ్సనుల్ బయాన్)

18 ఈ వాక్యంలో అతి దగ్గరలో ఉన్న తీర్పుదినం నుండి తన జాతిని హెచ్చరించమని అల్లాహ్ (త) తన ప్రవక్తను ఆదేశించాడు. ఫలితంగా వారు బహుదైవారాధనను, పాపకార్యాలను విసర్జించి తీర్పు దినం నాటి శిక్ష నుండి తప్పించుకోగలరు. ఆ రోజు ప్రజల హృదయాల్లో అమిత భయం చోటు చేసుకుంటుంది. తాము చేసిన పాప కార్యాలను, అవిధేయతలను గుర్తు చేసుకొని వణికిపోతూ ఉంటారు. మౌనం అందరినీ ఆవరించి ఉంటుంది. బహుదైవారాధనకు, అకృత్యాలకు, నీచకార్యాలకు పాల్పడినవారి కొరకు ఆ రోజు వారి బంధువులు గాని, స్నేహితులుగాని సిఫారసు చేయరు. వారిని నిరాశ అలుముకొని ఉంటుంది. (తైసీరుర్రహ్మాన్)

19 అంటే అల్లాహ్ జ్ఞానం సమస్త వస్తువులను, సృష్టితాలను ఆవరించి ఉంది. ఏ వస్తువు ఆయనకు మరగులేదు. చివరికి చూపుల ద్రోహాలను, హృదయాల రహస్యాలను కూడా ఎరిగినవాడు. అందువల్ల ప్రజలు ఆయన అవిధేయతకు దూరంగా ఉండాలి. దైవభీతి, సత్కార్యాల మార్గాన్ని అవలంభించాలి. చూపుల ద్రోహం అంటే ఇబ్నె అబ్బాస్ (ర) ప్రకారం ఒక వ్యక్తి పరాయి ఇంట్లోకి వెళతాడు. అక్కడ ఉన్న అందమైన స్త్రీని రహస్యంగా చూస్తాడు. ప్రజల్లో మాత్రం తన చూపులను క్రిందికి వాల్చి ఉంచుతాడు. కాని అల్లాహ్‌కు ఇదంతా తెలిసిపోయింది. అంతేకాక ఆ వ్యక్తి ఆ స్త్రీ యొక్క మర్మాంగాన్ని కూడా చూసి ఉంటే ఎంత బాగుండేది అని నిరాశ చెందుతాడు. (తైసీరుర్రహ్మాన్)

21,22 ఈ వాక్యంలో ఓ ప్రవక్తా మిమ్మల్ని తిరస్కరిస్తున్నవారు భూమిపై సంచరించలేదా? తిరస్కరించిన వెనుకటి జాతులను అల్లాహ్ (త) ఎలా శిక్షించాడో తెలిసిపోతుంది. వాస్తవంగా వారు వీరికంటే చాలా బలవంతులు. వారు ఎంత పటిష్టమైన, సుందరమైన భవనాలు వదలి వెళ్ళారంటే వీరు వారికి దేనిలోనూ సమానులుకాలేరు. వారి వద్దకు అల్లాహ్ ప్రవక్తలు స్పష్టమైన ఆదేశాలు, సాక్ష్యాధాలు తీసుకొని వచ్చారు. కాని వీరు వారిని ధిక్కరించారు. చివరికి అల్లాహ్ వారిని నాశనం చేశాడు అని పేర్కొన్న తరువాత అల్లాహ్ సర్వశక్తివంతుడని, కఠినంగా విచారించేవాడని పేర్కొనడం జరిగింది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

**23-46 వాక్యాల అనువాదం:**

23 మేము మూసాను ఫిర్ఔన్, హామాన్, ఖారూన్‌ల వద్దకు మా సూచనలతో, స్పష్టమైన నియమాధికారంతో పంపాము. 24 కాని వారు, "ఇతడు మాంత్రికుడు, అసత్య వాది" అని అన్నారు. 25 తరువాత అతను మా వద్ద నుండి సత్యాన్ని వారి ముందుకు తీసుకు రాగా, వారు ఇలా అన్నారు, "విశ్వసించి ఇతనితో చేరి పోయినవారందరి కొడుకులనూ చంపడి, వారి కూతుళ్లను వదలి పెట్టండి." కాని అవిశ్వాసుల పన్నాగం విఫలమే అయింది. 26 ఒక రోజు ఫిర్ఔన్ తన సభికులతో ఇలా అన్నాడు, 'నన్ను వదలండి, నేను ఈ మూసాను చంపివేస్తాను. ఇతడు తన ప్రభువును పిలుచుకోనివ్వండి. ఇతడు మీ మతాన్ని మార్చి వేస్తాడేమో అని, లేదా దేశంలో సంక్షోభాన్ని రేకెత్తిస్తాడేమో అని నేను భయపడుతున్నాను." 27 మూసా ఇలా అన్నాడు, "నేను తీర్పుదినంను విశ్వసించని ప్రతి దురహంకారి బారి నుండి కాపాడు అని నా ప్రభువూ, మీ ప్రభువూ శరణుకోరాను." 28 ఈ సందర్భంగా, తన విశ్వాసాన్ని గుప్తంగా ఉంచిన ఫిర్ఔన్ జాతికి చెందిన ఒక విశ్వాసి ఇలా అన్నాడు: "మీరు ఒక వ్యక్తిని కేవలం అతడు, 'నా ప్రభువు అల్లాహ్' అని అన్నంత మాత్రాన్నే చంపేస్తారా? వాస్తవానికి అతను మీ ప్రభువు వద్ద నుండి మీ వద్దకు స్పష్టమైన సూచనలు తీసుకు వచ్చాడు. ఒకవేళ అతను అబద్ధాలు చెప్పేవాడే అయితే, అతని అబద్ధం స్వయంగా అతని మీదనే తిరిగి పడు తుంది. కాని ఒకవేళ అతను నిజమే చెబుతున్నట్లయితే,

سُلْطٰنٍ مُّبِيْنٍ ﴿٢٣﴾ اِلٰى فِرْعَوْنَ وَهَامٰنَ وَقَارُوْنَ فَقَالُوْا
سٰحِرٌ كَذَّابٌ ﴿٢٤﴾ فَلَمَّا جَآءَهُمْ بِالْحَقِّ مِنْ عِنْدِنَا قَالُوا
اقْتُلُوْٓا اَبْنَآءَ الَّذِيْنَ اٰمَنُوْا مَعَهٗ وَاسْتَحْيُوْا نِسَآءَهُمْ
وَمَا كَيْدُ الْكٰفِرِيْنَ اِلَّا فِيْ ضَلٰلٍ ﴿٢٥﴾ وَقَالَ فِرْعَوْنُ
ذَرُوْنِيْٓ اَقْتُلْ مُوْسٰى وَلْيَدْعُ رَبَّهٗ ۚ اِنِّيْٓ اَخَافُ اَنْ
يُّبَدِّلَ دِيْنَكُمْ اَوْ اَنْ يُّظْهِرَ فِي الْاَرْضِ الْفَسَادَ ﴿٢٦﴾
وَقَالَ مُوْسٰٓى اِنِّيْ عُذْتُ بِرَبِّيْ وَرَبِّكُمْ مِّنْ كُلِّ مُتَكَبِّرٍ
لَّا يُؤْمِنُ بِيَوْمِ الْحِسَابِ ﴿٢٧﴾ وَقَالَ رَجُلٌ مُّؤْمِنٌ ۖ
مِّنْ اٰلِ فِرْعَوْنَ يَكْتُمُ اِيْمَانَهٗٓ اَتَقْتُلُوْنَ رَجُلًا اَنْ
يَّقُوْلَ رَبِّيَ اللّٰهُ وَقَدْ جَآءَكُمْ بِالْبَيِّنٰتِ مِنْ رَّبِّكُمْ ۗ
وَاِنْ يَّكُ كَاذِبًا فَعَلَيْهِ كَذِبُهٗ ۚ وَاِنْ يَّكُ صَادِقًا
يُّصِبْكُمْ بَعْضُ الَّذِيْ يَعِدُكُمْ ۗ اِنَّ اللّٰهَ لَا يَهْدِيْ مَنْ
هُوَ مُسْرِفٌ كَذَّابٌ ﴿٢٨﴾ يٰقَوْمِ لَكُمُ الْمُلْكُ الْيَوْمَ
ظٰهِرِيْنَ فِي الْاَرْضِ ۫ فَمَنْ يَّنْصُرُنَا مِنْۢ بَاْسِ اللّٰهِ

అతను మిమ్మల్ని భయపెడుతున్న భయంకరమైన పరిణామాలలో కొన్ని అయినా మీ మీదకు తప్పకుండా వచ్చిపడతాయి. హద్దులను అతిక్రమించే, అసత్యాలు పలికే ఏ వ్యక్తికీ అల్లాహ్ సన్మార్గం చూపడు. 29 నా జాతి ప్రజలారా! మీకు ఈనాడు రాజ్యాధి కారం ఉంది. భూమిపై మీరు ప్రాబల్యం వహించి ఉన్నారు. కాని ఒకవేళ దైవశిక్ష మనపైకి వచ్చిపడితే, అప్పుడు మనకు సహాయం చేయగల వాడెవడైనా ఉన్నాడా? ఫిర్ఔన్ ఇలా అన్నాడు, "నాకు సముచితంగా తోచిన సలహానే నేను మీకు ఇస్తున్నాను. సక్రమమైన మార్గం వైపునకే నేను మిమ్మల్ని నడుపుతున్నాను." 30 విశ్వసించిన ఆ వ్యక్తి ఇలా అన్నాడు, "నా జాతి ప్రజలారా! పూర్వం అనేక జన సమూహాలకు దాపురించిన దినమే, మీకూ దాపురిస్తుందేమో అని నేను భయపడుతున్నాను. 31 నూహ్‌జాతి, ఆద్‌జాతి, సమూద్ జాతులకూ వారి తరువాత వచ్చిన జాతులకూ దాపురించిన దినం. తన దాసులకు అన్యాయం చేయాలనే ఉద్దేశ్యం అల్లాహ్‌కు ఎంతమాత్రం లేదు. 32 నా జాతి ప్రజలారా! మీరు రోదించే దినమేదైనా మీపైకి వచ్చిపడుతుందేమో అని నేను భయపడుతున్నాను. 33 అప్పుడు మీరు ఒకరి నొకరు పిలుచుకుంటారు, పరుగెత్తుతూ తిరుగుతూ ఉంటారు. కాని ఆ సమయంలో అల్లాహ్ నుండి మిమ్మల్ని రక్షించే వాడెవడూ ఉండడు. నిజం ఏమిటంటే, అల్లాహ్ మార్గం తప్పించిన వాడికి మళ్లీ మార్గం చూపేవాడెవడూ ఉండడు. 34 పూర్వం యూసుఫ్ మీ వద్దకు స్పష్టమైన ప్రమాణాలను తీసుకు వచ్చాడు. కాని మీరు అతను తెచ్చిన బోధను గురించి అనుమానానికే గురిఅయ్యారు. తరువాత అతను మరణించినప్పుడు మీరు, 'ఇక అతని తరువాత అల్లాహ్ మరొకప్రవక్తను పంపడు' అని అన్నారు. ఇదే విధంగా అల్లాహ్, హద్దులను అతిక్రమించేవారినీ, శంకితులనూ, తమ వద్దకు ఏ ధ్రువపత్రమూ, ఏ ఆధారమూ రాకపోయినా అల్లాహ్ వాక్యాల విష యంలో వాదించేవారినీ మార్గభ్రష్టత్వానికి గురిచేస్తాడు. 35 వారి ఈ వైఖరి అల్లాహ్ దృష్టిలో, విశ్వాసుల దృష్టిలో మిక్కిలి గర్హనీయమైనది. ఇలాగే అల్లాహ్, దురహం కారీ, నిరంకుశుడూ అయిన ప్రతీ వ్యక్తి హృదయానికి ముద్రవేస్తాడు. 36 ఫిర్ఔన్ ఇలా అన్నాడు, 'హామాన్! నా కోసం ఒక ఎత్తయిన కట్టడాన్ని నిర్మించు, నేను మార్గాల వరకు - 37 ఆకాశాలకు వెళ్ళే మార్గాల వరకు చేరగలిగేందుకు, మూసా దేవుణ్ణి తొంగి చూసేందుకు.

إِنْ جَآءَنَا ۚ قَالَ فِرْعَوْنُ مَآ أُرِيكُمْ إِلَّا مَآ أَرَىٰ وَمَآ
أَهْدِيكُمْ إِلَّا سَبِيلَ الرَّشَادِ ۝٢٩ وَقَالَ الَّذِىٓ ءَامَنَ يَٰقَوْمِ
إِنِّىٓ أَخَافُ عَلَيْكُم مِّثْلَ يَوْمِ الْأَحْزَابِ ۝٣٠ مِثْلَ دَأْبِ
قَوْمِ نُوحٍ وَعَادٍ وَثَمُودَ وَالَّذِينَ مِنۢ بَعْدِهِمْ ۚ وَمَا
اللَّهُ يُرِيدُ ظُلْمًا لِّلْعِبَادِ ۝٣١ وَيَٰقَوْمِ إِنِّىٓ أَخَافُ عَلَيْكُمْ
يَوْمَ التَّنَادِ ۝٣٢ يَوْمَ تُوَلُّونَ مُدْبِرِينَ مَا لَكُم مِّنَ اللَّهِ
مِنْ عَاصِمٍ ۗ وَمَن يُضْلِلِ اللَّهُ فَمَا لَهُۥ مِنْ هَادٍ ۝٣٣
وَلَقَدْ جَآءَكُمْ يُوسُفُ مِن قَبْلُ بِالْبَيِّنَٰتِ فَمَا زِلْتُمْ
فِى شَكٍّ مِّمَّا جَآءَكُم بِهِۦ ۖ حَتَّىٰٓ إِذَا هَلَكَ قُلْتُمْ لَن
يَبْعَثَ اللَّهُ مِنۢ بَعْدِهِۦ رَسُولًا ۚ كَذَٰلِكَ يُضِلُّ اللَّهُ
مَنْ هُوَ مُسْرِفٌ مُّرْتَابٌ ۝٣٤ الَّذِينَ يُجَٰدِلُونَ فِىٓ
ءَايَٰتِ اللَّهِ بِغَيْرِ سُلْطَٰنٍ أَتَىٰهُمْ ۖ كَبُرَ مَقْتًا عِندَ اللَّهِ وَ
عِندَ الَّذِينَ ءَامَنُوا ۚ كَذَٰلِكَ يَطْبَعُ اللَّهُ عَلَىٰ كُلِّ قَلْبِ
مُتَكَبِّرٍ جَبَّارٍ ۝٣٥ وَقَالَ فِرْعَوْنُ يَٰهَٰمَٰنُ ابْنِ لِى
صَرْحًا لَّعَلِّىٓ أَبْلُغُ الْأَسْبَٰبَ ۝٣٦ أَسْبَٰبَ السَّمَٰوَٰتِ
فَأَطَّلِعَ إِلَىٰٓ إِلَٰهِ مُوسَىٰ وَإِنِّى لَأَظُنُّهُۥ كَٰذِبًا ۚ وَكَذَٰلِكَ
زُيِّنَ لِفِرْعَوْنَ سُوٓءُ عَمَلِهِۦ وَصُدَّ عَنِ السَّبِيلِ ۚ وَمَا
كَيْدُ فِرْعَوْنَ إِلَّا فِى تَبَابٍ ۝٣٧ وَقَالَ الَّذِىٓ ءَامَنَ

నాకు ఈ మూసా అసత్యవాదిగా కనిపిస్తు న్నాడు. ఈ విధంగా ఫిర్‌ఔన్‌కు అతడి దుష్కార్యం మనో హరమై నదిగా చేయబడింది. అతడు సత్యమార్గం వైపునకు రాకుండా ఆపబడ్డాడు. ఫిర్‌ఔన్ పన్నాగమంతా స్వయంగా అతని వినాశనానికే వినియోగపడింది. 38 విశ్వసించిన ఆ వ్యక్తి ఇంకా ఇలా అన్నాడు, “నా జాతి ప్రజలారా! నా మాట వినండి, నేను మీకు సరైన మార్గాన్ని చూపిస్తాను. 39 నా జాతీయులారా! ఈ ప్రాపంచిక జీవితం తాత్కాలికం, శాశ్వత నివాసం పరలోకమే. 40 చెడు చేసినవాడికి, అతడు చేసినంత చెడుకు మాత్రమే ప్రతిఫలం లభిస్తుంది. మంచి పనులు చేసిన వ్యక్తి, పురుషుడైనా స్త్రీ అయినా, విశ్వాసి అయితే, అటువంటి వారందరూ స్వర్గంలో ప్రవేశిస్తారు. అక్కడ వారికి అపరిమితమైన జీవన సామగ్రి ఇవ్వబడు తుంది. 41 నా జాతీయులారా! ఇదేమీ అన్యాయం! నేను మిమ్మల్ని ముక్తివైపునకు పిలుస్తున్నాము. మీరేమో నన్ను అగ్నివైపునకు పిలుస్తున్నారు. 42 నేను అల్లాహ్‌ను తిరస్కరించాలనీ, నేను ఎరుగని శక్తులను ఆయనకు భాగస్వాములుగా నిలబెట్టాలనీ మీరు నాకు పిలుపు ఇస్తున్నారు. నిజానికి నేను మిమ్మల్ని సర్వశక్తి సంపన్నుడూ, క్షమాశీలుడూ అయిన అల్లాహ్ వైపునకు పిలుస్తున్నాను. 43 కాదు, సత్యం ఇదే, దీనికి భిన్నంగా జరగటానికి వీల్లేదు: మీరు నన్ను ఎవరివైపునకు పిలుస్తు న్నారో, వారి వైపునకు పిలుపు అనేది ఇహ లోకంలోనూ లేదు, పరలోకంలోనూ లేదు. మనమంద రమూ అల్లాహ్ వద్దకే మరలిపోవలసి ఉంది. హద్దులు మీరేగారే అగ్నిలోకి పోయేవారు. 44 ఈనాడు నేను చెప్పేదాన్ని మీరు జ్ఞాపకం చేయనున్న సమయం త్వరలోనే రాబోతోంది. నా వ్యవహారాన్ని నేను అల్లాహ్‌కు అప్పగిస్తున్నాను. ఆయన తన దాసులను కనిపెట్టుకుని ఉంటాడు. 45 చివరకు ఆ విశ్వాసికి వ్యతిరేకంగా వారు, పన్నిన అన్ని కుయుక్తుల నుండి అల్లాహ్ రక్షించాడు. ఫిర్‌ఔన్ అనుచరులే ఒక భయంకరమైన శిక్షలో చిక్కుకున్నారు. 46 వారు ఉదయం సాయంత్రం నరకాగ్ని ముందు ఉంచ బడుతూ ఉంటారు. ప్రళయ గడియవచ్చినప్పుడు, ‘ఫిర్‌ఔన్ ప్రజలను తీవ్రమైన శిక్షలోకి ప్రవేశింప జెయ్యండి’ అని ఆజ్ఞాపించబడుతుంది.

يٰقَوْمِ اتَّبِعُوْنِ اَهْدِكُمْ سَبِيْلَ الرَّشَادِ ﴿٣٨﴾ يٰقَوْمِ اِنَّمَا
هٰذِهِ الْحَيٰوةُ الدُّنْيَا مَتَاعٌ وَّ اِنَّ الْاٰخِرَةَ هِيَ دَارُ
الْقَرَارِ ﴿٣٩﴾ مَنْ عَمِلَ سَيِّئَةً فَلَا يُجْزٰٓى اِلَّا مِثْلَهَا
وَمَنْ عَمِلَ صَالِحًا مِّنْ ذَكَرٍ اَوْ اُنْثٰى وَ هُوَ مُؤْمِنٌ
فَاُولٰٓئِكَ يَدْخُلُوْنَ الْجَنَّةَ يُرْزَقُوْنَ فِيْهَا بِغَيْرِ
حِسَابٍ ﴿٤٠﴾ وَيٰقَوْمِ مَا لِيْٓ اَدْعُوْكُمْ اِلَى النَّجٰوةِ وَ
تَدْعُوْنَنِيْٓ اِلَى النَّارِ ﴿٤١﴾ تَدْعُوْنَنِيْ لِاَكْفُرَ بِاللّٰهِ وَ
اُشْرِكَ بِهٖ مَا لَيْسَ لِيْ بِهٖ عِلْمٌ وَّاَنَا اَدْعُوْكُمْ اِلَى
الْعَزِيْزِ الْغَفَّارِ ﴿٤٢﴾ لَا جَرَمَ اَنَّمَا تَدْعُوْنَنِيْٓ اِلَيْهِ
لَيْسَ لَهٗ دَعْوَةٌ فِي الدُّنْيَا وَلَا فِي الْاٰخِرَةِ وَاَنَّ
مَرَدَّنَآ اِلَى اللّٰهِ وَاَنَّ الْمُسْرِفِيْنَ هُمْ اَصْحٰبُ النَّارِ ﴿٤٣﴾
فَسَتَذْكُرُوْنَ مَآ اَقُوْلُ لَكُمْ وَاُفَوِّضُ اَمْرِيْٓ اِلَى اللّٰهِ
اِنَّ اللّٰهَ بَصِيْرٌ بِالْعِبَادِ ﴿٤٤﴾ فَوَقٰىهُ اللّٰهُ سَيِّاٰتِ مَا
مَكَرُوْا وَحَاقَ بِاٰلِ فِرْعَوْنَ سُوْٓءُ الْعَذَابِ ﴿٤٥﴾
اَلنَّارُ يُعْرَضُوْنَ عَلَيْهَا غُدُوًّا وَّعَشِيًّا وَيَوْمَ تَقُوْمُ
السَّاعَةُ اَدْخِلُوْٓا اٰلَ فِرْعَوْنَ اَشَدَّ الْعَذَابِ ﴿٤٦﴾ وَ
اِذْ يَتَحَاجُّوْنَ فِي النَّارِ فَيَقُوْلُ الضُّعَفٰٓؤُا لِلَّذِيْنَ
اسْتَكْبَرُوْٓا اِنَّا كُنَّا لَكُمْ تَبَعًا فَهَلْ اَنْتُمْ مُّغْنُوْنَ

వాక్యాల సంబంధం:

వెనుకటి వాక్యాల్లో ఏకదైవారాధనను, అల్లాహ్ ప్రవక్తలను తిరస్కరించిన జాతులు అల్లాహ్ ఆగ్రహానికి, శిక్షకు గురయ్యాయని పేర్కొనడం జరిగింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో ఓ ఖురైష్ ప్రజలారా! ఫిర్‌ఔన్ బలగాల్లో, బలంలో, ధనంలో, మీకంటే ఎన్నో రెట్లు బలవంతుడు. అయినా అల్లాహ్ ప్రవక్త మూసా (అ)ను తిరస్కరించి నందువల్ల వాడిపై అల్లాహ్ శిక్ష విరుచుకుపడింది. వాటిలో ఏవీ వాడికి పనికిరాలేదు అని హెచ్చరించటం జరిగింది. ఈ వాక్యాల్లో ప్రవక్త ముహమ్మద్ (స)కు, ఆయన అనుచరులకు ఇలా శుభవార్త ఇవ్వబడింది. "ఓ ముస్లిములారా! మీరు ఈ పరీక్షల్లో సహన స్థైర్యాలను పాటించండి. ఇంకా సత్యసందేశ ప్రచారం చేయండి. అల్లాహ్ సహాయం వల్ల మీరే సాఫల్యం పొందుతారు. అవిశ్వాసులు, విగ్రహారాధకులు తప్పకుండా వైఫల్యానికి గురవుతారు."

**23-46 వాక్యాల వ్యాఖ్యానం:**

23, 24 సూచనలు అంటే చిహ్నాలు, నిదర్శనాలు. వీటిని గురించి ముందే ప్రస్తావించటం జరిగింది. లేదా చేతికర్ర, చేతి వెలుగు మొదలైనవి స్పష్టమైన సూచనలు. సుల్తానుమ్ముబిన్ అంటే తిరుగులేని నిదర్శనాలు. ఫిర్‌ఔన్ ఈజిప్టులో ఉండే ఒక ఖిబ్తీరాజు. పరమ కిరాతకుడు, అత్యాచారి, నేనే దైవాన్ని అని వాదించేవాడు. వాడు మూసా (అ) జాతి బనీ ఇస్రాయీల్ ప్రజలను బానిసలుగా హింసించేవాడు. వారిని అనేక విధాలుగా హింసా దౌర్జన్యాలకు గురిచేసేవాడు. వీడిని గురించి ఖుర్‌ఆన్‌లో అనేకచోట్ల వివరంగా ప్రస్తావించటం జరిగింది. హామాన్ ఫిర్‌ఔన్ యొక్క ప్రత్యేక మంత్రి, ప్రత్యేక సలహాదారుడు. ఖారూన్ తన కాలంలో అందరికంటే గొప్ప ధనవంతుడు. అదే విధంగా వెనుకటి జాతుల్లా మూసా (అ)ను తిరస్కరించాడు. అంతేకాక మాంత్రికుడని, అసత్యవాది అని నిందలు వేశాడు. వీరిని గురించి అల్లాహ్ (త) సూరే జారియాత్‌లో ఇలా పేర్కొన్నాడు: "వీరికంటే ముందు తరాల వారు కూడా వారి వద్దకు పంపబడిన ప్రతి ప్రవక్తను మాంత్రికుడని, పిచ్చివాడని తిరస్కరించారు. వీరు దీన్ని గురించి ఒకర్నొకరు తెలిపి ఉన్నారా? ఎంతమాత్రం కాదు. వీరందరూ ధిక్కారులే. (అహ్‌సనుల్ బయాన్)

25 ఒక బిడ్డ వల్ల నీ సామ్రాజ్యపతనం సంభవిస్తుందని జ్యోతిష్కులు ఫిర్‌ఔన్‌ను హెచ్చరించారు. అలా జరక్కుండా ఫిర్‌ఔన్ చాలా ప్రయత్నాలు చేస్తుండేవాడు. రెండవసారి మూసా (అ)ను అగౌరవపరచటానికి అవమానపరచటానికి ఇలా ఆదేశించాడు. దీనివల్ల బనీ ఇస్రాయీల్ మూసా (అ)ను తమకు అశుభంగా, భారంగా భావిస్తారని అనుకున్నాడు. (అహ్‌సనుల్ బయాన్)

28 ఖుర్‌ఆన్ వాక్యాల ప్రకారం ఫిర్‌ఔన్ జాతిలోని ఒక వ్యక్తి రహస్యంగా మూసా (అ)ను విశ్వసించేవాడు. వ్యాఖ్యానకర్తల ప్రకారం అతడు ఫిర్‌ఔన్ చిన్నాన్న కొడుకు. అతని పేరు షమ్‌ఆన్. ఫిర్‌ఔన్ మూసా (అ)ను చంపే ప్రయత్నం గురించి ప్రస్తావించినప్పుడు, అతడు ధైర్యంచేసి, 'ఒక వ్యక్తి కేవలం ఆరాధ్యుడు ఒక్కడే అన్నందుకా? మీరు 'అతన్ని చంపాలని ప్రయత్నిస్తున్నారు. దానికి సంబంధించిన మీరు తిరస్కరించలేని సాక్ష్యాధారాలన్ని అతడు మీ ముందు పెట్టాడు. ఒకవేళ ఆ వ్యక్తి అసత్యం పలికితే దాని పాపం అతన్నే చుట్టుకుంటుంది. అల్లాహ్ అతన్ని ఉభయలోకాల్లోనూ శిక్షిస్తాడు. ఒకవేళ అతడు సత్యవంతుడే అయితే అతడు మిమ్మల్ని హెచ్చరిస్తున్న దానికి మీరు తప్పకుండా గురవుతారు. ఎందుకంటే అల్లాహ్ (త) హద్దులను అతిక్రమించేవాడన్నా, అసత్యాలు పలికేవాడన్నా ఇష్టపడడు అని సలహా ఇచ్చాడు. (తైసీరుర్రహ్మాన్)

30, 31 ఆ విశ్వాసి తన జాతి ప్రజలను అనేక విధాలుగా బోధించాడు. అల్లాహ్ శిక్షల పట్ల వెనుకటి జాతుల్లా మీ పరిస్థితి కాకూడదని హెచ్చరించాడు. నూహ్, ఆద్, సమూద్ జాతులు దైవప్రవక్తల తిరస్కారానికి

పాల్పడి దైవశిక్షలకు గురయ్యారు. శిక్షలను తొలగించి వారిని ఎవరూ రక్షించలేకపోయారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

32 యౌముత్తనాద్ అంటే తీర్పుదినం. ఒక హదీసులో "ప్రళయం సంభవించినప్పుడు భూమి విపరీతంగా కంపిస్తుంది. బ్రద్దలౌతూ ఉంటుంది. ప్రజలు అటూఇటూ పరిగెత్తుతూ ఉంటారు. ఇంకా పరస్పరం ఇలా అరుస్తూ ఉంటారు; "ఓ మానవులారా! ఓ జిన్నులారా! ఒకవేళ మీకు శక్తి ఉంటే తప్పించుకొని పారిపోండి. అంటే పారిపోవటం మీకు సాధ్యం కానిపని అని అర్థం. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

36 ఇందులో ఫిర్ఔన్ అహంకారాన్ని, ధిక్కారాన్ని పేర్కొనటం జరిగింది. ఫిర్ఔన్ తన మంత్రిని ఒక ఎత్తయిన భవనం నిర్మించమని ఆదేశించాడు. దానిపై ఎక్కి ఆకాశ ద్వారాలను చేరుకోడానికి. అస్బాబ్ అంటే ద్వారాలు, మార్గాలు అని అర్థం. (అహ్సనుల్ బయాన్)

42 అజీజ్ అంటే అవిశ్వాసులతో ప్రతీకారం తీర్చుకొని, వారిని శిక్షించేవాడు. గఫ్ఫార్ అంటే విశ్వాసుల అపరాధాలను, తప్పులను క్షమించి, వారి పొరపాట్లను కప్పిపుచ్చేవాడు. అయితే ఎవరి ఆరాధనకు మీరు నన్ను పిలుస్తున్నారో వారు శక్తిహీనులు, నిమిత్త మాత్రులు. సృష్టితాలు. అవి వినలేవు, సమాధానం ఇవ్వలేవు. ఎవరికీ లాభం కాని, నష్టంగాని చేకూర్చలేవు. (అహ్సనుల్ బయాన్)

45 అల్లాహ్ (త) మొదట ఆ సందేశహరుని ఫిర్ఔన్, వాడి ప్రజల నుండి రక్షించాడు. రెండవసారి ఫిర్ఔన్, వాడి జాతి వారు సముద్రంలో మునిగిపోతున్నప్పుడు విశ్వాసులను మాత్రం రక్షించుకున్నాడు. ఫిర్ఔన్ను వాడి జాతివారిని కఠినమైన దైవశిక్ష చుట్టుముట్టింది. ఇహలోకంలో వారు ఘోరమైన, నీచమైన అవమానానికి గురిచేయబడ్డారు. అంతేకాక సమాధిలో, బర్జఖ్లో ఎల్లప్పుడు వారి ఆత్మలను అగ్నిశిక్షకు గురచేయడం జరుగుతుంది. అంతేకాక తీర్పుదినం నాడు ఫిర్ఔన్ను, వాడి ప్రజలను వ్యధాభరితమైన, కఠినశిక్షకు గురిచేయమని అల్లాహ్(త) నరక దూతలను ఆదేశిస్తాడు.

సుయూతీ కిర్మానీ పుస్తకం 'అల్ అజాయిబ్' ఆధారంగా ఈ వాక్యం సమాధి శిక్షల గురించి అన్నిటికంటే గొప్ప సాక్ష్యం అని పేర్కొన్నారు. ఎందుకంటే ఇందులో ఆత్మలను శిక్షించటం, ప్రళయానికి ముందుగా పేర్కొనటం జరిగింది. సమాధి శిక్ష ప్రవక్త (స) ప్రామాణిక హదీసుల ద్వారా కూడా ధృవీకరించడం జరిగింది. ఆయిషహ్ (ర) ఇలా అన్నారు; "ప్రవక్త (స) ఇలా హెచ్చరించారు: "గుర్తుంచుకోండి! మిమ్మల్ని సమాధుల్లో పరీక్షించటం జరుగుతుంది. (ముస్లిమ్, అహ్మద్). ఆయిషహ్ (ర) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "సమాధి శిక్ష వాస్తవమైనది. (బుఖారి). అంతేకాక 'ప్రవక్త (స) ప్రతి నమాజ్ తరువాత సమాధి శిక్ష నుండి శరణుకోరేవారు' అని ఆయిషహ్ (ర) తెలిపారు. (తైసీరుర్రహ్మాన్)

---

**47-66 వాక్యాల అనువాదం:**

عَنَّا نَصِيبًا مِّنَ النَّارِ ﴿٤٧﴾ قَالَ الَّذِينَ اسْتَكْبَرُوا إِنَّا
كُلٌّ فِيهَا إِنَّ اللَّهَ قَدْ حَكَمَ بَيْنَ الْعِبَادِ ﴿٤٨﴾ وَقَالَ
الَّذِينَ فِي النَّارِ لِخَزَنَةِ جَهَنَّمَ ادْعُوا رَبَّكُمْ يُخَفِّفْ
عَنَّا يَوْمًا مِّنَ الْعَذَابِ ﴿٤٩﴾ قَالُوا أَوَلَمْ تَكُ تَأْتِيكُمْ
رُسُلُكُم بِالْبَيِّنَاتِ ۖ قَالُوا بَلَىٰ ۚ قَالُوا فَادْعُوا ۗ وَمَا

47 ఇంకా, వారు నరకంలో పరస్పరం కలహించే సందర్భం గురించి ఆలోచించు. ప్రపంచంలో బలహీనులుగా ఉన్నవారు, పెద్ద మనుషులుగా చెలామణి అయ్యేవారితో ఇలా అంటారు, "మేము మిమ్మల్ని అనుసరిస్తూ ఉండే వారము. ఇప్పుడు మీరు ఇక్కడ నరకాగ్ని బాధనుండి కొంతైనా మమ్మల్ని కాపాడతారా?" 48 ఆ పెద్ద మనుషులు ఇలా సమాధానం ఇస్తారు, "ఇక్కడ మనమందరం ఒకే స్థితిలో ఉన్నాము. దాసుల మధ్య అల్లాహ్ తీర్పు ఇచ్చి వేశాడు." 49 తరువాత అగ్నిలో పడి ఉన్నవారు నరక భటులతో, "మా శిక్షను

కనీసం ఒక్కరోజైనా తగ్గించమని మీరు మీ ప్రభువును ప్రార్థించండి" అని అర్థిస్తారు. 50 భటులు ఇలా అడుగుతారు, "మీ వద్దకు దైవప్రవక్తలు స్పష్టమైన సూచనలు తీసుకుని రాలేదా?" అప్పుడు వారు, "అవును, వచ్చారు" అని అంటారు. నరకభటులు, 'అలా అయితే, మీరే ప్రార్థించండి; సత్య తిరస్కారుల ప్రార్థన నిరర్థకమే అవుతుంది" అని అంటారు. 51 నిశ్చయంగా మేము మా ప్రవక్తలకూ, విశ్వాసులకూ ఇహలోక జీవితంలో కూడా తప్పకుండా సహాయం చేస్తాము; సాక్షులు నిలబడే రోజున కూడా సహాయం చేస్తాము. 52 ఆ రోజున దుర్మార్గులకు వారి సాకులు ఏమాత్రం ఉపయోగపడుదు. వారి మీద శాపం విరుచుకుపడుతుంది. అతి నికృష్టమైన నివాసం వారి వాటాగా లభిస్తుంది. చూడండి, 53 చివరకు మేము మూసాకు దారి చూపాము. బుద్ధివివేకాలు కల వారికి మార్గదర్శకత్వం, హితోపదేశం అయిన గ్రంథానికి ఇస్రాయీల్ ప్రజలను వారసులుగా చేశాము. 54 కనుక ఓ ప్రవక్తా! సహనం వహించు. అల్లాహ్ వాగ్దానం సత్యం. నీ తప్పులకు క్షమాభిక్షవేడుకో. ఉదయం, సాయంత్రం నీ ప్రభువును స్తుతిస్తూ, ఆయన పరిశుద్ధతను కొనియాడు. 55 తమ వద్దకు ఏ అధికారపత్రమూ రాకుండానే అల్లాహ్ వాక్యాల విషయంలో వాదులాడే వారి హృదయాలు గర్వంతో నిండిపోయాయి. కాని తాము గర్వపడుతూ ఉన్నంత గొప్పతనానికి వారు చేరుకోలేదు. కనుక అల్లాహ్ శరణు వేడుకో; ఆయన అన్నీ చూస్తాడు, అన్ని వింటాడు. 57 మానవుణ్ణి సృష్టించటం కంటే ఆకాశాలనూ, భూమినీ సృష్టించటం నిశ్చయంగా ఎంతో గొప్ప పని. కాని అనేకులు ఎరుగరు. 58 కళ్ళు లేనివాడూ, కళ్ళు ఉన్నవాడూ సమానులు కాలేరు. విశ్వసించి సత్కార్యాలు చేసేవారూ, దుర్వర్తనులూ సరిసమానం కావటం అనేది ఎంతమాత్రం జరగదు. కాని మీరు చాలా తక్కువగానే అర్థం చేసు కుంటారు. 59 నిశ్చయంగా ప్రళయ గడియ తప్పకుండా వస్తుంది. అది వచ్చే విషయం గురించి ఏమాత్రం సందేహం లేదు. కాని చాలా మంది విశ్వసించరు. 60 నీ ప్రభువు ఇలా అంటున్నాడు, 'నన్ను ప్రార్థించండి, నేను మీ ప్రార్థనలను అంగీకరిస్తాను. గర్వానికి లోనై నా ఆరాధనకు విముఖులయ్యేవారు తప్పని సరిగా అవమానానికీ, పరాభవానికి గురి అయి నరకంలో ప్రవేశిస్తారు.' 61 మీరు విశ్రాంతి తీసుకోవటానికి మీ కొరకు రాత్రిని సృష్టించిన వాడూ, పగలును వెలుగుతో నింపినవాడూ

دُعٰٓؤُا الْكٰفِرِيْنَ اِلَّا فِيْ ضَلٰلٍ ﴿۵۰﴾ اِنَّا لَنَنْصُرُ رُسُلَنَا وَ
الَّذِيْنَ اٰمَنُوْا فِي الْحَيٰوةِ الدُّنْيَا وَيَوْمَ يَقُوْمُ الْاَشْهَادُ ﴿۵۱﴾
يَوْمَ لَا يَنْفَعُ الظّٰلِمِيْنَ مَعْذِرَتُهُمْ وَلَهُمُ اللَّعْنَةُ
وَلَهُمْ سُوْٓءُ الدَّارِ ﴿۵۲﴾ وَلَقَدْ اٰتَيْنَا مُوْسَى الْهُدٰى
وَاَوْرَثْنَا بَنِيْٓ اِسْرَآءِيْلَ الْكِتٰبَ ﴿۵۳﴾ هُدًى وَّ
ذِكْرٰى لِاُولِي الْاَلْبَابِ ﴿۵۴﴾ فَاصْبِرْ اِنَّ وَعْدَ اللّٰهِ حَقٌّ
وَّاسْتَغْفِرْ لِذَنْۢبِكَ وَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ بِالْعَشِيِّ وَ
الْاِبْكَارِ ﴿۵۵﴾ اِنَّ الَّذِيْنَ يُجَادِلُوْنَ فِيْٓ اٰيٰتِ اللّٰهِ بِغَيْرِ
سُلْطٰنٍ اَتٰىهُمْ ۙ اِنْ فِيْ صُدُوْرِهِمْ اِلَّا كِبْرٌ مَّا هُمْ
بِبَالِغِيْهِ ۚ فَاسْتَعِذْ بِاللّٰهِ ۭ اِنَّهٗ هُوَ السَّمِيْعُ الْبَصِيْرُ ﴿۵۶﴾
لَخَلْقُ السَّمٰوٰتِ وَالْاَرْضِ اَكْبَرُ مِنْ خَلْقِ النَّاسِ وَ
لٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُوْنَ ﴿۵۷﴾ وَمَا يَسْتَوِي الْاَعْمٰى
وَالْبَصِيْرُ ۙ وَالَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ وَلَا
الْمُسِيْٓءُ ۭ قَلِيْلًا مَّا تَتَذَكَّرُوْنَ ﴿۵۸﴾ اِنَّ السَّاعَةَ لَاٰتِيَةٌ
لَّا رَيْبَ فِيْهَا وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا يُؤْمِنُوْنَ ﴿۵۹﴾
وَقَالَ رَبُّكُمُ ادْعُوْنِيْٓ اَسْتَجِبْ لَكُمْ ۭ اِنَّ الَّذِيْنَ
يَسْتَكْبِرُوْنَ عَنْ عِبَادَتِيْ سَيَدْخُلُوْنَ جَهَنَّمَ دٰخِرِيْنَ ﴿۶۰﴾
اَللّٰهُ الَّذِيْ جَعَلَ لَكُمُ الَّيْلَ لِتَسْكُنُوْا فِيْهِ وَالنَّهَارَ
مُبْصِرًا ۭ اِنَّ اللّٰهَ لَذُوْ فَضْلٍ عَلَى النَّاسِ وَلٰكِنَّ اَكْثَرَ
النَّاسِ لَا يَشْكُرُوْنَ ﴿۶۱﴾ ذٰلِكُمُ اللّٰهُ رَبُّكُمْ خَالِقُ كُلِّ

شَيْءٍ ۘ لَآ اِلٰهَ اِلَّا هُوَ ۚ فَاَنّٰى تُؤْفَكُوْنَ ﴿٦٢﴾ كَذٰلِكَ
يُؤْفَكُ الَّذِيْنَ كَانُوْا بِاٰيٰتِ اللّٰهِ يَجْحَدُوْنَ ﴿٦٣﴾ اَللّٰهُ
الَّذِيْ جَعَلَ لَكُمُ الْاَرْضَ قَرَارًا وَّالسَّمَآءَ بِنَآءً وَّ
صَوَّرَكُمْ فَاَحْسَنَ صُوَرَكُمْ وَرَزَقَكُمْ مِّنَ الطَّيِّبٰتِ ۭ
ذٰلِكُمُ اللّٰهُ رَبُّكُمْ ښ فَتَبٰرَكَ اللّٰهُ رَبُّ الْعٰلَمِيْنَ ﴿٦٤﴾ هُوَ
الْحَيُّ لَآ اِلٰهَ اِلَّا هُوَ فَادْعُوْهُ مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ ۭ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ﴿٦٥﴾ قُلْ اِنِّىْ نُهِيْتُ اَنْ اَعْبُدَ
الَّذِيْنَ تَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ لَمَّا جَاۗءَنِيَ الْبَيِّنٰتُ
مِنْ رَّبِّيْ ۡ وَاُمِرْتُ اَنْ اُسْلِمَ لِرَبِّ الْعٰلَمِيْنَ ﴿٦٦﴾ هُوَ
الَّذِيْ خَلَقَكُمْ مِّنْ تُرَابٍ ثُمَّ مِنْ نُّطْفَةٍ ثُمَّ مِنْ

అల్లాహ్‌యే కదా! వాస్తవానికి అల్లాహ్ ప్రజల పట్ల ఎంతో దయగల వాడు. కాని చాలా మంది కృతజ్ఞతలు చూపరు. 62 ఆ అల్లాహ్‌యే మీ ప్రభువు, ప్రతిదాన్నీ సృజించినవాడు. ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు. అలాంటప్పుడు మీరు ఎలా మార్గం తప్పి పోతున్నారు? 63 ఇదే విధంగా అల్లాహ్ వాక్యాలను తిరస్కరించేవారందరూ మార్గం నుంచి తప్పించబడుతూ వచ్చారు. 64 మీ కొరకు భూమిని నివాస స్థలంగా చేసినవాడూ, పైన ఆకాశాన్ని కప్పుగా నిర్మించినవాడూ, మీ రూపాన్ని తీర్చిదిద్దినవాడూ, దానిని ఎంతో చక్కగా మలచినవాడూ, మీకు పరిశుభ్రమైన పదార్థాలను ఆహారంగా ఇచ్చినవాడూ, అల్లాహ్‌యే కదా! ఆ అల్లాహ్‌యే మీ ప్రభువు. ఆ విశ్వ ప్రభువు అసంఖ్యాకమైన శుభాలు కలవాడు. 65 ఆయనే సజీవుడు. ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు ఎవ్వరూ లేడు. ఆయననే మీరు వేడుకోండి. మీ ధర్మాన్ని ఆయనకే ప్రత్యేకం చేయండి, సకల ప్రశంసలూ సర్వలోకాలకూ ప్రభువైన అల్లాహ్‌కే చెందు తాయి. 66 ఓ ప్రవక్తా! వారితో ఇలా అను: "అల్లాహ్‌ను కాదని మీరు వేడుకుంటున్న వారి ఆరాధన చేయకూడదని నన్ను వారించటం జరిగింది. నా ప్రభువు వైపు నుండి నా వద్దకు స్పష్టమైన సూచనలు వచ్చాయి. సకలలోకాల ప్రభువునకు విధేయత చూపాలని నేను ఆదేశించబడ్డాను.

**47-66 వాక్యాల వ్యాఖ్యానం:**

47 ఫిర్‌ఔన్, వాడి జాతివారందరూ నరకవాసులే. నరకంలో వీరందరూ పరస్పరం పోట్లాడుకుంటారు. సామాన్య ప్రజలు తమ నాయకులతో మేము మిమ్మల్నే అనుసరించేవారమని, మీరెలా చెప్తే అలా వినేవారమని ఇహలోకంలో మీరు మమ్మల్ని అవిశ్వాసానికి, అవిధేయతకు గురిచేశారని, ఈనాడు మీరు మా నుండి కొంతైనా శిక్షను తొలగించి మీరు భరించగలరా? మా శిక్షలో నుండి కొంత శిక్షను మీరు భరిస్తే మాకు కొంత శిక్ష తగ్గుతుంది అని నిందారోపణలు చేస్తూ ఉంటారు. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

51 అల్లాహ్ (త) అవిశ్వాసులకు వ్యతిరేకంగా ప్రవక్తలకూ, తన దాసులకు ఎల్లప్పుడూ సహాయం చేస్తూ ఉంటాడు. వారి ధర్మానికి ఆధిక్యతను ప్రసాదిస్తాడు. వారి వ్యతిరేకులను సంహారాలకు, పట్టుబడులకు ఇంకా ఇతర ఇహలోక శిక్షలకు గురిచేస్తాడు. అంతేకాక తీర్పుదినం నాడు విశ్వాసుల కర్మలకు బదులుగా మంచి ప్రతిఫలాన్ని ప్రసాదిస్తానని వాగ్దానం చేసి ఉన్నాడు. అంటే స్వర్గంలో ప్రవేశింపజేస్తాడు. అనేక అనుగ్రహాలను, కానుకలను ప్రసాదిస్తాడు. ఇటు అవిశ్వాసులను తన కారుణ్యానికి దూరంచేసి, వారిని నరకంలో పడవేస్తాడు. (తైసీరుర్రహ్మాన్)

54 అంటే మార్గదర్శకత్వం ప్రసాదించేది హితబోధ చేసేది అంటే బుద్ధిమంతులు, వివేకవంతులు, జ్ఞానులు అని అర్థం. ఎందుకంటే వారే దైవగ్రంథాల ద్వారా లాభం పొందుతారు. సన్మార్గాన్ని, బోధనలను అనుసరిస్తారు.

ఇతరులు గాడిదల వంటివారు. ఎందుకంటే వీరి వీపులపై పుస్తకాల భారం ఉంటుంది. కాని పుస్తకాల్లో ఏముందో వారికి ఏమాత్రం తెలియదు. (అహ్సనుల్ బయాన్)

55 పాపాలు అంటే చిన్నచిన్న పొరపాట్లు. ఇవి మానవులకు సహజం. వీటిని కూడా అల్లాహ్ (త) సరిదిద్దడం జరుగుతుంది. లేదా క్షమాపణ కూడా ఒక విధంగా ఆరాధనే. అధిక పుణ్యం కోసం క్షమాపణ కోరమని ఆదేశించడం జరిగింది. అంటే అనుచర సంఘాన్ని ఎల్లప్పుడూ అల్లాహ్‌ను క్షమాపణ కోరుతూ ఉండమని సంబోధించడం జరిగింది. (అహ్సనుల్ బయాన్)

57 అంటే వారు దైవగ్రంథాలు, దైవాదేశాలు, సాక్ష్యాధారాలు లేకుండా చర్చలకు, వాదాలకు దిగుతున్నారు. ఇలా కేవలం అహంకారం వల్లనే చేస్తున్నారు. అసత్యాన్ని పటిష్టంగా, సత్యాన్ని బలహీనంగా చేయాలని ప్రయత్నిస్తున్నారు. కాని అది వారికి ఫలించదు. (అహ్సనుల్ బయాన్)

60 అల్లాహ్‌యే విశ్వప్రభువని నిరూపించబడిన తరువాత వారి శ్రేయాన్ని కోరుతూ అల్లాహ్ (త) తన ప్రవక్త (స) ద్వారా ఇలా హితోపదేశం చేస్తున్నాడు, "ఓ నా దాసులారా! మీరందరూ కేవలం నన్నే పిలవండి, నేనే మీ పిలుపులను ఆలకించి సమాధానం ఇవ్వగలను. ఇంకా మీ మొరలను ప్రార్థనలను స్వీకరించగలను." అబూహురైరహ్ (ర) ఉల్లేఖనం ప్రకారం, "ప్రవక్త (స) ఇలా ప్రవచించారు, "అల్లాహ్‌ను ప్రార్థించనివారి పట్ల అల్లాహ్ ఆగ్రహం వ్యక్తం చేస్తాడు." మరో ఉల్లేఖనంలో "అల్లాహ్‌ను ప్రార్థించని వారంటే అల్లాహ్ ఇష్టపడడు అని ఉంది." (తైసీరుర్రహ్మాన్)

64 అల్లాహ్‌యే మీకోసం భూమిని పాన్పుగా, నివాస యోగ్యంగా చేశాడు. దానిపైనే మీరు జీవిస్తున్నారు, నడుస్తున్నారు. తమ ఇష్ట ప్రకారం గడుపుతున్నారు. అల్లాహ్‌యే దానిపై కొండలను, పర్వతాలను మేకుల్లా నాటాడు, దానివల్ల మీకు హాని కలగకూడదని. ఆకాశాన్ని మీ కొరకు సురక్షితమైన కప్పుగా నిర్మించాడు. మీకు రకరకాల ముఖకవలికలను, రూపురేఖలను ప్రసాదించాడు. తినటానికి, త్రాగటానికి అనేకరకాల ఆహార పదార్థాలను, పానీయాలను ప్రసాదించాడు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

66 అంటే అల్లాహ్ (త) తనను తప్ప ఇతరులను అరధించరాదని హెచ్చరించాడు. అవి విగ్రహాలైనా, గోపురాలైనా, వృక్షాలైనా, జంతువులైనా, సమాధులలైనా, అన్నీ సృష్టితాలే. వీటి ఆరాధన నిషేధించబడినది. కేవలం అల్లాహ్‌నే ఆరాధించాలి. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

---

**67-85 వాక్యాల అనువాదం:**

67 ఆయనే మిమ్మల్ని మట్టితో సృజించాడు, ఆపై రేతస్సుతో, తరువాత నెత్తుటి ముద్దతో, ఆ పిదప ఆయన మిమ్మల్ని శిశువు రూపంలో బయటికి తీస్తాడు. తదనంతరం మీరు పూర్తి బలం పుంచుకునే వరకు మిమ్మల్ని పోషిస్తాడు. ఆ పిమ్మట మీరు వృద్ధాప్యానికి చేరుకునే వరకు, మిమ్మల్ని పెంచుతాడు. మీలో కొందరు ముందే పిలువబడతారు. మీరు మీ నిర్ణీత వ్యవధికి చేరి యదార్థం ఏమిటో అర్థం చేసుకోవాలని ఇదంతా తెలుపబడుతోంది. 68 ఆయనే జీవితాన్ని ఇస్తాడు, ఆయనే మరణాన్నీ ఇస్తాడు. ఆయనే ఏ విషయాన్ని గురించి నిర్ణయం చేసినా, అది అయిపోవాలని కేవలం ఒక ఆజ్ఞ జారీ చేస్తాడు, అంతే, అది అయిపోతుంది.

عَلَقَةٍ ثُمَّ يُخْرِجُكُمْ طِفْلًا ثُمَّ لِتَبْلُغُوٓا أَشُدَّكُمْ
ثُمَّ لِتَكُونُوا شُيُوخًا ۚ وَمِنكُم مَّن يُتَوَفَّىٰ مِن قَبْلُ
وَلِتَبْلُغُوٓا أَجَلًا مُّسَمًّى وَلَعَلَّكُمْ تَعْقِلُونَ ﴿٦٧﴾ هُوَ
الَّذِي يُحْيِي وَيُمِيتُ ۖ فَإِذَا قَضَىٰٓ أَمْرًا فَإِنَّمَا يَقُولُ
لَهُ كُن فَيَكُونُ ﴿٦٨﴾ أَلَمْ تَرَ إِلَى الَّذِينَ يُجَادِلُونَ

69 అల్లాహ్ వాక్యాలను గురించి వాదులాడే వారిని నీవు చూశావా. వారు ఎలా విముఖు లుగా చేయబడు తున్నారో. 70 ఈ గ్రంథాన్నీ, మేము మా ప్రవక్తలతో పంపిన అన్ని గ్రంథాలనూ తిరస్కరించేవారికి త్వరలోనే తెలిసిపోతుంది; 71 అప్పుడు వారి మెడలలో కంఠ పాశాలు ఉంటాయి, సంకెళ్ళు కూడా ఉంటాయి; వాటితో వారు కాగే నీటి వైపునకు ఈడ్చబడతారు, తరువాత నరకాగ్నిలోకి నెట్టబడతారు. 72 అప్పుడు వారిని ఇలా అడగటం జరుగుతుంది: "అల్లాహ్‌ను కాదని మీరు అల్లాహ్‌కు భాగస్వాములుగా నిలబెట్టిన దేవుళ్ళు ఇప్పుడు ఎక్కడున్నారు?" 73 వారు ఇలా సమాధానం చెబుతారు, "వారు మానుండి విడి పోయారు. దీనికి పూర్వం మేము అసలు దేనినీ ప్రార్థించేవారము కాదు." ఈ విధంగా అల్లాహ్ అవిశ్వాసులు ఎలా మార్గభ్రష్టులయిందీ రుజువు చేస్తాడు. 74 వారితో ఇలా అనబడుతుంది: "మీ ఈ ముగింపుకు కారణం మీరు భూమిలో అసత్యాన్ని అనుసరించి ఆనందిం చటమే, దానికి గర్వపడటమే. 75 ఇక వెళ్ళండి, నరక ద్వారాలలో ప్రవేశించండి, కలకాలం మీరు అక్కడనే ఉండవలసి ఉంది. అది దురహంకారుల నివాసం, బహు చెడ్డది." 76 కనుక ప్రవక్తా! సహనం వహించు. అల్లాహ్ వాగ్దానం సత్యమైనది. ఇప్పుడు నీ సమక్షంలోనే మేము వారిని భయ పెడుతూ వచ్చిన దుష్పరిణామాలను కొన్నింటినీ వారికి చూపినా లేదా నిన్ను ప్రపంచం నుండి పిలిపించు కున్నా, వారు తిరిగి రావలసింది మావైపునకే కదా." 78 ఓ ప్రవక్తా! నీకు పూర్వం మేము ఎంతో మంది ప్రవక్తలను పంపాము. వారిలో కొందరి పరిస్థి తులను గురించి మేము నీకు తెలిపాము. కొందరిని గురించి తెలుప లేదు. అల్లాహ్ అనుమతిలేకుండా ఏ సూచన నైనా స్వయంగా తెచ్చే శక్తి ఏ ప్రవక్తకూ లేదు. అల్లాహ్ ఆజ్ఞ వచ్చేసిన తరువాత, సత్యం ప్రకారం నిర్ణయం జరిగింది. అప్పుడు దుర్జనులు నష్టానికి గురి అయ్యారు. 79 అల్లాహ్‌యే మీ కొరకు ఈ పశువులను సృష్టిం చాడు. వాటిలో కొన్నిటిపై మీరు స్వారి చేస్తారు, కొన్నిటి మాంసం తింటారు. 80 వాటి వల్ల మీకు ఇంకా ఎన్నో లాభాలు ఉన్నాయి. మీరు ఎక్కడకు పోవాలలని కోరు కుంటే అక్కడకు మీరు పోవటానికి కూడా అవి ఉప యోగపడుతాయి. వాటిపైనా, పడవలపైనా మీరు ప్రయాణం చేస్తూ ఉంటారు. 81 అల్లాహ్ తన ఈ సూచనలను మీకు చూపుతున్నాడు. అసలు మీరు

فِيْٓ اٰيٰتِ اللّٰهِ ؕ اَنّٰى يُصْرَفُوْنَ ۛ الَّذِيْنَ كَذَّبُوْا
بِالْكِتٰبِ وَبِمَآ اَرْسَلْنَا بِهٖ رُسُلَنَا ۛ فَسَوْفَ يَعْلَمُوْنَ ۙ
اِذِ الْاَغْلٰلُ فِيْٓ اَعْنَاقِهِمْ وَالسَّلٰسِلُ ؕ يُسْحَبُوْنَ ۙ
فِي الْحَمِيْمِ ۙ ثُمَّ فِي النَّارِ يُسْجَرُوْنَ ۚ ثُمَّ قِيْلَ
لَهُمْ اَيْنَ مَا كُنْتُمْ تُشْرِكُوْنَ ۙ مِنْ دُوْنِ اللّٰهِ ؕ
قَالُوْا ضَلُّوْا عَنَّا بَلْ لَّمْ نَكُنْ نَّدْعُوْا مِنْ قَبْلُ شَيْــًٔا ؕ
كَذٰلِكَ يُضِلُّ اللّٰهُ الْكٰفِرِيْنَ ۝ ذٰلِكُمْ بِمَا كُنْتُمْ
تَفْرَحُوْنَ فِي الْاَرْضِ بِغَيْرِ الْحَقِّ وَبِمَا كُنْتُمْ
تَمْرَحُوْنَ ۚ اُدْخُلُوْٓا اَبْوَابَ جَهَنَّمَ خٰلِدِيْنَ
فِيْهَا ۚ فَبِئْسَ مَثْوَى الْمُتَكَبِّرِيْنَ ۝ فَاصْبِرْ
اِنَّ وَعْدَ اللّٰهِ حَقٌّ ۚ فَاِمَّا نُرِيَنَّكَ بَعْضَ الَّذِيْ
نَعِدُهُمْ اَوْ نَتَوَفَّيَنَّكَ فَاِلَيْنَا يُرْجَعُوْنَ ۝ وَ
لَقَدْ اَرْسَلْنَا رُسُلًا مِّنْ قَبْلِكَ مِنْهُمْ مَّنْ قَصَصْنَا
عَلَيْكَ وَمِنْهُمْ مَّنْ لَّمْ نَقْصُصْ عَلَيْكَ ؕ وَمَا كَانَ
لِرَسُوْلٍ اَنْ يَّاْتِيَ بِاٰيَةٍ اِلَّا بِاِذْنِ اللّٰهِ ۚ فَاِذَا جَآءَ
اَمْرُ اللّٰهِ قُضِيَ بِالْحَقِّ وَخَسِرَ هُنَالِكَ الْمُبْطِلُوْنَ ۝
اَللّٰهُ الَّذِيْ جَعَلَ لَكُمُ الْاَنْعَامَ لِتَرْكَبُوْا مِنْهَا وَ
مِنْهَا تَاْكُلُوْنَ ۝ وَلَكُمْ فِيْهَا مَنَافِعُ وَلِتَبْلُغُوْا
عَلَيْهَا حَاجَةً فِيْ صُدُوْرِكُمْ وَعَلَيْهَا وَعَلَى الْفُلْكِ
تُحْمَلُوْنَ ؕ وَيُرِيْكُمْ اٰيٰتِهٖ ۖ فَاَيَّ اٰيٰتِ اللّٰهِ
تُنْكِرُوْنَ ۝ اَفَلَمْ يَسِيْرُوْا فِي الْاَرْضِ فَيَنْظُرُوْا

كَيْفَ كَانَ عَاقِبَةُ الَّذِينَ مِن قَبْلِهِمْ ۚ كَانُوا أَكْثَرَ
مِنْهُمْ وَأَشَدَّ قُوَّةً وَآثَارًا فِي الْأَرْضِ فَمَا أَغْنَىٰ
عَنْهُم مَّا كَانُوا يَكْسِبُونَ ﴿٨٢﴾ فَلَمَّا جَاءَتْهُمْ
رُسُلُهُم بِالْبَيِّنَاتِ فَرِحُوا بِمَا عِندَهُم مِّنَ الْعِلْمِ وَ
حَاقَ بِهِم مَّا كَانُوا بِهِ يَسْتَهْزِئُونَ ﴿٨٣﴾ فَلَمَّا رَأَوْا
بَأْسَنَا قَالُوا آمَنَّا بِاللَّهِ وَحْدَهُ وَكَفَرْنَا بِمَا كُنَّا بِهِ
مُشْرِكِينَ ﴿٨٤﴾ فَلَمْ يَكُ يَنفَعُهُمْ إِيمَانُهُمْ لَمَّا رَأَوْا
بَأْسَنَا ۖ سُنَّتَ اللَّهِ الَّتِي قَدْ خَلَتْ فِي عِبَادِهِ ۖ
وَخَسِرَ هُنَالِكَ الْكَافِرُونَ ﴿٨٥﴾

ఆయన యొక్క ఏయే సూచనలను తిరస్కరించ గలరు? 82 వారు భూమిలో సంచారం చేయలేదా, వారిక పూర్వపు జాతుల ముగింపు ఎటు వంటిదో వారికి కనిపించటానికి? వారు సంఖ్యాబలంలో వీరికంటే అధికులు. వీరికంటే ఎక్కువ శక్తివంతులు, భూమిలో వీరికంటే అత్యంత మహోజ్వలమైన చిహ్నాలు విడిచి వెళ్ళారు. అసలు వారి సంపాదన అంతా వారికి దేనికి పనికొచ్చింది? 83 వారి ప్రవక్తలు వారి వద్దకు స్పష్టమైన సూచనలు తీసుకొని వచ్చి నప్పుడు, వారు తమ వద్ద ఉన్న జ్ఞానంతోనే ఆనందపరవశులై ఉన్నారు. వారు ఎగతాళి చేస్తూ ఉండే దానిలోనే వారు తరువాత చిక్కుకుపోయారు. 84 వారు మా శిక్షను చూచిన పిమ్మట ఇలా అన్నారు: "ఒక్కడూ, ఏ భాగస్వాములు లేనివాడూ అయిన అల్లాహ్‌ను మేము విశ్వసించాము. మేము ఆయనకు భాగస్వాములుగా నిలబెట్టిన ఆరాధ్యులందరినీ నిరాకరిస్తు న్నాము." 85 కాని మా శిక్షను చూసిన తర్వాత వారి విశ్వాసం వారికి ఏ మాత్రం లాభదాయకంగా కాజాలదు. ఎందుకంటే, అల్లాహ్ నిర్ణయించిన నియయం ఇదే. ఆయన దాసులలో ఎల్ల ప్పుడూ అమలులో ఉండేది ఈ నియమావళియే. అప్పుడు అవిశ్వాసులు నష్టానికే గురి అయ్యారు.

---

వాక్యాల సంబంధం:

వెనుకటి వాక్యాల్లో అల్లాహ్ శక్తి సామర్ధ్యాలను గురించి, మహిమలను గురించి ప్రస్తావించబడింది. ఏకదైవా రాధనే సన్మార్గమని, రుజుమార్గం అని, వాస్తవమని నిరూపించడం జరిగింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో తీర్పుదినం నాడు విగ్రహారాధకులు నీచ, దుర్భరస్థితికి గురవుతారని పేర్కొంటూ, అవిశ్వాసులను, విగ్రహారాధకులను కఠినంగా హెచ్చరించడం జరిగింది.

**67-85 వాక్యాల వ్యాఖ్యానం:**

67 అంటే మీ తండ్రిని మట్టితో సృష్టించటం జరిగింది. అందువల్ల అతని సంతానం కూడా మట్టి ద్వారానే సృష్టించబడుతుంది. ఆ తరువాత మానవ సంతతిని వీర్యబిందువు ద్వారా జన్మించినట్లు కట్టుబాట్లు విధించ బడ్డాయి. మానవులందరూ ఈ వీర్య బిందువు ద్వారానే జన్మిస్తారు. తండ్రి వెన్నెముక నుండి తల్లి గర్భం లోనికి ప్రవేశించి అక్కడ స్థిరపడిన తర్వాత నవమాసాల అనంతరం తల్లి గర్భం నుండి వెలువడతాడు. అయితే ఈసా (అ) జననం తండ్రి లేకుండా మహత్యంగా జరిగింది. దీని గురించి ఖుర్ఆన్‌లో అనేకచోట్ల ప్రస్తావించటం జరిగింది. దీనిపట్ల ముస్లిం సంఘమంతా ఏకాభిప్రాయం కలిగి ఉంది. ఈ వివిధ దశల ద్వారా మనల్ని ముందుకు సాగనంపేవాడే మన దైవం. ఆయనకు సాటి ఎవరూ లేరు. (అహ్‌సనుల్ బయాన్)

71, 72 గొలుసులు, బేడీలు వారి మెడల్లో ఉంటాయి. వీరిని గొలుసుల ద్వారా బంధించి అవి దైవదూతల చేతుల్లో ఉంటాయి. వారిని ఈడ్చుకుపోవటం, లాక్కుపోవటం కాగే నీటిలో ముంచి తీయటం, అగ్నిజ్వాల లకు గురిచేయటం జరుగుతూ ఉంటుంది. వీరు తిరస్కరిస్తూ, ఎగతాళి చేస్తూ వస్తున్న ఆ నరకం ఇదే.

(రహ్మాన్: 43,44), (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

77 ఓ ప్రవక్తా! మీ జాతి మిమ్మల్ని తిరస్కరిస్తున్నందుకు విచారపడకడి. సహనం పాటించండి. అల్లాహ్ (త) విజయం, సాఫల్యం పట్ల మీకు చేసిన వాగ్దానాన్ని తప్పకుండా నెరవేరుస్తాడు. పరలోకంలో సాఫల్యం మిమ్మల్నే వరిస్తుంది. అంతేకాక వారితో వాగ్దానం చేయబడిన శిక్షలోని కొంత శిక్షను మిమ్మల్ని కూడా చూపించ బడుతుంది. అయితే అది చూపించడం కూడా జరిగింది. బద్ర్ యుద్ధంలో అవిశ్వాసుల నాయకులు అనేకమంది చాలా తీవ్రంగా చంపబడ్డారు. కొందరు పట్టుబడ్డారు. వారిని నీచ అవమానానికి గురిచేసి ముస్లిముల కళ్ళను చల్లబరచడం జరిగింది. ఆ తరువాత తన ప్రవక్త (స) జీవితంలోనే అరబ్ దేశమంతా అతని అధీనంలోనికి చేర్చబడింది. ఒకవేళ మీరు మరణిస్తే వీరు కూడా మా వద్దకే మరలేవారు. పరలోకంలో మేము వీరికి వ్యథాభరితమైన శిక్షకు గురిచేస్తాం అని పేర్కొనడం జరిగింది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

78 మేము మీ కంటే ముందు చాలా మంది ప్రవక్తలను పంపాము. వారిలో చాలా మంది గాథలను మేము ఖుర్ఆన్‌లో మీ కొరకు పేర్కొన్నాము. మరికొందరి గాథలను పేర్కొనలేదు అని ఓదార్చటం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

83,85 వారు మా శిక్షను చూసిన వెంటనే వారి కళ్ళు తెరచి ఉన్నట్టే ఉండిపోతాయి. మతిస్థిమితం నశిస్తుంది. మేము ఒక్క అల్లాహ్‌నే విశ్వసిస్తున్నాము. ఇతర ఆరాధ్యుల పట్ల విసిగిపోయాము అని మొరపెట్టుకుంటారు. కాని ఆ సమయంలో పశ్చాత్తాపంగాని, ఏడుపుగాని,విచారంగాని, సాకులు వెదకటం గాని లాభం చేకూర్చలేవు. బాణం విల్లు నుండి దూసుకుపోయింది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

# సూరహ్ హా మీమ్ అస్సజ్దహ్ పరిచయం

సూరహ్ హామీమ్ అస్సజ్దహ్ మక్కాలో అవతరించింది. ఇందులో 154 వాక్యాలు, 6 రుకూలు ఉన్నాయి. ఇందులో కూడా ఏకదైవారాధననే ప్రధానాంశంగా ఎన్నుకోవటం జరిగింది. ఇందులో ఏకదైవారాధనకు సంబంధించిన సాక్ష్యాధారాలను పేర్కొనడం జరిగింది. అంతేకాక ఖుర్ఆన్‌ను, సత్యసందేశ ప్రచారాన్ని తిరస్కరించే వారిని హెచ్చరించటం కూడా జరిగింది. దీనికి తోడుగా విశ్వాసులకు గొప్ప శాశ్వత శుభవార్త కూడా ఇవ్వబడింది. ఎందుకంటే వ్యతిరేకులు ఎంత హింసించినా సన్మార్గాన్ని పట్టువీడలేదు. అదే విధంగా మీ వ్యతిరేకులు మీ పట్ల ఎంత అజ్ఞానంగా ప్రవర్తించినా మీరు మాత్రం వారితో సహన, స్థయిర్యాలతో ప్రవర్తించాలని, ఇదే సరైన మార్గమని సత్యసందేశ ప్రచార రహస్యం ఇందులోనే దాగి ఉందని ప్రవక్త (స)కు సెలవియ్యబడింది.

**1-18 వాక్యాల అనువాదం:**

*అనంత కృపాశీలుడు అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో*

1..హా.మీమ్. 2 ఇది కరుణామయుడూ, కృపాశీలుడూ అయిన దేవుని సన్నిధి నుండి అవతరింపజేయబడింది; 3 స్పష్టంగా వివరించబడిన వాక్యాలు కల గ్రంథం. అరబ్బీ భాషలో ఉన్న ఖుర్ఆన్, జ్ఞానుల కొరకు; 4 ఇది శుభవార్తలను ఇచ్చేది, భయపెట్టేదీను. కాని వారిలో చాలా మంది దాన్ని తిరస్కరించారు, కనుక వారు వినరు. 5 వారు ఇలా అంటారు; "నీవు దేని వైపునకు మమ్మల్ని పిలుస్తు న్నావో, దాన్ని గురించి మా హృదయాలను తెరలు కప్పివేశాయి. మా చెవులు చెవిటివై పోయాయి. మాకూ నీకూ మధ్య ఒక తెర

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
حٰمٓ ۝١ تَنْزِيْلٌ مِّنَ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝٢ كِتٰبٌ
فُصِّلَتْ اٰيٰتُهٗ قُرْاٰنًا عَرَبِيًّا لِّقَوْمٍ يَّعْلَمُوْنَ ۝٣
بَشِيْرًا وَّنَذِيْرًا ۚ فَاَعْرَضَ اَكْثَرُهُمْ فَهُمْ لَا يَسْمَعُوْنَ ۝٤
وَقَالُوْا قُلُوْبُنَا فِيْٓ اَكِنَّةٍ مِّمَّا تَدْعُوْنَآ اِلَيْهِ وَ
فِيْٓ اٰذَانِنَا وَقْرٌ وَّمِنْۢ بَيْنِنَا وَبَيْنِكَ حِجَابٌ
فَاعْمَلْ اِنَّنَا عٰمِلُوْنَ ۝٥ قُلْ اِنَّمَآ اَنَا بَشَرٌ مِّثْلُكُمْ
يُوْحٰٓى اِلَيَّ اَنَّمَآ اِلٰهُكُمْ اِلٰهٌ وَّاحِدٌ فَاسْتَقِيْمُوْٓا

اِلَيْهِ وَاسْتَغْفِرُوْهُ ؕ وَوَيْلٌ لِّلْمُشْرِكِيْنَ ۙ ⑥
الَّذِيْنَ لَا يُؤْتُوْنَ الزَّكٰوةَ وَهُمْ بِالْاٰخِرَةِ هُمْ
كٰفِرُوْنَ ⑦ اِنَّ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ
لَهُمْ اَجْرٌ غَيْرُ مَمْنُوْنٍ ۠ ⑧ قُلْ اَئِنَّكُمْ لَتَكْفُرُوْنَ
بِالَّذِيْ خَلَقَ الْاَرْضَ فِيْ يَوْمَيْنِ وَ تَجْعَلُوْنَ لَهٗۤ
اَنْدَادًا ؕ ذٰلِكَ رَبُّ الْعٰلَمِيْنَ ۚ ⑨ وَجَعَلَ فِيْهَا
رَوَاسِيَ مِنْ فَوْقِهَا وَبٰرَكَ فِيْهَا وَ قَدَّرَ فِيْهَاۤ
اَقْوَاتَهَا فِيْۤ اَرْبَعَةِ اَيَّامٍ ؕ سَوَآءً لِّلسَّآئِلِيْنَ ⑩
ثُمَّ اسْتَوٰۤى اِلَى السَّمَآءِ وَهِيَ دُخَانٌ فَقَالَ
لَهَا وَلِلْاَرْضِ ائْتِيَا طَوْعًا اَوْ كَرْهًا ؕ قَالَتَاۤ
اَتَيْنَا طَآئِعِيْنَ ⑪ فَقَضٰىهُنَّ سَبْعَ سَمٰوَاتٍ
فِيْ يَوْمَيْنِ وَاَوْحٰى فِيْ كُلِّ سَمَآءٍ اَمْرَهَا ؕ وَ
زَيَّنَّا السَّمَآءَ الدُّنْيَا بِمَصَابِيْحَ ۖۗ وَحِفْظًا ؕ
ذٰلِكَ تَقْدِيْرُ الْعَزِيْزِ الْعَلِيْمِ ⑫ فَاِنْ اَعْرَضُوْا
فَقُلْ اَنْذَرْتُكُمْ صٰعِقَةً مِّثْلَ صٰعِقَةِ عَادٍ وَّ
ثَمُوْدَ ⑬ اِذْ جَآءَتْهُمُ الرُّسُلُ مِنْۢ بَيْنِ اَيْدِيْهِمْ
وَمِنْ خَلْفِهِمْ اَلَّا تَعْبُدُوْۤا اِلَّا اللّٰهَ ؕ قَالُوْا لَوْ شَآءَ
رَبُّنَا لَاَنْزَلَ مَلٰٓئِكَةً فَاِنَّا بِمَاۤ اُرْسِلْتُمْ بِهٖ
كٰفِرُوْنَ ⑭ فَاَمَّا عَادٌ فَاسْتَكْبَرُوْا فِي الْاَرْضِ بِغَيْرِ
الْحَقِّ وَقَالُوْا مَنْ اَشَدُّ مِنَّا قُوَّةً ؕ اَوَلَمْ يَرَوْا اَنَّ
اللّٰهَ الَّذِيْ خَلَقَهُمْ هُوَ اَشَدُّ مِنْهُمْ قُوَّةً ؕ وَكَانُوْا
بِاٰيٰتِنَا يَجْحَدُوْنَ ⑮ فَاَرْسَلْنَا عَلَيْهِمْ رِيْحًا صَرْصَرًا
فِيْۤ اَيَّامٍ نَّحِسَاتٍ لِّنُذِيْقَهُمْ عَذَابَ الْخِزْيِ
فِي الْحَيٰوةِ الدُّنْيَا ؕ وَلَعَذَابُ الْاٰخِرَةِ اَخْزٰى

అడ్డుపడింది. నీవు నీ పని చెయ్యి, మేము మా పని
చేస్తాము. 6 ఓ ప్రవక్తా! వారితో ఇలా అను, "నేను
కూడా మీలాంటి ఒక మానవుణ్నే. దైవవాణి ద్వారా నాకు
ఇలా తెలుపబడుతోంది. మీ దేవుడు కేవలం ఒకే
దేవుడు. కనుక మీరు నేరుగా ఆయన వైపునకే
మరలండి: క్షమించు అని ఆయనను వేడుకోండి. 7
జకాత్ ఇవ్వనివారునూ, పరలోకాన్ని తిరస్కరించే
వారునూ అయిన బహు దైవారాధకులు వినాశం
పాలవుతారు. 8 ఇక విశ్వసించి మంచి సత్కార్యాలు
చేసినవారు: నిస్సందేహంగా వారికి ఎడతెగని ప్రతిఫలం
లభిస్తుంది." 9 ప్రవక్తా! వారితో ఇలా అను: "భూమిని
రెండు రోజులలో సృష్టించిన దేవుణ్ణి మీరు తిరస్క
రిస్తారా? ఇతరులను ఆయనకు సమానులుగా నిలబెడ
తారా? సకల లోకాల వారికి ప్రభువు ఆయనే కదా!
10 ఆయన దాని మీద పర్వతాలను నెలకొలిపాడు.
అందులో శుభాలను పెట్టాడు. అర్థించేవారందరికోసం
దాని లోపల వారి కోరికలకూ, అవసరాలకూ అను
గుణంగా సరిగ్గా అంచనావేసి ఆహార వస్తువులను సమ
కూర్చాడు. ఈ పనులన్నీ నాలుగు రోజులలో పూర్తి
చేశాడు. 11 తరువాత కేవలం పొగగా ఉన్న ఆకాశం
వైపునకు ఆయన తన ధ్యానాన్ని మరల్చాడు. ఆయన
ఆకాశాన్నీ, భూమినీ ఉద్దేశించి ఇలా అన్నాడు: "ఉనికి
లోకి రండి, మీకు ఇష్ట మయినా, ఇష్టం లేకపోయినా"
అవి రెండూ, "మేము పచ్చేశాము, విధేయులు
మాదిరిగా" అని అన్నాయి. 12 అప్పుడు ఆయన రెండు
రోజులలో ఏడు ఆకాశాలను నిర్మించాడు, ప్రతి ఆకాశం
లోనూ దాని చట్టాన్ని దైవవాణి ద్వారా నిర్దేశించాడు.
ప్రపంచ ఆకాశాన్ని మేము దీపాలతో అలంకరించాము.
దానిని బాగా సురక్షితమైనదిగా చేశాము. ఇదంతా ఒక
మహాశక్తిమంతుడైన మహాజ్ఞాని పథకం. 13 ఇప్పుడు
ఒకవేళ వారు విముఖత చూపితే వారితో ఇలా అను,
"ఆద్, సమూద్ జాతులపై అవతరించినటు వంటిదీ,
14 అకస్మాత్తుగా విరుచుకుపడేదీ అయిన ఒక శిక్షను
గురించి నేను విమ్మల్ని హెచ్చరిస్తున్నాను." దైవప్రవక్తలు
వారి వద్దకు ముందు నుంచీ, వెనుక నుంచీ అన్ని
వైపుల నుంచీ వచ్చి, "అల్లాహ్‌ను తప్ప మరెవరినీ
ఆరాధించకండి" అని వారికి నచ్చజెప్పినప్పుడు, వారు
ఇలా అన్నారు, "మా ప్రభువు తలచుకుంటే దైవదూత
లను పంపి ఉండేవాడు. కనుక నీవు ఏ విషయం కోస
మైతే పంపబడ్డావో, ఆ విషయాన్ని మేము నమ్మము."
15 ఆద్ జాతి పరిస్థితి ఇలా ఉండేది: వారు ఏ హక్కూ,

وَهُمْ لَا يُنصَرُونَ ۝١٦ وَأَمَّا ثَمُودُ فَهَدَيْنَٰهُمْ فَٱسْتَحَبُّوا
ٱلْعَمَىٰ عَلَى ٱلْهُدَىٰ فَأَخَذَتْهُمْ صَٰعِقَةُ ٱلْعَذَابِ
ٱلْهُونِ بِمَا كَانُوا يَكْسِبُونَ ۝١٧ وَنَجَّيْنَا ٱلَّذِينَ
ءَامَنُوا وَكَانُوا يَتَّقُونَ ۝١٨ وَيَوْمَ يُحْشَرُ أَعْدَآءُ

అర్హతలూ లేకుండానే భూమిపై పెద్దవారై పోయారు. "మాకంటే అధిక బలవంతుడెవడున్నాడు?" అని అనసాగారు. వారిని సృష్టించిన దేవుడు వారికంటే అధిక బలవంతుడనే విషయం వారికి స్ఫురించలేదా? వారు మా వాక్యాలను తిరస్కరిస్తూనే ఉండేవారు. 16 చివరకు మేము వారికి ఈ లోకంలోనే అవమానకర మైన శిక్షను రుచి చూపించాలని, కొన్ని అశుభకరమైన దినాలలో తీవ్రమైన తుఫాను గాలికి వారిని గురి చేశాము. పరలోక శిక్ష అయితే, దీనికంటే కూడా ఎంతో అవమానకరమైనది. అక్కడ వారికి సహాయపడే వాడె వ్వడూ ఉండడు. 17 ఇక సమూద్ జాతివారు; మేము వారి ముందు సత్యమార్గాన్ని పెట్టాము; కాని వారు మార్గాన్ని చూడటానికి బదులుగా అంధులుగా ప్రవర్తిం చారు. వారి అకృత్యాలకు ఫలితంగా, అవమాన కరమైన శిక్ష వారిపై విరుచుకుపడింది. 18 విశ్వసించి, మార్గభ్రష్ట త్వానికి, దుష్కార్యాలకూ దూరంగా ఉండే వారిని మేము రక్షించాము.

**వాక్యాల సంబంధం:**

ఈ వాక్యాల్లో అల్లాహ్ దయామయుడని, కరుణామయుడని, ప్రజల మార్గదర్శకత్వం కొరకు తిరుగులేని గ్రంథాన్ని అవతరింపజేశాడని, ప్రజలు ఆ గ్రంథాన్ని గౌరవించాలని, దాన్ని విశ్వసించాలని, దాని ఆదేశాలను పాలించాలని హితబోధచేయబడింది.

కాని అవిశ్వాసులు, విగ్రహారాధకులు ఖుర్‌ఆన్‌ను తిరస్కరించారు, దాన్ని ధిక్కరించారు. వాస్తవం ఏమిటంటే ఈ విశ్వంలో అనేక దేవుళ్ళు లేరు. ఈ విశ్వంలో కేవలం ఒకే ఒక్క దేవుడు ఉన్నాడు. ఆయనే ఈ విశ్వాన్ని సృష్టించాడు. ఆయన ఒకే ఒక్కడు. ఆయన ఒక్కడే ఈ విశ్వాన్ని నడిపిస్తున్నాడు. ఇంకా ఆయన సర్వశక్తి మంతుడు, దయామయుడూను.

**1-18 వాక్యాల వ్యాఖ్యానం:**

2 ఇమామ్ సిద్దీఖ్ హసన్ అభిప్రాయం ప్రకారం సృష్టితాలన్ని వ్యాధిగ్రస్తులు, బీదలు వంటివారు. ఖుర్‌ఆన్‌లో వ్యాధిగ్రస్తులందరికీ చికిత్స ఉంది. ఆరోగ్యవంతులైన అక్కరగల వారికి మంచి ఆహారం ఉంది. ఖుర్‌ఆన్ మానవులకొరకు గొప్పకానుక వంటిది. ఇదంతా అల్లాహ్ కరుణాగ్రహం. (తైసీరుర్రహ్మాన్)

3 అంటే ఏది ధర్మసమ్మతం? ఏది నిషిద్ధం? ఏది విధేయత? ఏది అవిధేయత? సత్కార్యాలు ఏవి? పాప కార్యాలు ఏవి? అని అర్థం. (అహ్‌సనుల్ బయాన్)

6 నేనూ మీలాంటి ఒక మానవుడ్నే అని, అయితే నాపై దైవవాణి అవతరిస్తుందని, అది మీ దైవం ఒకే ఒక్క దైవం అని తెలుపుతుందని, మీరు భావిస్తున్నట్టు విగ్రహాలుగానీ, మహాపురుషులుగానీ కావనీ, అదే విధంగా ఆరాధ్యులు అనేకం లేవని ఒకే ఒక్క ఆరాధ్యుడు ఉన్నాడని, ఆయనే అల్లాహ్ అని అందువల్ల నిర్మలమైన మనస్సుతో, ఆయన్నే ఆరాధించండని, మీ వల్ల జరిగిన పాపాలకు ఆయన్నే క్షమాపణ కోరండని ఈ అవిశ్వాసు లకు తెలియపరచమని ప్రవక్త (స)ను ఆదేశించడం జరిగింది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

7 అంటే ఇది వలసపోయిన రెండవ సంవత్సరం విధించబడింది. అంటే దానధర్మాలు. వీటిని గురించి మక్కాలో ముస్లిములకు ఆదేశించడం జరిగింది. ప్రారంభంలో కేవలం ఉదయం, సాయంత్రం మాత్రమే నమాజ్ ఆదేశం ఇవ్వబడింది. ఆ తరువాత వలసపోవటానికి 21/2 సంవత్సరాల ముందు ముందు లైలతుల్ ఇస్రాలో అయిదు వేళల నమాజులు విధించబడ్డాయి. ఇక్కడ జకాత్ అంటే షహాదత్ అని కూడా అర్థం వస్తుంది. దీనివల్ల మానవ హృదయాలు సాటి కల్పించటం, ఇంకా ఇతర పాపకార్యాల నుండి పరిశుద్ధపరచ బడతాయి. (ఇబ్నెకసీర్) (అహ్‌సనుల్ బయాన్)

10 భూమిపై సంచరించే ప్రాణులన్నిటికీ అల్లాహ్‌యే ఆహారం ప్రసాదిస్తాడు. అల్లాహ్ ఆహార వ్యవస్థ ఎంత విశాలంగా ఉందంటే ఎవరూ దాన్ని గురించి వర్ణించలేరు. ఎవరూ దాన్ని లెక్కపెట్టలేరు. ప్రతి ప్రాంతానికి కొన్ని ప్రత్యేక పంటలు ఉన్నాయి. (అహ్‌సనుల్ బయాన్)

11 అంటే సముద్రపు నీరు ఆవిరి రూపంలో ఉండేది. ఆ తరువాత ఇష్టం ఉన్నా లేకపోయినా నా ఆదేశాన్ని పాలించండి అని ఆదేశించడం జరిగింది. ఇబ్నె అబ్బాస్ (ర) ప్రకారం ఆకాశాన్నుద్దేశించి నీపై సూర్యుడు చంద్రుడు, నక్షత్రాలు వెలుగుగాక, భూమి నుద్దేశించి నదులను, కాల్వలను పంటలను పండించు అని ఆదేశించగా ఇద్దరూ సంతోషంగా దైవాజ్ఞను పాలించారు. అంటే దైవదూతలు, జిన్నులు, మానవులు అందరూ సంతోషంగా అంగీకరించారు. (ఇబ్నెకసీర్)

14 ఆద్ మరియు సమూద్ జాతులను ఎందుకు నాశనం చేయడం జరిగిందంటే వారి వద్దకు హూద్, సాలిహ్ వంటి దైవప్రవక్తలు వచ్చారు. వారిలో సందేశ ప్రచారం కోసం చాలా ప్రయత్నించారు. కాని వారు ఒకవేళ అల్లాహ్ మాకు సందేశం పంపాలనుకుంటే మా వద్దకు దైవదూతలను పంపుతాడు. మానవులను కాదు. అందువల్ల మేము మిమ్మల్ని తిరస్కరిస్తున్నాము అని అన్నారు. (తైసీరుర్రహ్మాన్)

16 అది ఎంత విపరీతమైన గాలంటే అందులో భయంకరమైన శబ్దం కూడా ఉండేది. విపరీతమైన సుడిగాలి. అంటే జ్వాలలతో కూడిన సుడిగాలి. ఇబ్నెకసీర్ ప్రకారం పైన పేర్కొన్న గుణాలన్ని ఆగాలిలో ఉండేవి. (అహ్‌సనుల్ బయాన్)

17. మేము సన్మార్గాన్ని వారికి తెలియపర్చాము. లేదా వారి ప్రవక్త సాలిహ్ (అ) ద్వారా వారికి మార్గదర్శకత్వాన్ని ప్రసాదించాము. వివరంగా తెలియపరిచాము. కాని వారు ఆయన్ను వ్యతిరేకించారు, తిరస్కరించారు. ప్రవక్త నిదర్శనంగా ఉన్న ఒంటెను గాయపరిచారు. చివరకు అల్లాహ్ వారిపై భయంకరమైన కేకను, వ్యధా భరితమైన, భయంకరమైన భూకంపాన్ని ప్రయోగించి వారిని నీచ అవమానానికి గురిచేసి, నాశనం చేశాడు. (ఇబ్నెకసీర్)

---

**19-38 వాక్యాల అనువాదం:**

19 అల్లాహ్ యొక్క ఈ శత్రువులు నరకం వైపునకు పంపబడటానికి సమీకరింపబడే సమయాన్ని గురించి కొంచెం ఆలోచించు. 20 వారి పూర్వీకులను, వారి వెనుక వారు వచ్చేవరకు ఆపటం జరుగుతుంది. తరువాత అందరూ అక్కడకు చేరినప్పుడు, వారి చెవులూ, వారి కళ్ళూ, వారి శరీర చర్మాలూ వారు ప్రపంచంలో చేస్తూ ఉన్న దానిని గురించి సాక్ష్య మిస్తాయి. 21 అప్పుడు వారు తమ శరీర చర్మాలను, “మీరు మాకు వ్యతిరేకంగా ఎందుకు సాక్ష్యం

اللّٰهِ اِلَى النَّارِ فَهُمْ يُوزَعُوْنَ ﴿١٩﴾ حَتّٰٓى اِذَا مَا
جَآءُوْهَا شَهِدَ عَلَيْهِمْ سَمْعُهُمْ وَاَبْصَارُهُمْ وَجُلُوْدُهُمْ
بِمَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿٢٠﴾ وَقَالُوْا لِجُلُوْدِهِمْ لِمَ شَهِدْتُّمْ
عَلَيْنَا ؕ قَالُوْٓا اَنْطَقَنَا اللّٰهُ الَّذِيْٓ اَنْطَقَ كُلَّ شَيْءٍ
وَّهُوَ خَلَقَكُمْ اَوَّلَ مَرَّةٍ وَّاِلَيْهِ تُرْجَعُوْنَ ﴿٢١﴾ وَمَا
كُنْتُمْ تَسْتَتِرُوْنَ اَنْ يَّشْهَدَ عَلَيْكُمْ سَمْعُكُمْ وَلَآ

చెప్పారు?'' అని అడుగుతారు. అవి ఇలా సమాధానం
చెబుతాయి, ''ప్రతి వస్తువుకూ మాట్లాడే శక్తిని ఇచ్చిన
దేవుడే మాకూ మాట్లాడే శక్తిని ఇచ్చాడు. ఆయనే
మిమ్మల్ని మొదట సృజించాడు, ఇప్పుడు ఆయన
వైపునకే మీరు మరల్చబడుతున్నారు. 22 ప్రపంచంలో
మీరు రహస్యంగా నేరాలు చేస్తూ ఉన్నప్పుడు,
స్వయంగా మీ చెవులు, మీ కళ్ళు మీ శరీర చర్మాలే
మీకు వ్యతిరేకంగా సాక్ష్యమిస్తాయనే ఆలోచన మీకు
ఉండేదే కాదు. అంతేకాదు, మీరు చేసే చాలా పను
లను గురించి అల్లాహ్‌కు కూడా తెలియదని మీరు
భావించేవారు. మీరు మీ ప్రభువు పట్ల కలిగివున్న ఈ
ఆలోచనే మిమ్మల్ని నట్టేట ముంచింది. ఈ కారణం
వల్లనే మీరు నష్టానికి గురిఅయ్యారు.'' 23 ఈ స్థితిలో
వారు సహనం చూపినా అగ్నియే వారి నివాస స్థలం
అవుతుంది. ఒకవేళ వారు క్షమాభిక్ష కోరినా, అటువంటి
అవకాశ మేదీ వారికి ఇవ్వబడదు. 24 మేము వారికి
సహచరులుగా ఎటువంటి వారిని నియమించామంటే,
వారు వారికి ముందూ వెనుకా ఉన్న ప్రతి వస్తువునూ
ఆకర్షకంగా మలచి చూపించేవారు. చివరకు వారికి
పూర్వం గతించిన జిన్నాతులు, మానవుల వర్గాల విష
యంలో జరిగిన శిక్షా నిర్ణయమే వారి విషయంలో
కూడ జరిగింది. 25 నిస్సందేహంగా వారే నష్టానికి గురి
అయినవారు. 26 ఈ సత్యతిరస్కారులు ఇలా
అంటారు: ''ఈ ఖుర్‌ఆన్‌ను అసలు వినకండి. అది
వినిపించేటప్పుడు వినబడకుండా అంతరాయం కలిగిం
చండి. బహుశా ఇలాగైనా మీరు ప్రాబల్యం వహించ
వచ్చు.'' 27 మేము ఈ అవిశ్వాసులకు కఠినమైన శిక్షను
తప్పకుండా రుచి చూపిస్తాము. వారు చేసిన పరమ
దుష్కార్యాలకు పూర్తి ప్రతిఫలం వారికి ఇస్తాము. 28
అది నరకం; అల్లాహ్ శత్రువులకు ప్రతి ఫలంగా
దొరికేది. అందులోనే వారు శాశ్వతంగా నివసిస్తారు.
వారు మా వాక్యాలను తిరస్కరిస్తూ వచ్చిన నేరానికి
పడే శిక్ష ఇది. 29 అక్కడ ఈ అవిశ్వాసులు ఇలా
అంటారు, ''మా ప్రభూ! మమ్మల్ని మార్గభ్రష్టులుగా
చేసిన జిన్నాతులనూ, మానవు లనూ కొంచెం మాకు
చూపించు. మేము వారిని మా పాదాల క్రిందపడవేసి
తొక్కుతాము, వారు మరింత పరాభవం పాలుకావ
డానికి.''30 అల్లాహ్‌యే మా ప్రభువు అని పలికి ఆ
మాట మీదనే స్థిరంగా నిలబడే వారిపై నిశ్చయంగా
దైవదూతలు అవతరిస్తారు. వారు వారితో ఇలా
అంటారు, ''భయపడకండి, బాధపడకండి. మీకు

اَبْصَارُكُمْ وَلَا جُلُوْدُكُمْ وَلٰكِنْ ظَنَنْتُمْ اَنَّ اللّٰهَ لَا
يَعْلَمُ كَثِيْرًا مِّمَّا تَعْمَلُوْنَ ﴿٢٢﴾ وَذٰلِكُمْ ظَنُّكُمُ الَّذِيْ
ظَنَنْتُمْ بِرَبِّكُمْ اَرْدٰىكُمْ فَاَصْبَحْتُمْ مِّنَ الْخٰسِرِيْنَ ﴿٢٣﴾
فَاِنْ يَّصْبِرُوْا فَالنَّارُ مَثْوًى لَّهُمْ ۚ وَاِنْ يَّسْتَعْتِبُوْا
فَمَا هُمْ مِّنَ الْمُعْتَبِيْنَ ﴿٢٤﴾ وَقَيَّضْنَا لَهُمْ قُرَنَآءَ
فَزَيَّنُوْا لَهُمْ مَّا بَيْنَ اَيْدِيْهِمْ وَمَا خَلْفَهُمْ وَ
حَقَّ عَلَيْهِمُ الْقَوْلُ فِيْٓ اُمَمٍ قَدْ خَلَتْ مِنْ قَبْلِهِمْ
مِّنَ الْجِنِّ وَالْاِنْسِ ۚ اِنَّهُمْ كَانُوْا خٰسِرِيْنَ ﴿٢٥﴾
وَقَالَ الَّذِيْنَ كَفَرُوْا لَا تَسْمَعُوْا لِهٰذَا الْقُرْاٰنِ
وَالْغَوْا فِيْهِ لَعَلَّكُمْ تَغْلِبُوْنَ ﴿٢٦﴾ فَلَنُذِيْقَنَّ الَّذِيْنَ
كَفَرُوْا عَذَابًا شَدِيْدًا ۙ وَّلَنَجْزِيَنَّهُمْ اَسْوَاَ الَّذِيْ كَانُوْا
يَعْمَلُوْنَ ﴿٢٧﴾ ذٰلِكَ جَزَآءُ اَعْدَآءِ اللّٰهِ النَّارُ ۚ
لَهُمْ فِيْهَا دَارُ الْخُلْدِ ۗ جَزَآءًۢ بِمَا كَانُوْا بِاٰيٰتِنَا
يَجْحَدُوْنَ ﴿٢٨﴾ وَقَالَ الَّذِيْنَ كَفَرُوْا رَبَّنَآ اَرِنَا
الَّذَيْنِ اَضَلّٰنَا مِنَ الْجِنِّ وَالْاِنْسِ نَجْعَلْهُمَا تَحْتَ
اَقْدَامِنَا لِيَكُوْنَا مِنَ الْاَسْفَلِيْنَ ﴿٢٩﴾ اِنَّ الَّذِيْنَ
قَالُوْا رَبُّنَا اللّٰهُ ثُمَّ اسْتَقَامُوْا تَتَنَزَّلُ عَلَيْهِمُ
الْمَلٰٓئِكَةُ اَلَّا تَخَافُوْا وَلَا تَحْزَنُوْا وَاَبْشِرُوْا بِالْجَنَّةِ
الَّتِيْ كُنْتُمْ تُوْعَدُوْنَ ﴿٣٠﴾ نَحْنُ اَوْلِيٰٓؤُكُمْ فِي الْحَيٰوةِ
الدُّنْيَا وَفِي الْاٰخِرَةِ ۚ وَلَكُمْ فِيْهَا مَا تَشْتَهِيْٓ

వాగ్దానం చేయబడిన స్వర్గ శుభవార్తను విని ఆనందించండి. 31 మేము ఈ ప్రాపంచిక జీవితంలో కూడ మీకు సహచరులుగా ఉంటాయి, పరలోకంలో కూడ. అక్కడ మీరు కోరినదల్లా మీకు లభిస్తుంది. మీరు ఆశించే ప్రతి వస్తువూ మీకు దక్కుతుంది. 32 ఇవీ మీకు లభించే ఆతిథ్యపు ఏర్పాట్లు, క్షమాశీలుడూ, కరుణామయుడూ అయిన దేవుని వైపు నుండి. 33 అల్లాహ్ వైపునకు, పిలిచి మంచి పనులు చేసి, నేను ముస్లిమ్‌ను అని ప్రకటించే వ్యక్తి మాటకంటే మంచి మాట మరెవరిది కాగలదు. 34 ప్రవక్తా! మంచీ, చెడూ సమానం కావు. నీవు చెడును శ్రేష్ఠమైన మంచి ద్వారా తొలగించు. అప్పుడు నీ పట్ల శత్రు భావం కలవాడు నీకు ప్రాణ స్నేహితుడై పోవటాన్ని నీవు గమనిస్తావు. 35 ఈ సుగుణయోగం సహనశీలురకు తప్ప మరెవరికీ దక్కదు. ఈ స్థానం మహా అదృష్టవంతులకు తప్పమరెవరికీ దక్కదు. 36 ఒకవేళ నీకు షైతాను నుండి ఏదైనా దుష్ప్రేరణ కలిగితే అప్పుడు అల్లాహ్ శరణుకోరుకో, ఆయన అన్నీ వినేవాడూ, అన్నీ ఎరిగినవాడూను. 37 ఈ రాత్రింబవళ్లూ, యీ సూర్యచంద్రులూ అల్లాహ్ సూచనలలోనివే. సూర్యచంద్రులకు సాష్టాంగపడకండి; వాటిని సృజించిన అల్లాహ్‌కే సాష్టాంగపడకండి; నిజంగానే మీరు ఆయనను ఆరాధించేవారు అయితే. 38 కాని ఒకవేళ వారు అహంభావానికి గురిఅయి, తమ మాటే నిజమని మంకుపట్టుపట్టితే ఏమీ పరవా లేదు, నీ ప్రభువు నకు దగ్గరగా ఉన్న దైవదూతలు రాత్రింబవళ్లు ఆయనను స్తుతిస్తూ ఉన్నారు, వారు ఎన్నటికీ అలసిపోరు.

اَنْفُسُكُمْ وَلَكُمْ فِيْهَا مَا تَدَّعُوْنَ ۝ نُزُلًا مِّنْ غَفُوْرٍ
رَّحِيْمٍ ۝ وَمَنْ اَحْسَنُ قَوْلًا مِّمَّنْ دَعَآ اِلَى اللّٰهِ وَ
عَمِلَ صَالِحًا وَّقَالَ اِنَّنِيْ مِنَ الْمُسْلِمِيْنَ ۝ وَلَا تَسْتَوِي
الْحَسَنَةُ وَلَا السَّيِّئَةُ ؕ اِدْفَعْ بِالَّتِيْ هِيَ اَحْسَنُ
فَاِذَا الَّذِيْ بَيْنَكَ وَبَيْنَهٗ عَدَاوَةٌ كَاَنَّهٗ وَلِيٌّ
حَمِيْمٌ ۝ وَمَا يُلَقّٰىهَآ اِلَّا الَّذِيْنَ صَبَرُوْا ۚ وَمَا
يُلَقّٰىهَآ اِلَّا ذُوْ حَظٍّ عَظِيْمٍ ۝ وَاِمَّا يَنْزَغَنَّكَ مِنَ
الشَّيْطٰنِ نَزْغٌ فَاسْتَعِذْ بِاللّٰهِ ؕ اِنَّهٗ هُوَ السَّمِيْعُ
الْعَلِيْمُ ۝ وَمِنْ اٰيٰتِهِ الَّيْلُ وَالنَّهَارُ وَالشَّمْسُ
وَالْقَمَرُ ؕ لَا تَسْجُدُوْا لِلشَّمْسِ وَلَا لِلْقَمَرِ وَاسْجُدُوْا
لِلّٰهِ الَّذِيْ خَلَقَهُنَّ اِنْ كُنْتُمْ اِيَّاهُ تَعْبُدُوْنَ ۝
فَاِنِ اسْتَكْبَرُوْا فَالَّذِيْنَ عِنْدَ رَبِّكَ يُسَبِّحُوْنَ
لَهٗ بِالَّيْلِ وَالنَّهَارِ وَهُمْ لَا يَسْـَٔمُوْنَ ۝ وَمِنْ اٰيٰتِهٖٓ
اَنَّكَ تَرَى الْاَرْضَ خَاشِعَةً فَاِذَآ اَنْزَلْنَا عَلَيْهَا
الْمَآءَ اهْتَزَّتْ وَرَبَتْ ؕ اِنَّ الَّذِيْٓ اَحْيَاهَا لَمُحْيِ

**వాక్యాల సంబంధం:**

వెనుకటి వాక్యాల్లో ఈ విశ్వానికి సృష్టికర్త, పాలకుడు కేవలం ఒక్కడే ఉన్నాడని విశదపర్చబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో అవిశ్వాసులు, విగ్రహారాధకులు అల్లాహ్‌కు భాగస్వాములు ఉన్నారని, దేవీదేవతలు, అవ్లియాలు మహిమలు, శక్తులు కలిగి ఉన్నారని, వీరు తలచుకుంటే లాభనష్టాలు చేకూర్చగలరని, తీర్పుదినం నాడు దైవశిక్ష నుండి తప్పించగలరని భావిస్తున్నారని పేర్కొనబడింది.

సమాధానంగా ఈ విశ్వంలో మాకు భాగస్వాములు లేరని, అధికారంలో, తీర్పులో దేనిలోనూ భాగస్వాములు లేరని, మేము పాపాత్ములను నరకంలో ప్రవేశింపజేస్తామని, స్వయంగా మానవుని కాళ్ళు చేతులు సాక్ష్యం ఇస్తాయని, వారు తమ చేతులతో, కాళ్ళతో చేసిన పాప కార్యాలు న్యాయస్థానంలో సాక్ష్యాధారాల ద్వారా నిరూపించబడిన తరువాత శిక్ష నుండి ఎలా తప్పించుకోగలరని ఆశ్చర్యం వ్యక్తం చేయబడింది.

**19-38 వాక్యాల వ్యాఖ్యానం:**

20 అంటే తీర్పు దినం నాడు మేము సాటి కల్పించలేదని అవిశ్వాసులు అసత్యాలు పలుకుతారు. అప్పుడు

అల్లాహ్ (త) వారి నోర్లను మూసి వేస్తాడు. వారి శరీర భాగాలు ఇతడు ఫలానా పనులు చేశాడని వారికి వ్యతిరేకంగా సాక్ష్యం ఇస్తాయి. (అహ్సనుల్ బయాన్)

21 అవిశ్వాసులు తమ శరీర భాగాల పరిస్థితిని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తారు. తమ శరీరంపై తమకు వ్యతిరేకంగా సాక్ష్యం ఎందుకు ఇచ్చారని మండిపడతారు. దానికి సమాధానంగా ప్రతిప్రాణికి మాట్లాడే శక్తిని ప్రసాదించన వాడే మా చేత సాక్ష్యం ఇప్పించాడు అని అంటాయి. ఇందులో ఆశ్చర్యపడవలసిన పనిలేదు. ఎందుకంటే అల్లాహ్ కోరిందే జరుగుతుంది. గుర్తుంచుకోండి! అందరికీ ఆయన వైపుకే మరలిపోవలసి వుంది. (తైసీరుర్రహ్మాన్)

22 అంటే మీరు రహస్యంగా పాప కార్యాలు చేసేవారు. కాని మీ శరీర భాగాలే మీకు వ్యతిరేకంగా సాక్ష్యం ఇస్తాయన్న సంగతి మరచిపోయారు. అంతేకాదు మరణానంతర జీవితం పట్ల అపనమ్మకం, తిరస్కార భావం కలిగి ఉండేవారు. (అహ్సనుల్ బయాన్)

23 ఈ అనుమానమే మిమ్మల్ని నట్టేట ముంచింది. తీర్పు మైదానంలో మీరు మిమ్మల్నీ, మీ కుటుంబం వారినీ నష్టానికి గురిచేశారు. అబ్దుల్లాహ్ (ర) ప్రకారం, "నేను కాబా గృహం తెరల మధ్య దాక్కున్నాను. ఖురైష్, సఖఫీలకు చెందిన ముగ్గురు వ్యక్తులు రహస్యంగా మాట్లాడుకుంటున్నారు. వాటిని నేను సరిగా వినలేకపోయాను. వారిలో ఒక వ్యక్తి ' అల్లాహ్ మన మాటలు వింటున్నారంటారా? అని అన్నాడు. రెండవ వ్యక్తి బిగ్గరగా మాట్లాడితే వింటాడు. మెల్లగా మాట్లాడితే వినడు అని అన్నాడు. మూడవవాడు కొన్ని మాటలు వినగలిగితే అన్ని వింటాడు అని అన్నాడు. ఈ సంఘటనను నేను ప్రవక్త (స)కు తెలియపరిచాను. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

26 వారు పరస్పరం ఇలా చెప్పుకున్నారు. అంటే అతనికి విధేయత చూపకండి. అల్లరి చేయండి, చప్పట్లు కొట్టండి, ఈలలు వేయండి, కేకలు వేయండి. దీనివల్ల అక్కడున్నవారు ఖుర్‌ఆన్‌ను వినకూడదు. వారు ఖుర్‌ఆన్ పట్ల ప్రభావితులు కాకూడదు. ఇలా చేయటం వల్ల ప్రవక్త (స) ఖుర్‌ఆన్ పఠించటం కూడా సాధ్యం కాకపోవచ్చు. ఒకవేళ ప్రజలు దాన్ని వింటే తప్పకుండా ప్రభావితులౌతారు. (అహ్సనుల్ బయాన్)

29 అంటే మార్గభ్రష్టత్వానికి గురిచేసే వారిలో షైతానులే కాదు, మానవుల్లోని కూడా చాలా మంది ఉన్నారు. తమ ఆధీనంలో ఉన్నవారిని వక్రమార్గానికి గురిచేస్తారు. రెండవది అంటే ఇబ్లీసు, ఖాబీల్ మొదలైనవారు. ఎందుకంటే అందరికంటే ముందు ఖాబీల్ హాబీల్‌ను హత్యచేసి హత్యామార్గాన్ని తెరిచాడు. అందువల్ల తీర్పుదినం వరకు జరిగే హత్యల కొంతపాపం ఖాబీల్‌కు చెందుతుంది. అయితే మొదటి అభిప్రాయమే సరైనది. (అహ్సనుల్ బయాన్)

30 నిర్మలమైన మనస్సుతో ఆచరించేవారు, ప్రవక్త సాంప్రదాయం ప్రకారం విధేయత చూపేవారు, కేవలం అల్లాహ్‌నే ఆరాధించేవారు. వీరి వద్దకు ఇహలోకంలో లేదా మరణ సమయంలో లేదా మరల లేపబడినప్పుడు దైవదూతలు ప్రత్యక్షమై వారికి శుభవార్తలు తెలుపుతారు. నిశ్చింతగా ఉండమని, ఇహలోకంలో విడిచి వచ్చిన వారి గురించి విచారించవద్దని, వారిని మేము రక్షిస్తుంటామని. మీకు వాగ్దానం చేయబడిన స్వర్గం పొంది సంతోషించండని శుభవచనాలు పలుకుతారు.

అదే విధంగా ఉభయలోకాల్లోనూ మేము మిమ్మల్ని ప్రేమిస్తుంటామని ఎందుకంటే మాకూ మీకూ మధ్య అల్లాహ్ విధేయత భాగస్వామ్యంగా ఉందని. అదే విధంగా షైతానులు అవిశ్వాసులను ప్రేమిస్తారు. ఎందుకంటే షైతానుల్లో, పాపాత్ముల్లో అవిధేయత సమానంగా ఉంటుంది. దైవదూతలు విశ్వాసులకు స్వర్గంలో ప్రవేశించే వరకు తోడు ఉంటారు. (తైసీరుర్రహ్మాన్) (ఇబ్నెకసీర్)

34 ఇక్కడ ఒక ముఖ్యమైన నైతిక ఆదేశం ఇవ్వబడింది. అంటే చెడును మంచితో తొలగించాలి. అపకారానికి ఉప కారంతో సమాధానం ఇవ్వాలి. ఆగ్రహానికి సహనం ద్వారా సమాధానం ఇవ్వాలి. ఫలితంగా మీ శత్రువు మీ మిత్రుడుగా మారిపోతాడు. దూరంగా ఉన్నవాడు దగ్గరౌతాడు. మీ బద్ధశత్రువు మీ ప్రాణ స్నేహితుడుగా మారిపోతాడు. (అహ్సనుల్ బయాన్)

37 ఈ వాక్యం ద్వారా అల్లాహ్ (త) తన అమోఘమైన సూచనలను పేర్కొనడం ప్రారంభించాడు. ఇవన్ని ఆయన పరిపూర్ణ మహిమకు, జ్ఞానానికి, వివేకానికి నిదర్శనాలు. ఇవన్ని మానవునికి విశ్వాసం వైపు ఆహ్వా నిస్తాయి. రాత్రిపగలు, భూమి, సూర్యుడు, చంద్రుడు నిరంతరం పరిభ్రమిస్తూ ఉండటం, ఎటువంటి వ్యత్యాసం రాకపోవటం ఇవన్నీ అల్లాహ్ సూచనలే. సూర్యుడు చంద్రుడు, భూమి ఇవన్నీ అల్లాహ్ సృష్టితాలే. అందువల్లే మానవులను ఇలా ఉద్దేశించబడింది, "సూర్యుణ్ణి చంద్రుణ్ణి ఆరాధించకండి.-అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయనే వాటిని సృష్టించాడు. ఆరాధనలో ఆయనకు ఎవరినీ సాటి కల్పించకండి. (తైసీరుర్రహ్మాన్)

38 ఒకవేళ ఈ సూచనలనూ, నిదర్శనాలనూ చూసిన తరువాత కూడా మక్కా అవిశ్వాసులు ధిక్కారణకు దిగితే అల్లాహ్ విధేయతను కాదంటే, దైవదూతలు ఎల్లప్పుడూ అల్లాహ్‌ను స్తుతిస్తూ ఉంటారని ఎన్నడూ అలసట చెందరని వారికి తెలియపరచమని ప్రవక్త (స)ను ఆదేశించటం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

---

**39-46 వాక్యాల అనువాదం:**

39 అల్లాహ్ సూచనలలో ఒక సూచన ఏమిటంటే, చనిపోయిన నేలపై మేము వర్షం కురిపించగానే, అది అకస్మాత్తుగా పులకించటాన్నీ, ఉబికిపోవటాన్ని నీవు గమనిస్తావు. నిశ్చయంగా ఈ మృతభూమిని బ్రతికించి లేపే దేవుడే మృతులకు కూడ ప్రాణభిక్ష పెడతాడు. నిస్సం దేహంగా ఆయన ప్రతి దానిపై అధికారం కలిగి ఉన్నాడు. 40 మా వాక్యాలకు వ్యతిరేక అర్థాలు అంట గట్టే వారు మాకు కనిపించకుండా ఏమీలేరు. స్వయంగా మీరు ఆలోచించండి; ఏ వ్యక్తి మెరుగైన వాడు, అగ్నిలో పడవేయ బడేవాడా లేక ప్రళయం నాడు భద్రంగా ఉంచబడినవాడా? మీరు కోరినదెల్లా చేస్తూ ఉండండి. మీ చేష్టలు అన్నింటినీ అల్లాహ్ చూస్తూనే ఉన్నాడు. 41 తమ ముందుకు హితబోధ వచ్చినప్పుడు, దానిని విశ్వసించకుండా తిరస్కరించిన వారు వీరే. కాని యథార్థం ఏమిటంటే, ఇది ఒక శక్తిమంత మైన గ్రంథం. 42 అసత్యం దాని మీదకు ముందునుండీ రాజాలదు, వెనుక నుండీ రాజాలదు. వివేకవంతుడూ, స్తుతిపాత్రుడూ అయిన దేవుడే అవతరింపజేసిన గ్రంథం ఇది. 43 ప్రవక్తా! నిన్ను గురించి అనుకుంటున్న విష యాలలో ఏదీ నాకు పూర్వం గతించిన దైవప్రవక్తలను గురించి అనని విషయం ఏదీ కాదు. నిస్సందేహంగా నీ ప్రభువు అమితంగా మన్నించేవాడు; దీనితోపాటు వ్యధాభరితమైన శిక్షను విధించేవాడు కూడాను. 44 ఒకవేళ మేము ఈ ఖుర్‌ఆన్‌ను అరబ్బేతర భాషలో

الْمَوْتَىٰ ۚ إِنَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿٣٩﴾ إِنَّ الَّذِينَ
يُلْحِدُونَ فِي آيَاتِنَا لَا يَخْفَوْنَ عَلَيْنَا ۗ أَفَمَن
يُلْقَىٰ فِي النَّارِ خَيْرٌ أَم مَّن يَأْتِي آمِنًا يَوْمَ الْقِيَامَةِ ۚ
اعْمَلُوا مَا شِئْتُمْ ۖ إِنَّهُ بِمَا تَعْمَلُونَ بَصِيرٌ ﴿٤٠﴾ إِنَّ
الَّذِينَ كَفَرُوا بِالذِّكْرِ لَمَّا جَاءَهُمْ ۖ وَإِنَّهُ لَكِتَابٌ
عَزِيزٌ ﴿٤١﴾ لَّا يَأْتِيهِ الْبَاطِلُ مِن بَيْنِ يَدَيْهِ وَلَا
مِنْ خَلْفِهِ ۖ تَنزِيلٌ مِّنْ حَكِيمٍ حَمِيدٍ ﴿٤٢﴾ مَّا
يُقَالُ لَكَ إِلَّا مَا قَدْ قِيلَ لِلرُّسُلِ مِن قَبْلِكَ ۚ إِنَّ
رَبَّكَ لَذُو مَغْفِرَةٍ وَذُو عِقَابٍ أَلِيمٍ ﴿٤٣﴾ وَلَوْ جَعَلْنَاهُ
قُرْآنًا أَعْجَمِيًّا لَّقَالُوا لَوْلَا فُصِّلَتْ آيَاتُهُ ۖ أَأَعْجَمِيٌّ
وَعَرَبِيٌّ ۗ قُلْ هُوَ لِلَّذِينَ آمَنُوا هُدًى وَشِفَاءٌ ۖ
وَالَّذِينَ لَا يُؤْمِنُونَ فِي آذَانِهِمْ وَقْرٌ وَهُوَ عَلَيْهِمْ
عَمًى ۚ أُولَٰئِكَ يُنَادَوْنَ مِن مَّكَانٍ بَعِيدٍ ﴿٤٤﴾

అవతరింపజేసి నట్లయితే వారు ఇలా అని ఉండేవారు: "దీని వాక్యాలు స్పష్టంగా ఎందుకు వివరించ బడలేదు? ఎంత విచిత్రమైన విషయం, గ్రంథమేమో అరబ్బేతర భాషలో, సంబోధి తులేమో అరబ్బులు." వారితో ఇలా అను, "ఈ ఖుర్ఆన్ విశ్వాసులకు మార్గం చూపు తుంది, స్వస్థత చేకూర్చు తుంది. కాని విశ్వసించని వారి చెవులకు ఇది అవరోధం, వారి కళ్ళకు ఇది గంత. వారి స్థితి దూరం నుండి ఎవరో వారిని కేకవేసి పిలిచినట్లుగా ఉన్నది. 45 ఇంతకు పూర్వం మేము మూసాకు గ్రంథాన్ని ఇచ్చాము. దాని విషయంలో కూడా ఈ విభేదమే వ్యక్తమయింది. ఒకవేళ నీ ప్రభువు మొదటే ఒక విషయాన్ని నిర్ణయించి ఉండకపోతే, ఈ విభేదించే వారి మధ్య ఎప్పుడో తీర్పు చేయబడి ఉండేది. యథార్థం ఏమిటంటే, వారు దానిని గురించి తీవ్రమైన ఆందోళన కలిగించే సందేహానికి గురి అయ్యారు. 46 సత్కార్యాలు చేసేవాడు తనకు తానే మేలు చేసుకుంటాడు. దుష్కార్యాలు చేసేవాడు, దాని దుష్ఫలితాన్ని తానే అనుభవిస్తాడు. నీ ప్రభువు తన దాసులకు ఎంతమాత్రం అన్యాయం చేసేవాడుకాడు.

وَلَقَدْ آتَيْنَا مُوسَى الْكِتَابَ فَاخْتُلِفَ فِيهِ ۗ وَلَوْلَا
كَلِمَةٌ سَبَقَتْ مِن رَّبِّكَ لَقُضِيَ بَيْنَهُمْ ۚ وَإِنَّهُمْ
لَفِي شَكٍّ مِّنْهُ مُرِيبٍ ۝ مَّنْ عَمِلَ صَالِحًا فَلِنَفْسِهِ ۖ
وَمَنْ أَسَاءَ فَعَلَيْهَا ۗ وَمَا رَبُّكَ بِظَلَّامٍ لِّلْعَبِيدِ ۝

**వాక్యాల సంబంధం:**

వెనుకటి వాక్యాల్లో అల్లాహ్ న్యాయస్థానంలో మానవుని అవయవాలు సాక్ష్యం ఇస్తాయని, పాపాత్ములను రక్షించేవారెవరూ ఉండరనీ, వీరి కొరకు నరకం తప్పనిసరి అవుతుందని పేర్కొనడం జరిగింది.

ఈ వాక్యాల్లో సన్మార్గాన్ని అవలంభించిన వారికి, అల్లాహ్ మార్గంలో ధన, ప్రాణాలతో త్యాగాలు చేసిన వారికి తీర్పుదినం నాడు దైవదూతలు వారి వద్దకు వచ్చి వారిని భయపడే, ఆందోళన చెందే అవసరం లేదని మీ కోసం స్వర్గం, దైవసంతృప్తి ఉన్నాయని ఓదార్చటం జరుగుతుంది.

**39-46 వాక్యాల వ్యాఖ్యానం:**

39 అంటే రకరకాల వివిధ రుచులు గల పళ్ళు, ఆహారధాన్యాలు పండిస్తుంది. బంజరు భూమిని వర్షం ద్వారా సారవంతమైన భూమిగా మార్చేవాడు. తీర్పుదినం నాడు మృత్యులను తప్పకుండా మరలలేపగలడు. (అహ్‌సనుల్‌బయాన్)

40 ఏక దైవారాధనను నిరూపించే, సాక్ష్యాధారాలను, ఖుర్ఆన్‌ను తిరస్కరించేవారు, వాటిని విశ్వసించని వారు అల్లాహ్‌కు కనుమరుగుగా లేరని, ఆయన జ్ఞానం అన్నిటినీ ఆవరించి ఉందని వారి ప్రతి కదలికపై దృష్టిని కేంద్రీకరించి ఉన్నాడని తీర్పుదినం నాడు వారి అకృత్యాలకు రుచి చూపిస్తాడని. నరకంలోనికి ప్రవేశించబడినవాడు గొప్పవాడా? నరకం నుండి తప్పించబడినవాడా? అని నిస్సందేహంగా నరకం నుండి తప్పించబడిన వాడే గొప్పవాడు. మరి ఈ అవిశ్వాసులు నరకం నుండి రక్షించే, స్వర్గంలోనికి ప్రవేశించే మార్గాన్ని అవలంభించరెందుకు? అని ప్రశ్నించడం జరిగింది.

తమ స్వలాభం కోసం ఖుర్ఆన్‌ను ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యానించే వర్గాలను ఖండించటం జరిగింది. వీరిలో నాస్తికులు, సూఫియాలు, ఖాదియానీలు, సమాధి పూజారులు అందరూ ఉన్నారు. వీరు తమ మూఢవిశ్వాసా

లను సమర్థించటానికి ఖుర్‌ఆన్‌లో వక్రభావాల్ని కల్పిస్తారు. (తైసీరుర్రహ్మాన్)

42 అంటే వారు అన్ని వైపుల నుండి సురక్షితంగా ఉన్నారు. ముందు నుండి అంటే తగ్గించటం, వెనుక నుండి అంటే పెంచటం. ఇందులో కల్పించటం, తరిగించటం ఎంతమాత్రం తగదు. (అహ్‌సనుల్ బయాన్)

44 అంటే అరబీ భాషకు బదులు, మరేదైనా భాషలో అవతరింపజేస్తే ఇది అల్లాహ్ గ్రంథమే అని మేము నమ్మగలము. దానికి అల్లాహ్ (త) అప్పుడు కూడా వారు ఏవో సాకులు వెదుకుతారని సెలవిచ్చాడు. వారి ఉద్దేశ్యం అసలు విశ్వసించటం కాదు. ఎలా అవతరింపజేసినా వారు విశ్వసించరు. (అహ్‌సనుల్ బయాన్) (తైసీరుర్రహ్మాన్)

45 అంటే మేము మూసా (అ)కు తౌరాతు గ్రంథాన్ని ప్రసాదించాము. ప్రజలు ఆయన్ను కూడా తిరస్కరించారు. హాని తలపెట్టారు. అందువల్ల మీరు కూడా ఈ గొప్ప ప్రవక్తలలా సహనం పాటించండి. వారి కొరకు తీర్పు దినం నాడు విచారణ నిర్ధారించి ఉండకపోతే వారు ఎప్పుడో దైవశిక్షకు గురి చేయబడి ఉండేవారు. అది ఒక్క రవ్వ కూడా అటూ ఇటూ అవటం జరుగదు. ఇదంతా వారు నమ్మకం వల్లకాదు. అనుమానం వల్ల చేస్తున్నారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

46 విశ్వసించి సత్కార్యాలు చేసిన వానికి, దాని లాభం అతనికే దక్కుతుంది. అవిశ్వాసాన్ని, వక్రమార్గాన్ని అవలంభించినవాడికి దాని నష్టం వాడికే చెందుతుంది. అంటే అల్లాహ్ ఆగ్రహానికి గురవుతాడు. దైవశిక్షకు అర్హునిగా పరిగణించబడతాడు. అల్లాహ్ (త) తన దాసులను హింసించడు. అదే విధంగా పాపం చేయకుండా ఎవరినీ విచారించడు. (తైసీరుర్రహ్మాన్)

✿ ✿ ✿

Printed at : **A.S.PRINTERS,** Chatta Bazar, Hyd. Ph : 66808860